మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - మంగళవారం 3 నవంబర్ 2026 || సంపుటి: 10 || సంచిక: 298 || పేజీలు:12 || వెల రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

గ్రీన్‌లాండ్ మంచు కొండల్లో ఎయిర్‌పోర్ట్!



2

కాకి మెదడు యమస్పీడ్!



2





ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధమా?

హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ పార్టీకి అమిత్ షా సవాల్

రేవంత్ రెడ్డి తెలంగాణను రాహుల్ గాంధీకి ఏటీఎంగా మార్చారు

13 కోట్ల ఓట్లు తొలగించారంటూ విపక్షాల అబద్ధ ప్రచారం

కాంగ్రెస్‌ది చొరబాటుదారులను కాపాడే ర్యాలీ

రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలనే సంకల్పం తీసుకోండి

కేంద్ర హోంమంత్రి అమిత్ షా

2



డిసెంబర్ 11 నుంచి ఖేలో ఇండియా

KHELO INDIA YOUTH GAMES 2026 TELANGANA

క్రీడాకారులకు ప్రత్యేక ఏర్పాట్లు • ఏర్పాట్లపై సీఎం రేవంత్ సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 02, (మనం బ్యూరో): డిసెంబర్ 11 నుంచి 22 వరకు రాష్ట్రంలో నిర్వహించనున్న ఖేలో ఇండియా 2026 క్రీడల పోటీల నిర్వహణ ఏర్పాట్లపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి హాజరయ్యారు. కాగా, దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల నుంచి వేలాది మంది యువ క్రీడాకారులు, సిబ్బంది పాల్గొననున్న నేపథ్యంలో ఏర్పాట్ల ప్రణాళిక, పురోగతిపై అధికారులు సీఎంకు వివరించారు.



క్లీన్, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ ఉండాలి

- చెత్త సేకరణపై నిర్లక్ష్యం వహించొద్దు
- అవసరానికి అనుగుణంగా గ్రీన్ ట్యాంకర్లు
- ట్రాఫిక్ క్రమబద్ధీకరపై ప్రత్యేక దృష్టి పెట్టండి
- మున్సిపల్ అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్

హైదరాబాద్, నవంబర్ 2 (మనం బ్యూరో): హైదరాబాద్ మహానగరాన్ని క్లీన్, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రతిరోజూ ఇంటింటికీ చెత్త సేకరణ జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలనీ, నిర్లక్ష్యం వహించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని ...మిగతా 2లో

అమిత్ షా సభతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు



పాదయాత్రలు కాదు..

కేంద్రం ఇచ్చిన హామీలపై

సమాధానం చెప్పాలె

పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్

హైదరాబాద్, నవంబర్ 2 (మనం బ్యూరో): కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా హైదరాబాద్‌కు ...మిగతా 2లో



3

అమిత్‌షాను కలిసిన చిరంజీవి

ఢిల్లీలో గ్రీన్ క్రాకర్స్‌కు సుప్రీం అనుమతి

9

మా షరతులు నెరవేరితే రెండు రోజుల్లోనే హర్మూజ్ తెరుస్తాం

ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ

లక్ష మందికి ఏఐలో శిక్షణ

అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారంతో నిర్వహణ

నాన్ స్టెమ్ కోర్సుల విద్యార్థులకూ ప్రత్యేక లెర్నింగ్ ట్రాక్స్

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, నవంబర్2(మనం న్యూస్): రాష్ట్రంలో లక్ష మంది విద్యార్థులకు ఉచితంగా ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ శిక్షణ ఇవ్వనున్నట్టు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ప్రభుత్వంపై గానీ, కళాశాలలు లేదా విద్యార్థులపై గానీ ఎలాంటి ఆర్థిక భారం లేకుండా 'తెలంగాణ ఏఐ అండ్ క్లౌడ్ స్కిల్లింగ్ ...మిగతా 2లో



రెవెన్యూ, అటవీ శాఖల వివాదాలకు శాశ్వత పరిష్కారం

- జాయింట్ సీ సర్వే ద్వారా సమస్యలకు ముగింపు
- ఈ అంశంపై స్వయంగా పర్యవేక్షిస్తా..
- రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

హైదరాబాద్, నవంబర్2(మనం న్యూస్): రాష్ట్రంలో ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో అటవీ భూములకు సంబంధించి రెవెన్యూ, అటవీ శాఖల మధ్య కొన్నేళ్లుగా కొనసాగుతున్న సరిహద్దు వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.రెవెన్యూ, అటవీ శాఖల మధ్య ఉన్న భూ సరిహద్దు వివాదాలతో పాటు, పట్టా భూములకు సంబంధించి అటవీ శాఖతో నెలకొన్న వివాదాలను కూడా గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని ...మిగతా 2లో

నవంబర్ 11 నుండి 14 వరకు కేటీఆర్ బస్సు యాత్ర

మేడిగడ్డ నుంచి గోదావరి బేసిన్ వరకు యాత్ర

రైతుల సాగునీటి కష్టాలను ఎండగట్టడమే లక్ష్యం

హైదరాబాద్, నవంబర్ 2(మనం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ బస్సుయాత్రకు సిద్ధమవుతోంది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బస్సుయాత్రకు రూపకల్పన చేసినట్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఈ మేరకు సోమవారం వెల్లడించారు.

అయితే, నవంబర్ 11 నుంచి 14వ తేదీ మధ్య రెండు రోజుల పాటు కేటీఆర్ బస్సు యాత్ర చేపడతారని తెలిపారు. మేడిగడ్డ నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్ర, గోదావరి పరీవాహక ...మిగతా 2లో



ఎల్‌నినో విపత్తును ఎదుర్కొనే దిశలో మనమంతా భాగస్వాములమవుదాం. సామాజిక బాధ్యతను నిర్వర్తిద్దాం. ఎల్ నినో ఎందుకు వచ్చింది..? ఇందుకు కారకులెవరు..?? లాంటివి ఇప్పుడు అప్రస్తుతం. మన ముంగిటికి ఎల్ నినో రక్కసి వచ్చి చేరింది. ఈ సమయంలో వ్యక్తిగతంగా ప్రతి పౌరుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.. సామాజికంగా ఎలాంటి అడుగులు ముందుకు పడాలి ... ఇదే ఇప్పుడు అత్యవసరం. అలాగే ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలు ఎలా ఉండాలి వంటి అంశాలు ఎంతో ముఖ్యం. ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఇందుకు సన్నద్ధమయ్యాయి. పౌరులుగా మనమందరం కూడా ఇందుకు సిద్ధం కావాలి. తెలంగాణ ప్రభుత్వం ఒక అడుగు ముందుకేసి సబ్ కమిటీని సైతం ఏర్పాటు చేసింది. ఎల్ నినోలాంటి విపత్తులను దిగ్విజయంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ప్రజలు ఎవరి బాధ్యతలను వాళ్లు నిర్వర్తించాల్సిందే... ఎల్ నినో ప్రభావం ఇప్పుడిప్పుడే ప్రారంభమైనప్పటికీ సమీప భవిష్యత్తులో దాని విశ్వరూపాన్ని చూడాల్సిన పరిస్థితిలు రావచ్చు.. విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడం మనకేం కొత్త కాకపోయినప్పటికీ పౌరులుగా మనం తీసుకోవాల్సిన జాగ్రత్తలు మనం తీసుకోవాల్సిందే... ప్రభుత్వాలు చేపట్టాల్సిన చర్యలు చేపట్టాల్సిందే. ఈ కోణంలోనే ఎలాంటి జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలి , ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంశాన్ని మీరు సూటిగా స్పష్టంగా తెలియజేయండి. ఈ విపత్కర పరిస్థితిలకు కారకులు వీరంటూ, వారంటూ ఎవరిని నిందించాల్సిన అవసరం లేదు.. అసలు ఆ జోలికే వెళ్ళకూడదు.. నిర్మాణాత్మకంగా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు వీటిపైనే మీ సూచనలు సలహాలు పంపాలి.. మీడియా సంస్థగా మనం తెలుగు దినపత్రిక ఈ అంశాన్ని తన బాధ్యతగా గుర్తించి ఈ బహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ మహా యజ్ఞంలో మీరూ పాలుపంచుకోండి. మీ ఆలోచనలను మాకు పంపించండి. వాటిని మీ పేరు, చిరునామా, ఫోటోతో పాటు ఈ శీర్షికలో రోజువారీగా ప్రచురిస్తాం. ఉత్తమ సూచనలకు గుర్తింపు కూడా ఇస్తాం మీ ఆలోచనలు, సలహాలు, సూచనలను పైన తెలిపిన వాట్సాప్ లేదా ఈ మెయిల్‌కు పంపించండి.

– ఎడిటర్



మార్కెట్‌లలో డిజిటల్ వ్యవస్థ

దేశానికే ఆదర్శంగా డిజిటల్ మార్కెట్ యార్డుల ఏర్పాటు

ఏఐ టెక్నాలజీతో మార్కెట్ యార్డుల్లో అక్రమాలకు చెక్

వారం రోజుల్లో టెండర్లు పిలవాలని అధికారులకు మంత్రి తుమ్మల సూచన

హైదరాబాద్, నవంబర్2(మనం న్యూస్): దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత డిజిటల్ మార్కెట్ యార్డ్ వ్యవస్థను తెలంగాణలో అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. పంటకు సరైన ...మిగతా 2లో

ట్రంప్ నివాసానికి దగ్గర్లో కూలిన విమానం



ఫ్లోరిడా, నవంబర్ 2: అమెరికాలోకి ఫ్లోరిడా రాష్ట్రంలో ఉన్న ట్రంప్ నివాసం వద్ద ఘోర విమాన ప్రమాదం జరిగింది. తొమ్మిది మంది ప్రయాణికులతో వెళ్తున్న బిజినెస్ జెట్ అత్యంత వేగంతో క్షిపణి మాదిరిగా నడిరోడ్డుపై కూలిపోయింది. ఆ వెంటనే భారీ ...మిగతా 2లో

ఒక్కసారిగా అణుభయం రష్యాలో రేడియేషన్ అలర్ట్

9



భూటాన్‌లో ఒకే రోజు 108 స్థూపాలు

గెలెఫు, నవంబర్ 2: భూటాన్‌లోని గెలెఫులో బౌద్ధులు రికార్డు సృష్టించారు. దేశ విదేశాల నుంచి వచ్చిన దాదాపు 2,00,000 మంది వాలంటీర్లు ఒక్క రోజులో 108 బౌద్ధ స్థూపాలను నిర్మించి చరిత్ర సృష్టించారు. భూటాన్ రాజు జిగ్మే వాంగ్‌చుక్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ మైండ్‌ఫుల్‌నెస్ సిటీకి డానిష్ ఆర్కిటెక్టులు డిజైన్ చేశారు. కేవలం 10,000 మంది జనాభా ఉన్న గెలెఫు పట్టణం.. భారత్ సరిహద్దుల్లో ఉంది. ఒక్కో బౌద్ధ స్థూపాన్ని 50 అడుగుల ...మిగతా 2లో



మధ్యంతర ఎన్నికల్లో ఓడిపోతే.. అన్నింటినీ తిరస్కరిస్తా

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్



వాషింగ్టన్, నవంబర్ 2: ఇరాన్‌తో అమెరికా యుద్ధం, ప్రపంచ దేశాలతో సంఘర్షణల నేపథ్యంలో యూఎస్‌లో అధికశాతం ప్రజలు అధ్యక్షుడు ట్రంప్‌ను వ్యతిరేకిస్తున్నట్లు పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు మెజారిటీ సాధిస్తే.. తాను 'మిస్టర్ వీటో'గా మారాల్సి రావచ్చని పేర్కొన్నారు. వారి అధికారాలను నియంత్రించేందుకు వీటో పవర్‌ను వినియోగిస్తానన్నారు. ''ఎన్నికల్లో వారు గెలిచి, కాంగ్రెస్‌పై పట్టు సాధిస్తే.. వారు చేసే బిల్లులను ఆమోదించకుండా అన్నింటినీ తిరస్కరిస్తాను. ఒకటి రెండు నెలలపాటు అలా చేస్తే.. చివరికి వారే నా దగ్గరికి ...మిగతా 2లో

గ్రీన్‌లాండ్ మంచు కొండల్లో ఎయిర్‌పోర్ట్!

కోపెన్‌హాగన్, నవంబర్ 2: గ్రీన్‌లాండ్ చరిత్రలోనే అతిపెద్ద పెట్టుబడుల్లో ఒకటిగా నిలిచిన ఇలులిసాట్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమైంది. డెన్మార్క్ రాజధాని కోపెన్‌హాగన్ నుంచి బయలుదేరిన ఎయిర్ గ్రీన్‌లాండ్‌కు చెందిన ఎయిర్ బస్ ఏ330 నియో విమానం ఇలులిసాట్లో లాండ్ అయ్యింది. ఆ విమానంలో గ్రీన్‌లాండ్ ప్రధాని జెన్స్ ఫ్రెడరిక్ నీల్సన్‌తో పాటు 169 మంది ప్రయాణికులు ఉన్నారు.

కాకి మెదడు యమస్పీడ్!

బెర్లిన్ , నవంబర్ 2: ప్రకృతిలో మనిషి మెదడును అద్భుతంగా పరిగణిస్తుంటాం. కానీ కంటికి కనిపించిన దృశ్యాలను విశ్లేషించి.. చురుకైన నిర్ణయాలు తీసుకోవడంలో మన కన్నా కాకి బుర్ర రెట్టింపు వేగాన్ని కలిగి ఉందని జర్మన్ శాస్త్రవేత్తలు తేల్చారు. ఇంత వేగంలోనూ దాని నిర్ణయాల కచ్చితత్వంలో ఎలాంటి తేడా ఉండదని పేర్కొన్నారు. పక్షుల మెదడును 'పిట్టబుర్ర'గా చిన్నచూపు చూస్తుంటాం. అయితే ఆకృతిపరంగా అవి క్షీరదాల మెదళ్లకు భిన్నంగా ఉన్నప్పటికీ వాటికీ అత్యున్నత స్థాయి విషయ గ్రహణ సామర్థ్యం ఉందని శాస్త్రవేత్తలు తెలిపారు. క్యారియన్ క్రో అనే ఒక జాతికి చెందిన రెండు కాకుల్లో నిర్ణయాలు తీసుకునే వేగాన్ని వారు విశ్లేషించారు. ఒక టచ్ స్క్రీ కదులుతున్న చుక్కలను పరిశీలించి, అవి ఏ దిశలో కదులుతున్నాయన్నది నిర్దిష్టంగా గుర్తించగలిగేలా ఆ పక్షులకు శిక్షణ ఇచ్చారు. ఈ చుక్కల కదలికల పోకడలను గుర్తించడం కష్టమైనప్పటికీ రెండు కాకులు మెరుగ్గానే నిర్ణయాలు తీసుకోగలిగాయి. ఇవి సగటున 235 మిల్లీ సెకన్లలోనే నిర్ణయాలు తీసుకున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు.

భూటాన్‌లో ఒకే రోజు

108 స్థూపాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎత్తులో నిర్మించారు. ఒక్కో స్థూపం మధ్య 354 అడుగుల దూరం పాటించారు. స్థూపాల నిర్మాణానికి నెలలపాటు కసరత్తు చేసి ఒక్క రోజులో నిర్మించారు.

లక్ష మందికి ఏఐలో శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

ఇనిషియేటివ్'లో భాగంగా అమెజాన్ వెబ్ సర్వీసెస్(ఏడబ్ల్యూఎస్) సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు మంత్రి వెల్లడించారు.ఇందుకు సంబంధించిన ఒప్పందం సోమవారం సచివాలయంలో టాస్క్, ఏడబ్ల్యూఎస్ మధ్య జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... రాష్ట్రంలోని 643 టాస్క్ అనుబంధ కళాశాలల్లోని విద్యార్థులకు ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఇంజినీరింగ్, మెషిన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ తదితర ఇండస్ట్రీ ఓరియెంటెడ్ అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి వెల్లడించారు.ప్రత్యక్షంగా ప్రాక్టికల్స్ చేసేందుకు ఏడబ్ల్యూఎస్ క్లౌడ్ కన్‌సోల్ సౌకర్యం కల్పిస్తామని, ఇంజినీరింగ్, సైన్స్ విద్యార్థులతో పాటు ఆర్ట్స్, కామర్స్ తదితర నాన్ స్టెమ్ కోర్సుల విద్యార్థులకు కూడా ప్రత్యేక లెర్నింగ్ ట్రాక్స్ అందుబాటులో ఉంటాయని మంత్రి పేర్కొన్నారు. ఈ కోర్సులో చేరిన ప్రతి విద్యార్థికి 'ఏడబ్ల్యూఎస్ స్కిల్ బిల్డర్' ద్వారా 900 కంటే ఎక్కువ డిజిటల్ కోర్సులను ఏడాది పాటు ఉచితంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని శ్రీధర్ బాబు తెలిపారు. గ్లోబల్ సర్టిఫికేషన్ పరీక్షల కోసం డిస్కౌంట్ వోచర్లను కూడా అందిస్తామని,విద్యార్థులకు సాంకేతిక నిపుణులతో ఇండస్ట్రీ కనెక్ట్ సెషన్‌లు, హ్యాకథాన్‌లను నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో ప్రత్యేక జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. ఆయా కళాశాల్లోని అధ్యాపకులకు కూడా ఏఐ, క్లౌడ్ సాంకేతికతలో ప్రపంచస్థాయి శిక్షణ అందించనున్నట్టు ఆయన తెలిపారు.



నవంబర్ 11 నుండి 14 వరకు

కేటీఆర్ బస్సు యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ప్రాంతంలోని ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల మీదుగా సాగుతుందని వివరించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని పరిశీలిస్తూ, రైతుల ఇబ్బందులను ఆధారాలతో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. మరోవైపు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో చారిత్రక ఘట్టమైన దీక్షా దివాస్‌ను పురస్కరించుకుని, నవంబర్ 29న భారీ బహిరంగ సభ కూడా నిర్వహించాలని పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయించినట్లు గంగుల తెలిపారు. 2009లో కేసీఆర్‌ను అరెస్టు చేసిన అలుగునూరు లేదా నుస్తులాపూర్ ప్రాంతంలో ఈ సభను ఏర్పాటు చేయనున్నామన్నారు. అయితే, ఈ సభకు సుమారు 50 వేల మంది ప్రజలను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వెల్లడించారు.

మార్కెట్‌లలో డిజిటల్ వ్యవస్థ

(మొదటి పేజీ తరువాయి)

ధర లభించడంతో పాటు, మార్కెట్ యార్డుల్లో క్రయవిక్రయాలు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా జరిగేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రైతు మార్కెట్ యార్డులోకి ప్రవేశించినప్పటి నుంచి పంట విక్రయించి, చెల్లింపులు పొంది, మార్కెట్ నుంచి బయటకు వెళ్లే వరకు ప్రతి దశను ఒకే డిజిటల్ వ్యవస్థ పరిధిలోకి తీసుకురావాలని మంత్రి అధికారులకు సూచించారు. రైతు వివరాల నమోదు, ప్రతి పంట లాట్‌కు ప్రత్యేక ఐడీ కేటాయింపు, డిజిటల్ బిడ్డింగ్ లేదా టెండర్ నమోదు, పంట నాణ్యత పరీక్ష (అసేయింగ్), ఆన్‌లైన్ వేలం, ధర నిర్ణయం, రైతు అంగీకారం, పంట తూకం, అమ్మకపు బిల్లుల తయారీ, మార్కెట్ ఛార్జీల లెక్కింపు, రైతులకు చెల్లింపులు, గేట్ ఎగ్జిట్ నమోదు, ఈ-రసీదులు, ఈ-పర్మిట్‌ల జారీ వరకు అన్ని ప్రక్రియలు ఒకే వేదికపై నిర్వహించేలా ఈ డిజిటల్ వ్యవస్థను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డుకు వచ్చిన పంట వివరాలు, ధరల ధోరణులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్ల కార్యకలాపాలు, వేలం వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా మేనేజ్‌మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (ఎంఐఎస్) రూపొందించాలని మంత్రి అధికారులకు సూచించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో అమలవుతున్న డిజిటల్ మార్కెట్ వ్యవస్థలను అధ్యయనం చేసి, వాటికంటే మెరుగైన సాంకేతిక పరిజ్ఞానంతో తెలంగాణలో ఆదర్శవంతమైన వ్యవస్థను తీసుకురావాలని మంత్రి అధికారులకు వెల్లడించారు. మార్కెటింగ్ శాఖ అధికారుల హాజరు, బయోమెట్రిక్ అటెండెన్స్‌ను కూడా ఈడిజిటల్ వ్యవస్థలో భాగంగా చేయాలని, ఐటీ శాఖతో సమన్వయం చేసుకొని, వారం రోజుల్లోగా టెండర్లు పిలిచే ప్రక్రియను పూర్తి చేయాలని మంత్రి స్పష్టంచేశారు. మార్కెట్ యార్డుల్లో డిజిటల్ వ్యవస్థతో పాటు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, గోదాముల నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.

కోహెడ ఇంటిగ్రేటెడ్ పండ్ల మార్కెట్ నిర్మాణ పనులను వేగవంతం చేసి, వచ్చే ఏడాది మార్చి నాటికి మొదటి దశ పనులను పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. సచివాలయంలో కోహెడ సమీకృత పండ్ల మార్కెట్ నిర్మాణ పనుల పురోగతిపై ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ విభాగం అధికారులు, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ సంస్థ ప్రతినిధులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటివరకు చేపట్టిన పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. ఇప్పటివరకు టెండర్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ సంస్థ ప్రతినిధులు సూచించిన భూమి చదును సవరణలపై ముఖ్యమంత్రి ఆమోదం తీసుకొని, వచ్చే వారం రోజుల్లోగా టెండర్లు పిలవాలని అధికారులను ఆదేశించారు.



రెవెన్యూ, అటవీ శాఖల వివాదాలకు

శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పేర్కొన్నారు. ఇందుకోసం రెండు శాఖల అధికారులు సంయుక్తంగా జాయింట్ రీ సర్వే నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో భూముల వాస్తవ పరిస్థితులను పరిశీలించి, రికార్డులు, మ్యాపులు, సర్వే వివరాలను సమగ్రంగా సరిపోల్చి వివాదాలకు తావులేకుండా స్పష్టమైన హద్దులను నిర్ధారించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమస్యలను ఒక శాఖపై మరొక శాఖ బాధ్యతగా నెట్టివేసే ధోరణి విడనాడాలని, పరస్పర సమన్వయంతో పరిష్కార దిశగా అడుగులు వేయాలని మంత్రి స్పష్టం చేశారు. గ్రామస్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్రస్థాయి వరకు రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిష్కరించగలిగే సమస్యలను అక్కడే పరిష్కరించాలని, ఉన్నతస్థాయి నిర్ణయాలు అవసరమైన అంశాలను వెంటనేరాష్ట్రస్థాయి అధికారులకునివేదించాలని మంత్రి తెలిపారు. భూ సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులే వాటిని మరింత జఠిలం చేసే పరిస్థితి ఉండకూడదని, ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగడం వల్ల రైతులు, భూయజమానులు ఇబ్బందులకు గురౌతున్నారని మంత్రి తెలిపారు. ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా, వాస్తవ ఆధారాలతో సమస్యలను పరిష్కరించాలని,ఈ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిర్ణీత కార్యాచరణతో ముందుకు వెళ్లాలని మంత్రి అధికారులకు సూచించారు. ఇకపై రెవెన్యూ-అటవీ భూ సరిహద్దు వివాదాల పరిష్కార ప్రక్రియను తాను స్వయంగా పర్యవేక్షిస్తానని,రెండు శాఖల మధ్య సమన్వయానికి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని. మంత్రి స్పష్టం చేశారు.

దేశాన్ని బీజేపీ 'అదానీ'కరణ చేస్తోంది

- మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్, నవంబర్ 2 మనం బ్యూరో: కాంగ్రెస్ను విమర్శించడానికే కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన పరిమితమైందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ విభజన హామీలపై ఆయన ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. చొరబాటుదారుల ఓటు హక్కుకు తాము వ్యతిరేకమన్న ఆయన.. కాంగ్రెస్‌పై బీజేపీ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హైదరాబాద్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ ప్రశ్నిస్తోందన్నారు.



'' దేశంలో ఏఏ (అంబానీ, అదానీ) ట్యాక్స్ నడుస్తోంది. ముగ్గురు గుజరాతీయుల కోసమే మోదీ, అమిత్ షా పని చేస్తున్నారు. అన్నీ అదానీకి కట్టబెడుతున్నారు.. దేశాన్ని 'అదానీకరణ' చేస్తున్నారు. మీ హామీల గురించి బహిరంగ చర్చకు మీ రాష్ట్ర నాయకత్వం సిద్ధమా? ఎల్నినో ప్రభావం, కరవుపై కేంద్రం సహాయం చేయాలి. పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ పై చర్చ చేపట్టాలి'' అని పొన్నం డిమాండ్ చేశారు.

మధ్యంతర ఎన్నికల్లో ఓడిపోతే.. అన్నింటినీ తిరస్కరిస్తా

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి ఒప్పందం చేసుకోవాలని చూస్తారు. అయితే.. అవన్నీ వృథా ప్రయత్నాలే అవుతాయి' అని ట్రంప్ అన్నారు. తన పాలనలో చరిత్రలోనే అత్యుత్తమ ఆర్థిక వ్యవస్థగా అమెరికా ఎదిగిందని పేర్కొన్నారు. రిపబ్లికన్లకు వచ్చే ఓట్లను సర్వేలు సరిగ్గా చూపించట్లేదని అసహనం వ్యక్తం చేశారు. అవకాశం వస్తే మరోసారి అధ్యక్ష స్థానానికి పోటీ చేయడానికీ తాను సిద్ధంగా ఉన్నానని అన్నారు. అయితే రాజ్యాంగ నిబంధనలు కఠినంగా ఉండడం వల్ల అది సాధ్యం కాకపోవచ్చని నిరాశ వ్యక్తం చేశారు.తన ప్రత్యర్థులపై గూఢచర్యం చేయడంలో చైనా, రష్యాల కంటే మెరుగ్గా అమెరికా పని చేస్తోందని ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా సైనిక స్థావరాలపై చైనా, రష్యా గూఢచర్యం చేస్తున్నాయని నిఘా అధికారులు తనకు చెప్పిన విషయాన్ని ట్రంప్ గుర్తుచేసుకున్నారు. వారి మాదిరిగానే వాషింగ్టన్ కూడా బీజింగ్, మాస్కోలను నిరంతరం పర్యవేక్షిస్తోందన్నారు. ఆ విషయం గురించి భయపడాల్సిన అవసరం లేదన్నారు. చైనా ప్రభుత్వ ఏజెంట్లుగా వ్యవహరించడానికి కుట్ర పన్నినందుకుగానూ అక్టోబర్ 30న లిరెన్, యువాన్స్ చెన్ అనే ఇద్దరు చైనా జాతీయులకు అమెరికా న్యాయ శాఖ 30నెలల జైలు శిక్ష విధించింది.అమెరికాలో మధ్యంతర ఎన్నికలు పూర్తైన వెంటనే ఇరాన్‌పై దాడులు ప్రారంభించాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కోరారు. అయితే ఆ దేశంతో ఒప్పందం చేసుకోవడానికి ప్రస్తుతం శాంతి చర్చలు కొనసాగించాలని తాను భావిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.

ట్రంప్ నివాసానికి దగ్గర్లో కూలిన విమానం

(మొదటి పేజీ తరువాయి)

అగ్నిగోళంలా పేలిపోయింది. ఆ ప్రమాద తీవ్రతకు విమానంలో ఉన్న వారంతా ప్రాణాలు కోల్పోయారు. రోడ్డుపై పెద్ద గొయ్యి ఏర్పడింది. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ ప్రాంతం నుంచి బహమాస్‌కు బయల్దేరింది. ఫ్లోరిడా రాష్ట్రంలోని పామ్ బీచ్ కౌంటీలో రోడ్డుపై ఇది కూలిపోయింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రిసార్ట్ 'మార్-ఎ-లాగో'కు 14 కి.మీ. దూరంలోనే ఈ ఘటన జరగడం సంచలనంగా మారింది. అలాగే నివాస ప్రాంతాలు, వాహనాలకు దూరంగా పడటంతో భారీ ప్రాణనష్టం తప్పింది. కానీ, రోడ్డుపై మాత్రం పెద్ద గుంత ఏర్పడింది. కూలిపోవడానికి ముందు విమాన సిబ్బంది నుంచి ఎయిర్‌ట్రాఫిక్ కంట్రోల్‌కు సందేశం వచ్చింది. విమానం అదుపు తప్పి వేగంగా ఎత్తును కోల్పోతుందని వారు భయాందోళనకు గురయ్యారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. ''మాకు సమయం లేదు'' అంటూ లోపల సిబ్బంది ఆర్తనాదాలు చేస్తోన్న ఆడియో క్లిప్ బయటకు వచ్చింది. ఈ ఘటనకు ముందే కొద్దిపాటి కుదుపులకు లోనైనట్లు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కు పైలట్ సమాచారమిచ్చారు. అయితే అవి నియంత్రించే స్థాయిలో ఉన్నాయని చెప్పారు. ఆ తర్వాత హఠాత్తుగా పరిస్థితి అదుపు తప్పింది. సిబ్బంది మేడే కాల్ పంపారు. ''మేడే.. మేడే.. మేం వేగంగా ఎత్తును కోల్పోతున్నాం. ఓవర్ స్పీడ్‌లో ఉన్నాం'' అని సిబ్బంది అప్రమత్తం చేశారు. కానీ, అప్పటికే నష్టం జరిగిపోయింది. ఫెడరల్ ఏవియేషన్, అడ్మినిస్ట్రేషన్, నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టాయి.

క్లీన్, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

నివాసంలో మున్సిపల్ అధికారులతో వివిధ అంశాలపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో ఎక్కడా చెత్త కనిపించకూడదని, చెత్త సేకరణపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు. నిర్మాణ వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని చెప్పారు. మున్సిపల్ పరిధిలోని వివిధ ఇండస్ట్రియల్ ఏరియాల్లో చెత్త సేకరణ జరిగేలా అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగరంలో నిర్మాణ పనులు, పార్కుల నిర్వహణ, ల్యాండ్ స్కేపింగ్, గార్డెనింగ్ తో పాటు ఇతర పనులకు ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ఉద్దేశంతో గ్రీన్ ట్యాంకర్స్ ను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సీఎం అధికారుకు సూచించారు. నిర్మాణ రంగం, గ్రీనరీ మెయింటెనెన్స్, పార్కుల అభివృద్ధి వంటి అవసరాలకు తాగునీటిని ఉపయోగిస్తున్నారని, దీనికి బదులుగా ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీటిని వినియోగించడం ద్వారా తాగునీటిని ఆదా చేయవచ్చని సీఎం అభిప్రాయపడ్డారు. అందుకే జలమండలి తొలివిడతలో 19 మురుగునీటి శుద్ధి కేంద్రాల (ఎస్టీపీ) నుంచి 28 గ్రీన్ వాటర్ ట్యాంకర్ల ద్వారా సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీతో పాటు సీఎంసీ, ఎంఎంసీ పరిధిలో గ్రీన్ వాటర్ సరఫరాను మరింత విస్తరించాలని సీఎం సూచించారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టి ట్రాఫిక్ ఫ్రీ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సిగ్నల్ ఫ్రీ వ్యవస్థను తీసుకురావడానికి అవసరమైన చోట అండర్పాస్లు, ఎలివేటెడ్ కారిడార్లను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. సాధ్యమైనంత వరకు సిగ్నళ్ల వద్ద ట్రాఫిక్ నిలిచిపోకుండా వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగేలా చూడాలన్నారు. క్లీన్, ట్రాఫిక్ ఫ్రీ సిటీగా హైదరాబాద్ ఉండాలి.

విదేశి శక్తులు, దేశ ద్రోహులను వెనకేసుకోస్తున్న కాంగ్రేస్



హైదరాబాద్,నవంబర్02(మనం న్యూస్): రాజకీయ లబ్ధి కోసం, పతనం అవుతున్న తమ పార్టీ అస్తిత్వాన్ని కాపాడుకోవడం కోసం కాంగ్రెస్ పార్టీ ఏ స్థాయికైనా దిగజారుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ కేవలం కుటుంబ పాలనను నమ్ముకుంటూ, దేశాన్ని అవినీతిలో కూరుకుపోయేలా చేసిందని అమిత్ షా విమర్శించారు. నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్‌డీయే ప్రభుత్వం గత పదేళ్లలో ఒక్క అవినీతి ఆరోపణ కూడా లేకుండా, దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెడితే.. విపక్షాలు మాత్రం కేవలం కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. తెలంగాణలోనూ కుటుంబ పాలనను, అరాచకత్వాన్ని తరిమికొట్టి సుపరిపాలన అందించే బీజేపీ జెండానుఎగరవేయాల్సిన అవసరం ఉందని ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. దేశ భద్రత, అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎన్‌డీయే ప్రభుత్వానికి ప్రజలు ఎప్పుడూ అండగా ఉండాలని అమిత్ షా పిలుపునిచ్చారు.దేశం నలుమూలలా బీజేపీ ప్రభుత్వం సాధిస్తున్న విజయాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీ ఇలాంటి నిరాధార ఆరోపణలకు తెరలేపుతోందని అమిత్ షా విశ్లేషించారు.

ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధమా ?

హైదరాబాద్, నవంబర్ 2, (మనం బ్యూరో): ఈవీఎంల ద్వారా మేము గెలిస్తే తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది ? కేరళ, తమిళనాడులో బీజేపీయేతర ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయి ? ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధమా ? హైదరాబాద్ వేదికగా కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసురుతున్నానని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు.



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించేద్దామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడి, ఇక్కడి అరాచకశక్తులను తుదముట్టిద్దామని పిలుపునిచ్చారు. త్వరలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధమా ? అని కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. సోమవారం లోక్‌తంత్ర బచావో-అరాచకత హఠావో పేరుతో అమిత్ షా చేపట్టిన మహా పాదయాత్ర ఎల్బీ స్టేడియం వద్ద ప్రారంభమై ఎంజే మార్కెట్ వరకు కొనసాగింది. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో అమిత్ షా మాట్లాడుతూ తెలంగాణను కాంగ్రెస్ పార్టీ ఏటీఎంగా రేవంత్ రెడ్డి మార్చారని అమిత్ షా ఆరోపించారు. తెలంగాణలో రాహుల్, రేవంత్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని, ఈ ఆర్ఆర్ ట్యాక్స్ ఎక్కడికి వెళ్తోందన్నారు. రాహుల్గాంధీ కోసమే ఇక్కడ ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారుని అమిత్ షా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అవినీతిని ఒవైసీ ఆపుతారా.. బీఆర్ఎస్ ఆపుతుందా ? అని అమిత్ షా ప్రశ్నించారు. కాంగ్రెస్ అవినీతిని కేవలం బీజేపీ మాత్రమే ఆపగలుగుతుందని స్పష్టం చేశారు. ఎస్ఐఆర్, ఈవీఎంపై చర్చకు సిద్ధమని విపక్షాలకు అమిత్ షా సవాల్ విసురారు. ఈవీఎంల ద్వారా తాము గెలిస్తే.. తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచిందని ఆయన ప్రశ్నించారు. కేరళ, తమిళనాడులో బీజేపీయేతర ప్రభుత్వాలు ఎలా ఏర్పడ్డాయన్నారు. కాంగ్రెస్ పార్టీని దేశమంతా ఛీకొడుతోందని అమిత్ షా ఆరోపించారు. కాంగ్రెస్ పదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని, మోదీ పరిపాలనలో ఒక్క అవినీతి ఆరోపణ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బచావో ర్యాలీని ప్రస్తావించిన అమిత్ షా.. కాంగ్రెస్‌ది ఓటు బచావో ర్యాలీ కాదు.. చొరబాటుదారులను కాపాడే ర్యాలీ అని అభివర్ణించారు. రాహుల్, రేవంత్‌రెడ్డి ఎంత ప్రయత్నించినా చొరబాటుదారులకు ఓటు దక్కనివ్వబోమని స్పష్టం చేశారు. చనిపోయిన వారి ఓట్లు తొలగించాలా.. వద్దా అని అమిత్ షా ప్రశ్నించారు. 13 కోట్ల ఓట్లు తొలగించారనే విపక్షాల ఆరోపణలు అబద్ధమన్నారు. తెలంగాణలో బీజేపీ సర్కారు రావాలా.. వద్దా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారును గద్దె దించేందుకు సంకల్పం తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. అరాచకత్వాన్ని అంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలంగాణలో బీజేపీ సర్కారు రావాలా.. వద్దా అని ప్రశ్నించారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారును గద్దె దించేందుకు సంకల్పం తీసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి.. అరాచకత్వాన్ని అంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఓటు బచావో ర్యాలీలపై విమర్శలు గుప్పించిన అమిత్ షా కాంగ్రెస్‌ది ఓటు బచావో ర్యాలీ కాదు...చొరబాటుదారులను కాపాడే ర్యాలీ. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఎంతగా ప్రయత్నించినా చొరబాటుదారులకు ఓటు దక్కనివ్వం. చనిపోయిన వారి ఓట్లు తొలగించాలా ? వద్దా ? ఓటరు జాబితాను ప్రక్షాళన చేయాలా ? వద్దా ? కోటికి పైగా ఉన్న నకిలీ ఓట్లు తొలగించాలా ? వద్దా ? అని ప్రశ్నించారు. దేశంలో లేని వారి ఓట్లే దాదాపు 3 కోట్లకు పైగా ఉన్నాయనీ, ఈ చొరబాటుదారుల ఓట్లు తొలగించాలా ? వద్దా ? ఎస్ఐఆర్ వల్ల బీజేపీ గెలిచిందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. 2024, 2019 ఎన్నికలప్పుడు ఎస్ఐఆర్ లేదు. అప్పుడు మోదీ గెలవలేదా ? ఈవీఎంలు ట్యాంపరింగ్ జరిగితే రేవంత్ రెడ్డి ఎలా ముఖ్యమంత్రి అయ్యారని ప్రశ్నించారు. ఇండీ కూటమి నిర్వహించిన మాక్ అసెంబ్లీపై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని దేశమంతా ఛీ కొడుతోంది, కాంగ్రెస్ పదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల అవినీతి జరిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ వెంటిలేటర్‌పై ఉంది. ఇలాంటి పార్టీ మోడీతో పోటీ పడుతుందా ? ఆయనతో పరుగు పందెంలో పాల్గొనగలదా ? అని ఈ సందర్భంగా అమిత్ షా ప్రశ్నించారు.

అమిత్ షాతో ఒరిగిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి)

వచ్చి సభలు, పాదయాత్రలు చేయడం కాదు.. ముందుగా తెలంగాణ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు మీ చౌకబారు ప్రసంగాలు వినడానికి సిద్ధంగా లేరని, తమ హక్కులు, నిధులు, అభివృద్ధి, ఉద్యోగాలు, రైతుల సంక్షేమం గురించి కేంద్రం ఏం చేస్తుందోతెలుసుకోవాలనుకుంటున్నారని పేర్కొన్నారు. సోమవారం అమిత్ షా సభ అనంతరం మీడియా ప్రతినిధులకు విడుదల చేసిన ప్రకటనలో కేంద్రంలో 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న బీజేపీ హోమ్ శాఖ మంత్రి హైదరాబాద్ వచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్ర చేపట్టడం సిగ్గుగా లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ లో ఆర్.ఆర్ టాక్స్ అని తల తోక లేని ఆరోపణలు చేస్తున్నారు, బీజేపీ ఆటలు తెలంగాణ లో సాగవు.. మీజు అధికారం కాదు కదా ఇప్పుడున్న 8 సీట్లు కూడా వచ్చే ఎన్నికల్లో రావు అని ఆయన అన్నారు. దేశంలో తెలంగాణ లో నీతివంతమైన పాలన నడుస్తుందని మీరు రాజకీయ వివక్ష చూపుతూ నిధులు ఇవ్వకున్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాము అని అన్నారు. అమిత్ షాను తెలంగాణ కాంగ్రెస్ తరఫున కొన్ని సూటి ప్రశ్నలు అడుగుతున్నాం. తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? తెలంగాణకు రావాల్సిన నిధుల్లో ఎన్ని విడుదల చేశారు? కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ వంటి హామీల పరిస్థితి ఏమిటి? తెలంగాణ ప్రాజెక్టులకు జాతీయ హోదా విషయంలో కేంద్రం వైఖరి ఏమిటి? తెలంగాణకు రావాల్సిన పన్నుల వాటా, కేంద్ర గ్రాంట్ల విషయంలో రాష్ట్రానికి న్యాయం చేశారా? అని ఆయన నిలదీశారు.

దేశ ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు. ఓటర్ల జాబితాలో అవకతవకలు, అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపు వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రశ్నిస్తోందని పేర్కొన్నారు. ఓటు చోరీపై ప్రశ్నిస్తే కాంగ్రెస్‌ను విమర్శించడం కాదు.. ప్రజలకు సమాధానం చెప్పాలి. ఓటర్ల జాబితా సవరణ జరుగుతున్నప్పుడు అర్హులైన ఒక్క ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ఎన్నికల వ్యవస్థపై ఉంది. బీజేపీకి నిజంగా ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే కాంగ్రెస్ లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. తెలంగాణలో బీజేపీ రాజకీయాలకు ప్రజలు సమాధానం చెబుతారని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.



గ్లోబల్ సమ్మిట్‌కు ప్రీ-సమ్మిట్‌గా ఐఆర్‌సీ

ప్రత్యేకంగా 'తెలంగాణ పెవిలియన్' ఏర్పాటు చేయాలి

దేశంలోని ప్రధాన నగరాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలి

రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి


హైదరాబాద్,నవంబర్02(మనం న్యూస్): రాష్ట్రంలో రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సచివాలయంలో ఆర్ అండ్ బీ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, ఎలాంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రధాన ఆస్పత్రుల పనులపైనా మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. ఆల్వాల్ టిమ్స్ ఆస్పత్రి, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేసి, ఈ ఏడాదిలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనిఆయన అధికారులను ఆదేశించారు. అలాగే ఉస్మానియా జనరల్ ఆస్పత్రి,నిమ్స్ విస్తరణ, నూతన హైకోర్టు భవన నిర్మాణాలను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు.

ఈ నెల 19 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సదస్సు నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించగా, మంత్రి పలు కీలక సూచనలు చేశారు.కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, ముఖ్యమంత్రి ముఖ్య అతిథులుగా పాల్గొని సదస్సును ఘనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు కేంద్ర మంత్రులు, సహాయ మంత్రులు, వివిధ రాష్ట్రాల రోడ్లు, భవనాల శాఖ మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల ప్రతినిధులు, అంతర్జాతీయ డెలిగేట్‌లరట్లు, ఇంజనీరింగ్ రంగ నిపుణులు హాజరుకానున్నారని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణకు దక్కిన ఈ ప్రతిష్టాత్మక అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ఐఆర్‌సీని కేవలం సాంకేతిక సదస్సుకే పరిమితం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడుల అవకాశాలను దేశ, అంతర్జాతీయ స్థాయిలో పరిచయం చేసే వేదికగా మలచాలని మంత్రి అధికారులకు సూచించారు. రహదారుల అభివృద్ధి, ఆధునిక నిర్మాణ సాంకేతికత, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ సాధిస్తున్న పురోగతిని ప్రతినిధులకు వివరించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఐఆర్‌సీ సదస్సుకు హాజరయ్యే అతిథులకు తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, పర్యాటక ప్రాంతాలను పరిచయం చేసేలా హైటెక్స్ ప్రాంగణంలో సుమారు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లతో పాటు ప్రత్యేకంగా 'తెలంగాణ పెవిలియన్' ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, భారీ మౌలిక వసతుల ప్రాజెక్టులు, పెట్టుబడుల అవకాశాలను కూడా ఈ పెవిలియన్‌లో ప్రదర్శించాలని,నాలుగు రోజుల పాటు జరిగే సదస్సులో ప్రతిరోజూ తెలంగాణ ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రత్యేక కళా ప్రదర్శనలు నిర్వహించాలని తెలిపారు. పర్యాటక శాఖ సమన్వయంతో సదస్సుకు వచ్చే అతిథులు తెలంగాణలోని ప్రముఖ దేవాలయాలు, చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, తెలంగాణ ఆధ్యాత్మిక, చారిత్రక, పర్యాటక వైభవాన్ని అతిథులకు పరిచయం చేసేలా పర్యటన కార్యక్రమాలను రూపొందించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఐఆర్‌సీ సదస్సుపై దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని మంత్రి సూచించారు. హైదరాబాద్ విమానాశ్రయం, మెట్రో స్టేషన్‌లు, రైల్వే స్టేషన్‌లు, బస్టాండ్‌లు,ఇతర ప్రధాన ప్రజా రవాణా కేంద్రాల్లో ఆకర్షణీయమైన హోర్డింగులు, ప్రత్యేక విజువల్ ప్రకటనలు ఏర్పాటు చేయాలని,అదేవిధంగా ఢిల్లీ, ముంబై, బెంగళూరు నగరాల్లోని విమానాశ్రయాలు, మెట్రో స్టేషన్‌లలోనూ ఐఆర్‌సీ సదస్సుతో పాటు తెలంగాణ అభివృద్ధిని పరిచయం చేసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి తెలిపారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్, సోషల్ మీడియా వేదికలను సమర్థంగా వినియోగించుకొని సదస్సుకు దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావాలని సూచించారు. డిసెంబర్‌లో భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక 'ఇన్వెస్ట్ తెలంగాణ' గ్లోబల్ సమ్మిట్‌కు 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ ప్రీ-సమ్మిట్‌గా నిలవాలని మంత్రి ఆకాంక్షించారు.ఐఆర్‌సీకి హాజరయ్యే కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల మంత్రులు, అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో ఉన్న అపారమైన పెట్టుబడి అవకాశాలను వివరించేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధి, పారిశ్రామిక అనుకూల వాతావరణం, రవాణా సదుపాయాలు, భవిష్యత్ ప్రాజెక్టులను వారికి పరిచయం చేయాలని తెలిపారు.ఐఆర్‌సీకి వచ్చే ప్రతి ప్రతినిధికి తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అనుకూల పరిస్థితులపై అవగాహన కల్పించాలని, ఈ వేదిక ద్వారా రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు.

సైబర్ మోసగాళ్ల వలలో కానిస్టేబుల్

రూ. 29 లక్షలు కోల్పోయాక కళ్లు తెరచిన వైనం

సైబర్ పోలీసులను ఆశ్రయించిన కానిస్టేబుల్



హైదరాబాద్,నవంబర్ 2, మనం ప్రతినిధి : సైబర్ నేరగాళ్ల బారిన పడ్డ ఓ కానిస్టేబుల్.. అధిక లాభాలు వస్తాయన్న ఆశతో పెట్టుబడి పెట్టి రూ. 29 లక్షలు కోల్పోయారు. పోలీసులు, అందించిన కథనం ప్రకారం పూర్తి వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ గచ్చిబౌలిలో నివాసముంటున్న శ్రీకాంత్.. కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తుంటారు. కొద్దిరోజుల క్రితం శ్రీకాంత్‌కు ఫేస్‌బుక్‌లో సుకన్యరెడ్డి అనే యువతి పరిచయమైంది. కొద్ది రోజుల స్నేహం తరువాత.. సుకన్యరెడ్డి శ్రీకాంత్‌ను సంప్రదించి డార్విన్ ఎక్స్ గ్లోబల్ యాప్‌లో పెట్టుబడులు పెట్టాలని సూచించింది. భారీ ఎత్తున అధిక లాభాలు వస్తాయని నమ్మబలికింది. దీంనామె మాటలు నమ్మిన శ్రీకాంత్.. విడతల వారీగా రూ. 29 లక్షలు పెట్టుబడి పెట్టారు. లాభాలు వచ్చినట్లు చూపిస్తున్నప్పటికీ.. డబ్బు విత్ డ్రా చేసుకోవడానికి మరో రూ.12 లక్షలు కట్టాలని సుకన్యరెడ్డి షరతు పెట్టింది. దీంతో మోసపోయానని గ్రహించిన కానిస్టేబుల్ సైబర్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉస్మానియా ఆసుపత్రిలో నకిలీ ఉద్యోగి బాగోతం

ఫైర్‌మెన్‌గా చేరి 30 ఏళ్లుగా ఇదే ఆసుపత్రిలో విధులు

ఫేక్ సర్టిఫికెట్‌తో మెడికల్ రికార్డ్ టెక్నీషియన్ ప్రమోషన్

ఎఫ్ఐఆర్ ఉన్నా పట్టించుకోని అధికారులు...ఫిర్యాదులు బేఖాతర్



హైదరాబాద్, నవంబర్ 2 (మనం బ్యూరో) : రాష్ట్రంలోని అతి పెద్ద ఆసుపత్రులలో ఒకటైన ఉస్మానియా ఆసుపత్రిలో నకిలీ ఉద్యోగి బాగోతం వెలుగు చూసింది. ఓవైపు, నిబంధనలు పాటించకుండా ఏకపక్షంగా రోగులకు సంబంధించిన మందులు కొనుగోలు చేసిన అంశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్‌పై విజిలెన్స్ విచారణ జరుగుతుండగా, మరోవైపు, మెడికల్ రికార్డ్ సెక్షన్‌లో ఓ ఉద్యోగి ఫేక్ సర్టిఫికెట్‌తో ప్రమోషన్ పొందిన విషయం ఆసుపత్రి ఉద్యోగులలో చర్చనీయాంశంగా మారింది. దాదాపు 30 ఏళ్ల క్రితం ఉస్మానియా ఆసుపత్రిలో సయ్యద్ సమియుద్దిన్ అలీమ్ అనే వ్యక్తి ఫైర్‌మెన్‌గా ఉద్యోగంలో చేరాడు. అనంతరం ఇదే ఆసుపత్రిలో బ్రాడ్‌మాప్ మెషిన్ ఆపరేటర్‌గా, ఆ తరువాత మెడికల్ రికార్డ్ క్లర్క్‌గా అంచెలంచెలుగా ఎదిగాడు. తాజాగా, ఫేక్ సర్టిఫికెట్‌తో ఏకంగా మెడికల్ రికార్డ్ టెక్నీషియన్‌గా ప్రమోషన్ సైతం పొందాడు. సమియుద్దిన్ మెడికల్ రికార్డ్ టెక్నీషియన్‌గా ప్రమోషన్ పొందడానికి సంబంధిత ఎలాంటి కోర్సు చేయకుండానే ప్రమోషన్ పొందడం గమనార్హం. సయ్యద్ సంయుద్దిన్ మెడికల్ రికార్డ్ టెక్నీషియన్‌గా ప్రమోషన్ పొందడానికి గతంలో ప్రభుత్వం జారీ చేసిన జీవో నం.565 ప్రకారం ఇంటర్మీడియట్ లేదా సంబంధిత పరీక్షలో ఉత్తీర్ణుడై ఉండాలి. అయితే, సదరు ఉద్యోగి ఈ సర్టిఫికెట్ లేకుండానే ఫేక్ సర్టిఫికెట్‌తో దర్జాగా ప్రమోషన్ పొంది విధులు నిర్వర్తిస్తుండటం విశేషం. ఇదే ఆసుపత్రిలో మెడికల్ రికార్డ్ టెక్నీషియన్‌గా విధులు నిర్వర్తిస్తున్న ´అనే ఉద్యోగిపై ఎన్ని ఫిర్యాదులు అందినప్పటికీ ఉన్నత స్థాయి అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. సమియుద్దీన్ అలీ నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్ పొందిన అంశంపై తక్షణమే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది లక్ష్మీపతి వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోవడం గమనార్హం. మరోవైపు, సమియుద్దీన్ అలీ నిబంధనలకు విరుద్ధంగా ప్రమోషన్ పొందిన వ్యవహారంపై విజిలెన్స్ అధికారులు విచారణ జరిపినప్పటికీ సంబంధిత శాఖ ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని ఉస్మానియా ఆసుపత్రి ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. మరోవైపు, సమియుద్దీన్ అలీ అంశం స్వచ్ఛంద పదవీ విరమణకు సైతం దరఖాస్తు చేసుకుని అధికారులు తన దరఖాస్తును ఆమోదించే లోగానే తిరిగి వెనక్కి తీసుకోవడం విశేషం. అంతేకాకుండా మెడికల్ రికార్డు సెక్షన్‌లో ఏదైనా సర్టిఫికెట్ కోసం వచ్చిన వ్యక్తుల నుంచి సంబంధిత పని చేయడానికి భారీగా లంచం అడుగుతాడనే ఆరోపణలు కూడా సమియుద్దీన్‌పై ఉన్నాయి. ఈ ఆరోపణలన్నింటినీ పరిగణనలోనికి తీసుకుని సదరు సమియుద్దీన్ అలీమ్‌పై వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉస్మానియా ఆసుపత్రి ఉద్యోగులు ఆ శాఖ ఉన్నతాధికారులను కోరుతున్నారు.

అమిత్‌షాతో చిరంజీవి, రామ్‌చరణ్ భేటీ

కేంద్ర హోంమంత్రికి.. ఏఐ డీప్ ఫేక్, మార్ఫింగ్ సమస్యపై ఫిర్యాదు

కఠిన చట్టాలు తెస్తాం.. చర్యలు తీసుకుంటామని అమిత్ షా హామీ

లిఖితపూర్వకంగా ఇవ్వాలని చిరంజీవికి సూచన

సమన్వయ బాధ్యతలు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి అప్పగింత



హైదరాబాద్,నవంబర్ 2, మనం ప్రతినిధి : కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సోమవారం హైదరాబాద్‌లో భేటీ అయ్యారు. బీజేపీ మహా పాదయాత్రలో పాల్గొనేందుకు నగరానికి వచ్చిన అమిత్ షాను, బేగంపేట ఐటీసీ కాకతీయ హోటల్‌లో వారు కలిశారు. చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యను చిరంజీవి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అయితే, ప్రస్తుతం సినీ ప్రముఖులను లక్ష్యంగా చేసుకుని, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఏఐ టెక్నాలజీని కొందరు దుర్వినియోగం చేస్తున్నారని చిరంజీవి ఆవేదన వ్యక్తం చేశారు. డీప్ ఫేక్, మార్ఫింగ్ ద్వారా అసభ్యకరమైన, అభ్యంతరకరమైన కంటెంట్‌ను సృష్టిస్తున్నారని, దీనివల్ల కళాకారులు, ముఖ్యంగా నటీమణులు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారని వివరించారు. టాలీవుడ్‌తో పాటు యావత్ భారత సినీ పరిశ్రమ తరఫున ఈ సమస్యపై కఠినమైన చట్టాలు తీసుకురావాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అమిత్ షాను కోరారు.

అయితే, చిరంజీవి చెప్పిన సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న అమిత్ షా.. కేంద్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. టెక్నాలజీని దుర్వినియోగం చేసి కళాకారులు, మహిళల గౌరవానికి భంగం కలిగించే వారిపై కఠినమైన మార్గదర్శకాలు, శిక్షలు ఉంటాయని స్పష్టం చేశారు. అయితే, ఈ విషయంపై పూర్తి వివరాలతో లిఖితపూర్వక వినతిపత్రం సమర్పించాలని చిరంజీవికి, అమిత్ షా సూచించారు. దీనికి సంబంధించిన సమన్వయ బాధ్యతలను కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి అప్పగించారు. హోంమంత్రి సానుకూలంగా స్పందించడంపై చిరంజీవి సంతృప్తి వ్యక్తం చేశారు. కేంద్రం తీసుకునే చర్యలతో చిత్ర పరిశ్రమకు త్వరలోనే ఊరట లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ భేటీలో చిరంజీవి అమిత్ షాను శాలువాతో సత్కరించి, మెమొంటోను బహూకరించారు.

వర్సిటీలో శ్రమదోపిడీ.. ఈ నెల 4న యూలో భారీ ర్యాలీ

ఓపీఎస్, సీపీఎస్ కోరుతూ ఓయూలో 1500 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ర్యాలీ

తమ హక్కుల సాధనకై పెద్ద ఎత్తున ఉద్యమిస్తమంటున్న ఓయూ నాన్ టీచింగ్ సిబ్బంది



హైదరాబాద్,నవంబర్ 2, మనం ప్రతినిధి : ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ సిబ్బంది తమ హక్కుల సాధనకై ఉద్యమం బాట పట్టారు. ఇందులో భాగంగా సుమారు 1500 మంది బోధనేతర సిబ్బంది.. నవంబర్ 4న వర్సిటీలో భారీ ర్యాలీ తీయనున్నారు. వర్సిటీలో శ్రమదోపిడీ జరుగుతోందని నాన్ టీచింగ్ స్టాఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఒక ప్రకటనలో ఆరోపించింది. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి అన్న ప్రధాన డిమాండ్‌ను బోధనేతర ఉద్యోగులు వ్యక్తం చేశారు. ఇక, 2004 తర్వాత నియమితులైన వారికి సీపీఎస్ పెన్షన్ విధానం ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్‌జీవోస్, టెక్నికల్, ఎంప్లాయిస్ అసోసియేషన్లకు సంబంధించిన అన్ని ఇంటర్నల్ నోటిఫికేషన్లు ప్రమోషన్లను సైతం భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్, సీపీఎస్ విధానాలను అమలు చేయాలని నాన్ టీచింగ్ ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓయూ ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వరకు ఉద్యోగులంతా ర్యాలీ తీయనున్నట్లు వెల్లడించారు. విజ్ఞానాన్ని పంచే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉద్యోగులు దయనీయ, దుర్భర జీవితాలతో కాలం వెళ్లతీస్తున్నారని, దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న రెగ్యులర్, టైం స్కేల్, కాంట్రాక్టు ఉద్యోగుల హక్కులు నిలువునా కాలరాస్తున్నట్లు నాన్ టీచింగ్ స్టాఫ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను 10వేల నుంచి 30 వరకు పెంచాలని బోధనేతర సిబ్బంది డిమాండ్ చేసింది. ఉస్మానియా విశ్వవిద్యాలయ బోధనేతర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ బి. కుమార్, కో చైర్మన్ నాగరాజు రావు, ప్రెసిడెంట్ అబ్దుల్ ఖదీర్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్బర్ బేగ్, వైస్ ప్రెసిడెంట్ సి. ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ పి. పవన్ కుమార్, జనరల్ సెక్రటరీ బి. వెంకటేశ్, జాయింట్ సెక్రటరీ వి. నారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ యారాల రాజేష్, సెక్రటరీలు, అఫ్సర్, అంజయ్య, ట్రెజరర్ విఠల్ గౌడ్‌లు మీడియాకు ఓ పత్రిక ప్రకటనను విడుదల చేశారు.

ఇండియా కూటమి ర్యాలీ వల్ల

ఢిల్లీ వ్యాపారులకు 11 వేల కోట్ల భారీ నష్టం



హైదరాబాద్,నవంబర్ 2, మనం ప్రతినిధి : దేశ రాజధాని ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో తాజాగా 'ఇండియా' కూటమి నిర్వహించిన ర్యాలీ కారణంగా తమకు రూ.11,000 కోట్ల మేర భారీ వ్యాపార నష్టం వాటిల్లిందని ఢిల్లీ వ్యాపార సంఘాలు ఆరోపించాయి. పండుగల సీజన్‌లో ఈ ర్యాలీ నిర్వహించడం వల్ల వ్యాపారం పూర్తిగా దెబ్బతిన్నదని ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసింది. ఈ మేరకు సీటీఐ ఛైర్మన్ బ్రిజేష్ గోయల్ మాట్లాడుతూ... తాజాగా జరిగిన ర్యాలీ వల్ల ఢిల్లీ వ్యాపారులకి ప్రత్యక్షంగా రూ.11,000 కోట్ల నష్టం వాటిల్లిందని అంచనా వేశారు. ఇందులో రిటైల్, హోల్ సేల్ వ్యాపారం ద్వారా రూ.8,800 కోట్లు, రవాణా, లాజిస్టిక్స్ రంగంలో రూ.1,500 కోట్లు, హాస్పిటాలిటీ, పర్యాటక రంగంలో రూ.500 కోట్ల నష్టం జరిగిందని వివరించారు. రామ్‌లీలా మైదానానికి 5 కిలోమీటర్ల పరిధిలోని చాందినీ చౌక్, కన్నాట్ ప్లేస్, కరోల్ బాగ్, సదర్ బజార్ వంటి ప్రధాన మార్కెట్‌లలో సుమారు 2.5 లక్షల దుకాణాలు పూర్తిగా మూతపడ్డాయని సీటీఐ ఈ సందర్భంగా పేర్కొంది. మా పొట్టకొట్టొద్దని బ్రతిమిలడినం.. ర్యాలీ చేస్తే?.. దానివల్ల దాదాపు 20 లక్షల మంది రోజువారీ కార్మికులు, వీధి వ్యాపారులు ఉపాధి కోల్పోతారని వద్దన్న వినకపొతిరి అని వేలాది మంది బాధితులు తమ పొట్ట కొట్టారంటూ వాపోయారు. ర్యాలీ పేరుతో బలవంతంగా బల ప్రదర్శనకు దిగిన మీ ఇండియా కూటమి ర్యాలీ వల్ల రోజువారి సగటు కార్మిక జీవులకు రూ.200 కోట్ల మేర నష్టం వాటిల్లిందని తెలిపింది. ఇదిలాఉంటే, ఢిల్లీ వ్యాపారులకు సైతం పెద్ద మొత్తంలో 11 వేల కోట్ల భారీ నష్టం జరిగిందని వ్యాపార సంఘాలు భగ్గున మండిపడుతున్నాయి.

మరోవైపు, ఈ ఆరోపణలపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. బీజేపీ ప్రభుత్వమే బలవంతంగా దుకాణాలను మూయించిందని ఆయన ఆరోపించారు. ర్యాలీకి వచ్చిన వారు స్థానిక వ్యాపారులకు మద్దతుగా షాపింగ్ చేయాలని తాము కోరామని, కానీ బీజేపీ ప్రభుత్వం అన్ని దుకాణాలను మూయించేసిందని ఒక వీడియోలో విమర్శించారు.

ఉద్యోగులకు ఈపీఎఫ్‌వో తీపికబురు

- ఇకనుంచి పీఎఫ్ సేవలన్నీమీ వాట్సాప్‌లోనే
- వాట్సాప్ నుంచి పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకునే సదుపాయం ప్రారంభం
- చివరి 5 లావాదేవీల వివరాలూ అందుబాటులోకి పీఎఫ్ పాస్‌బుక్
- సమాచారాన్నికూడా పొందే వీలు
- ఆధార్, బ్యాంకు వివరాల ధ్రువీకరణ తప్పనిసరి



హైదరాబాద్,నవంబర్ 2(మనం ప్రతినిధి): ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) చందాదారులకు శుభవార్త. ఇకపై వాట్సాప్ ద్వారానే పీఎఫ్ ఖాతాలో ఎంత డబ్బు ఉందో తెలుసుకోవచ్చు. ఖాతాలో ఇటీవల జరిగిన ఐదు లావాదేవీల వివరాలను చూడటంతో పాటు పీఎఫ్ పాస్‌బుక్ సమాచారాన్ని కూడా పొందవచ్చు. ఈ కొత్త సదుపాయాన్ని కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రారంభించారు. ఈ సేవలతో సాధారణ ఖాతా వివరాల కోసం ఈపీఎఫ్ కార్యాలయాలను సంప్రదించాల్సిన అవసరం తగ్గనుంది. ఈ సేవలను వినియోగించుకునేందుకు చందాదారులు ఈపీఎఫ్‌వో అధికారిక వాట్సాప్ సేవను ఉపయోగించినట్లైతే?..అందుబాటులో ఉన్న సేవల్లో పీఎఫ్ బ్యాలెన్స్ తెలుసుకోవడం, చివరి ఐదు లావాదేవీలను పరిశీలించడం, పాస్‌బుక్ వివరాలను పొందడం ఉన్నాయి. 'ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన' (పీఎంవీబీఆర్‌వై)కు సంబంధించిన అవసరాలను పూర్తి చేసేందుకు వ్యక్తిగత మార్గదర్శకత్వం, సహాయం కూడా ఈ సేవ ద్వారా అందించనున్నారు. ఇక నుంచి పూర్తి సమాచారం సేవతో పాటు మరో కీలక నిర్ణయాన్ని ఈపీఎఫ్‌వో ప్రకటించింది. ఆధార్ ధ్రువీకరణ పూర్తయిన, నిలిచిపోయిన పీఎఫ్ ఖాతాల్లో రూ.1,000 లేదా అంతకంటే తక్కువ మొత్తం ఉన్న అర్హులైన చందాదారులకు డబ్బు తిరిగి చెల్లించే ప్రక్రియను ఆటోమేటిక్గా ప్రారంభించనున్నారు. ఇందుకోసం చందాదారులు ప్రత్యేకంగా క్లెయిమ్ దాఖలు చేయాల్సిన అవసరం ఉండదు. అయితే గుర్తింపు, బ్యాంకు ఖాతా వివరాల ధ్రువీకరణ పూర్తయ్యాకే ఈ ప్రక్రియ చేపడతారు. ఈ సదుపాయం ద్వారా సుమారు లక్ష ఖాతాలకు చెందిన రూ.5 కోట్ల వరకు ప్రయోజనం చేకూరుతుందని అంచనా.

ప్రత్తిపాడులో హోరెత్తిన కూటమి ఎన్నికల ప్రచారం

అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే సత్యప్రభ రోడ్‌షో



ప్రత్తిపాడు, నవంబర్ 2(మనంన్యూస్): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో కూటమి పార్టీల ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ భారీ రోడ్షో నిర్వహించారు. ఎంపీపీ అభ్యర్థి యాళ్ల మంగాదేవి జగదీష్, జడ్పీటీసీ అభ్యర్థి రొంగల సత్యనారాయణ, ఎంపీటీసీ-1 అభ్యర్థి మోర్త పార్వతి లాజర్కు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు ఈ సందర్భంగా గ్రామంలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే సత్యప్రభ అభ్యర్థులతో కలిసి పర్యటించారు. రోడ్షోకు స్థానికుల నుంచి స్పందన లభించగా, పలుచోట్ల మహిళలు పూలవర్షం కురిపిస్తూ, హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. కార్యకర్తల నినాదాలు, ప్రజల సందడితో ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అభివృద్ధి చేశాం.. చేస్తున్నాం.. చేస్తూనే ఉంటామని పేర్కొంటూ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు, కూటమి నాయకులు యాళ్ల విశ్వేశ్వరరావు, యర్రాబత్తుల గోవిందు నాయుడు, అంబటి బుజ్జి, గోపిశెట్టి శ్రీను, పోలిశెట్టి శ్రీనివాస్, వెలుగుల నాని, శెట్టిబత్తుల వీరబాబు, మదినే దొరబాబు, రావూరి తాతాజీ, గొడె హరీష్, శెట్టిబత్తుల నాని, సూర్నీడి వెంకటేష్, బొబ్బర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

ఇల్లాలు లేని ఇల్లు చీకటి

సూర్యుడు మేల్కొనక ముందేనిద్ర లేస్తుంది
నిరంతర శ్రమతో నిలిచే ఓర్పుల లత
కుటుంబ సౌభాగ్యానికి మూల స్తంభం ఆమె
ప్రతి హృదయములో ఆనందాన్ని నింపుతుంది
తన అలసటను నవ్వు వెనుకదా చేస్తుంది
ఇంటిని నందన వనంగా మారుస్తుంది
వంటగదిలో అమృతాన్ని పంచుతుంది
ఆమె చేతి వంట అమృతాన్ని వడ్డిస్తుంది
ప్రతి ఒక్కరి అవసరాన్ని గుర్తిస్తుంది ఆమె చేతి
స్పర్శతో ఇల్లు ఆలయం అవుతుంది ఆమె
నవ్వుతో సంసారం ధన్యమౌతుంది
సెలవు లేని సేవకురాలు ఆమె
ప్రతిఫలం ఆశించని త్యాగమయి
సెలవులు లేని ఆమె సేవకు
మనము ఏమి ఇవ్వగలం?
అమ్మగా భార్యగా కోడలిగా
అన్ని పాత్రల్లోను అపురూపమైన శక్తి ఆమె
గోడలు ఉంటేనే ఇల్లు కాదు
ఆమె అడుగు పెడితేనే అది గృహమౌతుంది
నాలుగు పలకల సిమెంట్ కట్టడానికి
ఆమె స్పర్శే ప్రాణం పోస్తుంది
ఇల్లంటే కేవలం ఒక నివాసం కాదు
ఇల్లాలు పంచే అనురాగాల
నిలయం ఆమె నవ్వుతోనే ఇల్లు
వెలిగిపోతుంది ఆమె అలక తోనే
ఇల్లు మూగబో తుంది
ఆమె ఊపిరిలోనే ఇల్లు బ్రతుకుతుంది
ఆమె త్యాగం లోనే కుటుంబం నిలుస్తుంది
సంసారమనే నావకు ఆమె చుక్కాని
కష్టాలుఎన్ని ఎదురైనా ఓర్పుతో మోసే ధరణి
ఇల్లు ఒక కోవెలయితే
ఆమె అందులో కొలువైన దేవత
ఇల్లు చూసి ఇల్లాలిని చూడాలి అన్నారు పెద్దలు
ఆమె ఓర్పులోనే ఉన్నాయి సంసారపు గెలుపులు
ఇల్లు ఒక కోవలైతే ఆమె అందులో కొలువైన
దేవత ఇల్లాలు ఆ ఉన్న పల్లె ఇల్లే
ఈ ఇలలో ఒక స్వర్గసీమ

- నేదునూరి కనకయ్య
9440245771

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు,
సాహిత్య వ్యాసాలు
manamlekhalu@ gmail.com
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు
ఈ పేపర్ కోసం
https://www.manamepaper.com/
వెబ్‌సైట్‌లో చూడండి– ఎడిటర్

తొలి పరమవీర చక్ర ... సోమనాథ్ శర్మ





దేశ చరిత్రలో కొన్ని పేర్లు కేవలం వ్యక్తుల పేర్లుగా మిగలవు. అవి ఒక తరం నుంచి మరో తరానికి సాగే ధైర్య సందేశాలుగా మారతాయి. మేజర్ సోమనాథ్ శర్మ అలాంటి పేరు. స్వాతంత్ర్యం వచ్చిన కొద్ది నెలలకే కాశ్మీరు లోయలో, బద్గాంవ్ గ్రామ సమీపంలో, తన కంపెనీ సిబ్బందిని నడిపించి శత్రు దాడిని ఎదుర్కొన్న ఆ యువ అధికారి తన ప్రాణాన్ని అర్పించాడు. అతని త్యాగం వల్ల శ్రీనగర్ విమానాశ్రయం రక్షించబడింది. అక్కడి నుంచి భారత సైన్యానికి అవసరమైన సహాయం చేరింది. ఆ ధైర్యానికి గుర్తుగా అతనికి స్వతంత్ర భారతదేశపు అత్యున్నత యుద్ధ వీరత్వ పురస్కారమైన పరమవీర చక్రం మరణానంతరం లభించింది. అతనే ఆ పురస్కారానికి మొదటి గ్రహీత.

సోమనాథ్ శర్మ 1923 జనవరి 31న హిమాచల్ ప్రదేశ్‌లోని కాంగ్రా జిల్లా దాద్ గ్రామంలో జన్మించారు. ఆయన కుటుంబం సైనిక సంప్రదాయం కలిగినది. తండ్రి మేజర్ జనరల్ అమర్ నాథ్ శర్మ సైన్యంలో ఉన్నత పదవులు నిర్వహించారు. చిన్నతనం నుంచే క్రమశిక్షణ, దేశసేవ భావనలు సహజంగా ఏర్పడ్డాయి. నైనిటాల్‌లోషెర్వుడ్ కళాశాలలో పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత ఆయన సైనిక శిక్షణ వైపు మొగ్గారు. డెహ్రా డూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీలో శిక్షణ పొందారు.

1942 ఫిబ్రవరి 22న ఆయన హైదరాబాద్ రెజిమెంట్‌లోని ఎనిమిదో బెటాలియన్‌లో సెకండ్ లెఫ్టినెంట్‌గా నియమితుల య్యారు. రెండో ప్రపంచ యుద్ధ కాలంలో ఆయన బర్మాలోని అరకాన్ ప్రాంతంలో సేవలందించారు. అక్కడ కఠినమైన యుద్ధ అనుభవం ఆయనకు ధైర్యాన్ని, సైనిక నైపుణ్యాన్ని పెంపొందిం చింది. యుద్ధంలో ఆయన గాయపడి కూడా సేవలు కొనసాగిం చారు. ఆ అనుభవమే తర్వాత కాశ్మీరులో అత్యవసర పరిస్థితిలో ఆయనకు స్థిరత్వాన్ని ఇచ్చింది.

947 ఆగస్టులో దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ ఆనందం ఎక్కువ కాలం నిలవలేదు. అక్టోబర్‌లో జమ్మూ కాశ్మీరుపై దాడులు మొదలయ్యాయి. శ్రీనగర్ విమానాశ్రయం ఆ సమయంలో చాలా కీలకమైన స్థానం. భారత సైన్యానికి అవసర మైన దళాలు, ఆయుధాలు, సామగ్రి అక్కడికి విమానాల ద్వారా చేరాలి. ఆ విమానాశ్రయం పడిపోతే లోయ రక్షణ కష్టమ వుతుంది. అందుకే శ్రీనగర్ చుట్టూ ఉన్న మార్గాలను కాపాడడం అత్యవసరం. మేజర్ సోమనాథ్ శర్మ నాయకత్వంలో కుమావోన్ రెజిమెంట్ డి కంపెనీ బద్గాంవ్ వైపు పంపబడింది.

నవంబర్ 3 తెల్లవారుజామున ఆయన కంపెనీ బద్గాంవ్ చేరుకుంది. గ్రామానికి దక్షిణంగా స్థానాలు ఏర్పాటు చేశారు. ఉదయం గంటలకే పరిస్థితి మారింది. సుమారు ఐదు వందల మంది శత్రు దళాలు మూడు వైపుల నుంచి దాడి చేశాయి. ఆ సమయంలో సోమనాథ్ శర్మ కంపెనీలో సిబ్బంది సంఖ్య చాలా తక్కువ. శత్రువు సంఖ్యాపరంగా చాలా ఎక్కువ. గాయపడిన సైనికులు పెరుగుతున్నారు. అలాంటి పరిస్థితిలో వెనక్కి తగ్గడం సహజంగా అనిపిస్తుంది.. కానీ సోమనాథ్ శర్మ అలా చేయలేదు.

ఆయన తన సిబ్బందిని నిలబెట్టడానికి ఒక్కొక్క స్థానానికి వెళ్లి ధైర్యం చెప్పారు. బహిరంగ ప్రదేశంలో శత్రు కాల్పుల మధ్య నడిచి ప్రతి దళానికి సూచనలు ఇచ్చారు. లైట్ మెషిన్ గన్‌లకు అవసరమైన మ్యాగజైన్‌లను స్వయంగా నింపి సైనికులకు అందించారు. విమానాలకు లక్ష్యాలను సూచించడానికి బట్టల ముక్కలతో గుర్తులు ఏర్పాటు చేశారు. శత్రు కాల్పులు ఎంత తీవ్రంగా ఉన్నా ఆయన తన స్థానాన్ని వదల్లేదు. అది కేవలం సైనిక విధి నిర్వహణ కాదు. ఒక నాయకుడు తన సిబ్బందికి ఇచ్చే నమ్మకం.

ఆ సమయంలో ఆయన బ్రిగేడ్ ప్రధాన కార్యాలయానికి పంపిన సందేశం చరిత్రలో నిలిచిపోయింది. శత్రువు మాకు యాభై గజాల దూరంలో ఉన్నారు. మేము భారీ కాల్పులకు గురవుతున్నాము. నేను ఒక్క అడుగు కూడా వెనక్కి వెళ్లను. చివరి సైనికుడు, చివరి గుళికు వరకు పోరాడతాను అని ఆయన రాశారు. ఈ మాటలు కేవలం యుద్ధ నివేదిక కాదు. అవి ఒక సైనికుని మనసులో ఉన్న నిశ్చయతను చూపిస్తాయి. మరణం దగ్గరగా ఉన్నప్పటికీ వెనక్కి తగ్గకూడదనే నిర్ణయం అంత సులభం కాదు. ఆ నిర్ణయానికి ఆయన తన ప్రాణాన్ని అంకితం చేశారు. కొద్ది సేపటికే ఒక మోర్టార్ గుళిక ఆయన దగ్గర ఉన్న మందుగుండు సామగ్రిపై పడింది. పేలుడు జరిగింది. మేజర్ సోమనాథ్ శర్మ అక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆయన లేనప్పటికీ ఆయన కంపెనీ సిబ్బంది మాత్రం స్థానాన్ని వదల్లేదు. ఆరు గంటల పాటు వారు శత్రు ముందడుగును ఆపి పెట్టారు. ఆ ఆలస్యం వల్ల భారత సైన్యానికి అవసరమైన సమయం దొరి కింది. శ్రీనగర్ వైపు సహాయ దళాలు చేరాయి. విమానాశ్రయం రక్షించబడింది. లోయ రక్షణకు దారి తెరుచుకుంది.

ఈ యుద్ధం యొక్క ప్రాముఖ్యత కేవలం ఒక గ్రామం కోసం జరిగిన పోరాటంగా చెప్పలేం. అది ఒక విమానాశ్రయం కోసం, ఒక నగరం కోసం, ఒక లోయ కోసం జరిగిన పోరాటం. సోమనాథ్ శర్మ తన స్థానాన్ని వదలకపోవడం వల్ల శత్రు వేగం తగ్గింది. ఆ తగ్గిన వేగం వల్ల భారత సైన్యానికి సమయం దొరికింది. యుద్ధంలో కొన్ని గంటల ఆలస్యం కూడా ఫలితాన్ని మార్చేస్తుంది. బద్గాంవ్‌లో జరిగిన ఆ ఆరు గంటల పోరాటం అలాంటి మార్పును తీసుకువచ్చింది. దేశ రక్షణ కోసం అసా ధారణ ధైర్యాన్ని చూపిన సైనికులను గుర్తించడం. భారతదేశంలో పరమవీర చక్రం ఆ స్థానాన్ని నిర్వహిస్తుంది. మేజర్ సోమనాథ్ శర్మ ఆ పురస్కారానికి తొలి గ్రహీత కావడం వల్ల ఆ పురస్కారానికి ఒక ప్రత్యేక ముఖం లభించింది.

సోమనాథ్ శర్మ అమరత్వం కేవలం సైనిక చరిత్ర పుస్తకాల్లో మిగలలేదు. అది దేశవ్యాప్తంగా పాఠశాలల్లో, సైనిక సంస్థల్లో, వీరగాథల్లో కొనసాగుతోంది. పరమవీర చక్ర గ్రహీతల కథలను యువతరానికి తెలియజేయడం దేశభక్తి విలువలను పెంపొందించడంలో ముఖ్యమైన భాగం. ఒక యువకుడు తన వయసులో దేశం కోసం ప్రాణాలు అర్పించడం అనే విషయం ఎప్పుడూ మనసును కదిలిస్తుంది. ఆయన వయసు అప్పుడు ఇరవై నాలుగు సంవత్సరాలు మాత్రమే. అంత చిన్న వయసులో చూపిన స్థిరత్వం, నాయకత్వం ఆశ్చర్యకరం.

వీరత్వం అంటే తన సిబ్బందికి ధైర్యం చెప్పడం, తన ప్రాణానికి ప్రమాదం ఉన్నప్పటికీ బాధ్యతను నిర్వహించడం. సోమనాథ్‌శర్మ చేసిన అద్భుత ప్రయోగం. ఆయన చేసిన పని ఒక కంపెనీని రక్షించడం మాత్రమే కాదు. ఒక ప్రాంతాన్ని రక్షించడం. ఆ రక్షణ వల్ల దేశానికి ఒక భద్రత లభించింది. అందుకే ఆయన పేరు కేవలం సైనిక చరిత్రలో కాదు, జాతీయ జ్ఞాపకంలో కూడా నిలిచిపోయింది.

ఈ రోజు మనం స్వేచ్ఛగా ఉన్నాం, మన పిల్లలు పాఠశాలల్లో చదువుకుంటున్నారు, మన ప్రాంతాల్లో ప్రశాంతత ఉంది - ఇవన్నీ సులభంగా వచ్చినవి కావు. వాటి వెనుక అనేక మంది సైనికుల త్యాగం ఉంది. వారిలో మేజర్ సోమనాథ్ శర్మ ప్రత్యేక స్థానం కలిగి ఉన్నారు. ఆయన చూపిన ధైర్యం కేవలం ఒక యుద్ధానికి సంబంధించినది కాదు. అది ఒక జాతి మనస్సుకు చేరిన సందేశం. బాధ్యత ముందు వ్యక్తిగత భద్రత తర్వాత అని ఆయన చూపించారు. ఆ సూత్రం ఏ కాలంలోనైనా ప్రస్తుతమే.

మేజర్ సోమనాథ్ శర్మ జీవితం మనకు ఒక సందేశం ఇస్తుంది. దేశభక్తి అంటే పెద్ద మాటలు చెప్పడం మాత్రమే కాదు. తన స్థానాన్ని గౌరవంగా నిర్వహించడం, కష్ట సమయంలో పక్కన ఉన్నవారికి ఆధారంగా నిలవడం, బాధ్యతను వదలకపోవడం - ఇవన్నీ దేశభక్తి రూపాలే. ఆయన చేసిన త్యాగం మనకు ఆ సూత్రాన్ని గుర్తు చేస్తుంది. ఒక యువ అధికారి తన చివరి క్షణాల్లో కూడా తన సిబ్బందిని నిలబెట్టడానికి ప్రయత్నించారు. ఆ ప్రయత్నం వల్ల ఒక ప్రాంతం రక్షించబడింది. అదే ఆయన అమరత్వం.

- చిటికెన కిరణ్ కుమార్
9490841284

తెలంగాణ సాహిత్య దిక్సూచి సంగిశెట్టి



తెలంగాణ చరిత్రను తవ్వి తీస్తున్న చరిత్ర కారుల్లో, పరిశోధకుల్లో సంగిశెట్టి శ్రీనివాస్ ప్రసి ద్ధులు. తెలంగాణకు సం బంధించి ఏ విషయమైనా మూలాల్లో నుంచి తీసి తెలుగు సాహిత్య ప్రపం చానికి పరిచయం చేస్తున్న ఏకైక నిత్యసాహితీ కృవలుడు.

తెలంగాణ అస్తిత్వ కేతనానికి నిలువెత్తు నిదర్శనం సంగిశెట్టి శ్రీనివాస్. తెలంగాణ సాహిత్య, చరిత్ర పరిశోధనతో తెలంగాణ సాహిత్యాన్ని వెలికితీస్తున్న సాహిత్య ప్రేమికుడు. ప్రాచీన సాహిత్యమైనా, ఆధునిక సాహిత్యమైనా, అము ద్రిత గ్రంథాలైనా వెలుగులోకి తీసుకొచ్చే వరకు నిద్రపోని సాహితీ దురంధరుడు. పరిశోధనే ప్రధాన ధ్యేయంగా సాహిత్య, చారిత్రక సంపదను వెలికితీసి తెలుగు సాహిత్యానికి అందిస్తున్న గొప్ప సాహిత్య పరిశోధకులు. తెలంగాణలో అనేక గ్రంథాలు విస్మరణకు, విస్మృతికి గురికావడంతో వాటినన్నింటిని వెలుగులోకి తీసుకొచ్చిన పరిశోధకులు. ఉద్యోగరీత్యా గ్రంథాలయాధికారి కావడంతో ఆయన చేతుల్లో అలాంటి గ్రంథాలు సజీవంగా వెలువడ్డాయి. ఆయన పరిశోధనంతా తెలంగాణ చుట్టే తిరిగింది. ఆయన సాహిత్యం తెలంగాణనే. జీవితం తెలంగాణనే. ఒక వ్యక్తిలా కాకుండా ఒక సంస్థలా పనిచేయడం సంగిశెట్టి శ్రీనివాస్‌కే చెందుతుంది. తెలంగాణలో వస్తున్న పత్రికలన్నీ దాదాపు ఆంధ్ర ప్రాంతానికి చెందిన వారివే. మరి తెలంగాణలో పత్రికలు లేవా అనే ప్రశ్నను వేసుకుని తెలంగాణలో వచ్చిన పత్రిక లన్నీ తిరగేసి ఇదిగో మా తెలంగాణ పత్రికలంటూ 'షబ్నవీస్' పేరుతో తెలంగాణ పత్రికా రంగ చరిత్రను వెలుగులోకి తీసుకొచ్చి తెలంగాణ పత్రికా వైభవాన్ని చాటిచెప్పాడు. అలాగే తెలంగాణ తొలితరం కథలు సేకరించి వెయ్యి కథ లను లెక్కగట్టి ' దస్త్రం' పేరుతో వెలువరించాడు. ఇది పరిశోధకుడిగా ఆయన తొలి ప్రస్థానం. 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సందర్భంగా రాసిన అనేక కవితలను, సుంకిరెడ్డి నారాయణ రెడ్డితో కలిసి రెండేండ్లు శ్రమపడి 1969 తెలంగాణ ఉద్యమ కవిత్వాన్ని వెలువరించాడు.

రాజకీయంగానే కాదు సాహిత్య,సాంస్కృతిక, చారిత్రకపరంగా తెలంగాణకు అడుగడుగునా జరుగుతున్న అన్యాయాలను ప్రతిఘటించే కార్య నిర్మాణంలో తలమునకలైపోయాడు. నిరంతర అధ్యయనం, పరిశోధనం ప్రతిఫలంగా అనేక అమూల్య గ్రంథాలు పురుడుపోసుకున్నాయి.

తెలంగాణ హిస్టరీ సొసైటీ తరపున అనేక పుస్తకాలను వెలువరించాడు. 1948 భిన్న దృక్కోణాలూ, ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు విద్రోహ చరిత్ర, 1969 ఉద్యమ చారిత్రక పత్రాలు వెలువ రించాడు. అప్పట్లో ఈ పుస్తకాలు తెలంగాణ లో ఉద్యమ వ్యాప్తికి, వివిధ విషయాలపై అవగాహన కలిగేందుకు తోడ్పడ్డాయి. అలాగే తెలంగాణ తొలితరం కథలు పేరుతో రెండు భాగాలుగా ప్రసిద్ధ సాహిత్య పరిశోధకులు డా. ముదిగంటి సుజాతా రెడ్డితో కలిసి వెలువరించాడు. తన పరిశోధనకు మచ్చుతునకగా అనేక పుస్తకాలను వెలువరించి తెలంగాణ సాహిత్యదీప్తికి ఇతోధి కంగా కృషి చేశాడు. 'తొలి తెలుగు కథకురాలు భండారు అచ్చమాంబ, 1969 తెలంగాణ ఉద్యమ కవిత్వం, కమ్యునిజమా? కోస్తా వాదమా?, ఛీ! కృష్ణ కమిటి, వట్టికోట ఆళ్వారు స్వామి చరిత్ర (ఎన్.వేణుగోపాల్‌తోకలిసి), హైదరా బాద్ సిర్ఫ్ హమారా!, ఆవుల పిచ్చయ్య కథలు, గాయపడ్డ తెలంగాణ, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన దళిత పెయింటర్, తెలంగాణ బిడ్డ కుమారిల



స్వామి, కొండా లక్ష్మణ్ బాపూజీ (మోనోగ్రాఫ్), వట్టికోట ఆళ్వారుస్వామి (మోనోగ్రాఫ్), మాదిరెడ్డి సులోచన కథలు (సంపాదకత్వం కె.విద్యావతితో కలిసి),బొమ్మ హేమాదేవి కథలు (సంపాదకత్వం), సుషుప్తి (మాదిరెడ్డి సులోచన నవల - సంపాద కత్వం), వాసుదేవరావు కథలు (సంపాదకత్వం), తెలంగాణ నవలా చరిత్ర, ఇందుమతి కవిత్వం (సంపాదకత్వం), తొలి తెలుగు దళిత కథా రచ యిత్రి తిడి నాగమ్మ కథలు, రచనలు (సంపాద కత్వం వెల్దండ శ్రీధర్తో కలిసి), బహుళ (తెలంగాణ ప్రత్యేక సాహిత్య సంచిక, సంపాదకత్వం సుంకిరెడ్డి నారాయణరెడ్డి, స్కైబాబాలతో కలిసి), పడుగు పేకలు (చేనేత కథలు) పుస్తకానికి సంపాదకత్వం వహించాడు. ఇంకా ఇమానం విస్మృత దళిత చైతన్యం), ఇంగితం (దళిత సాహిత్య విశ్లేషణ), జర్నలిస్టుగా అంబేద్కర్, సురవరం కవిత్వం, బార్మార్, దళితోద్యమ వేగుచుక్క భాగ్యరెడ్డి వర్మ, ఆదిహిందూ భాగ్యరెడ్డి వర్మ రచనలు- ప్రసంగాలు వంటి పుస్తకాలను వెలువరించాడు. అలాగే 2013 నుంచి వరుసగా తెలంగాణ కథావార్షిక సంచి కలను వెల్దండి శ్రీధర్ తో కలిసి వెలువరిస్తున్నాడు. 2013లో రంది నుంచి ప్రారంభించి వరుసగా తండ్లాట, అలుగు, కూరాడు, దావత్, రివాజు, బుగులు, నెనరు, దురస్తు, బొడుసు వంటి కథా పుస్తకాలను వెలువరించాడు. అంతేకాదు తెలం గాణ తొలి కవయిత్రి కుప్పాంబిక అని తొలి సారిగా తెలుగు సాహిత్య ప్రపంచానికి చాటిచెప్పాడు.

తెలంగాణ మలిదశ ఉద్యమం ఊపందు కుంటున్న తరుణంలో ఎందరెందరో తెలంగాణ జాతి వైతాళికులను వివిధ పత్రికల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చాడు. అలాగే తెలంగాణ టైమ్స్, చర్చ పత్రికలో రెగ్యులర్ కాలమ్ నిర్వ హించి తెలంగాణకు సంబంధించి అనేక సామా జిక, రాజకీయ వరుసగా ఆ రెండు పత్రికల్లో వెలువరించాడు.

తన సాహిత్య పరిశోధన కృషికి గుర్తింపుగా సంగిశెట్టి శ్రీనివాస్‌కు అనేక పురస్కారాలు దక్కాయి. పరిశోధన విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం - 2013, తెలంగాణ ప్రభుత్వం నుండి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారం -2016, భాగ్యరెడ్డి వర్మ స్మారక జీవిత సాఫల్య పురస్కారం-2025 (తెలంగాణ ప్రభుత్వ షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, 2025 మే 22), సవారు (ముస్లిం సాహిత్య వ్యాసాలు) పుస్తకానికి సాహిత్య విమర్శ విభాగంలో తెలంగాణ సారస్వత పరిషత్తు పురస్కారం (2025) వంటి పురస్కారాలు దక్కాయి. ఈ కోవలోనే ప్రతిష్మాత్మక మల్లావఝుల సదాశివుడు స్మారక పురస్కారం- 2026కు సంగిశెట్టి శ్రీనివాస్ ఎంపికయ్యారు. తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో ఈ పురస్కారాన్ని నవంబర్ 3 న అందజేయనున్నారు.

- డా. భీంపల్లి శ్రీకాంత్
9032844017

జీవావరణ నిల్వలతో జీవవైవిధ్య పరిరక్షణ



జీవుల ఉనికి ఉన్న భూమి ఉపరితలం, పైన ఉన్నగాలి, భూమి లోపలి భాగాలు కలిగిన భూభాగ ప్రాంతాన్ని జీవా వరణం లేదా బయోస్పి యర్ అని పిలుస్తాం. నేలపై ఉన్న మట్టి, జలం, గాలి కలిసిన పొర కలిగిన ప్రదేశంలో జీవులు మనుగడ సాగిస్తాయి. సూక్ష్మ జీవుల నుంచి అతి పెద్ద జంతువులు, వృక్షాల వరకు అనేక రకాల జీవరాసులు కలిగిన ప్రదేశమే జీవావరణంగా పేర్కొనబడుతుంది. అతి ముఖ్యమైన వనరులకు జీవావరణం ఆలవాలంగా నిలుస్తున్నది. జీవావరణం ద్వారా ఆహారం, ఔషధాలు, నిర్మాణ వస్తువులు, ఇంధనాలు లభిస్తాయి. ఒక్క ఉప్పు తప్ప మిగిలిన అన్ని రకాల ఆహార పదార్థాలు జీవావరణం నుంచే లభిస్తాయి. పర్యావరణంలో జీవావరణం(బయోస్పియర్)తో పాటు జలావర ణం(హైడ్రోస్పియర్), శిలావరణం(లిథోస్పియర్), వాతావరణం(అట్మాస్ఫియర్) అనబడే నాలుగు విభాగాలు ఉంటాయి. యునెస్కో చొరవతో 2022లో తీసుకున్న నిర్ణయం ప్రకారం ప్రతి ఏట 3 నవంబర్ రోజున ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ జీవావరణ నిల్వల దినం (ఇంటర్నేషనల్ డే ఫర్ బయోస్పి యర్ రిజర్వ్స్) పాటించుట ఆనవాయితీగా మారింది.

స్థానిక ఆర్థిక వ్యవస్థలను అనుసంధానం చేయడం, జీవనోపాధులు, వాతావరణ సానుకూల తలు అను అంశాన్ని తీసుకొని కోల్పోయిన జీవ వైవిధ్యాన్ని పునఃప్రతిష్టాపన చేయడానికి పథక రచన, అమలుకు పూనుకోవడం తక్షణ అవసరం గా భావించాలి. జీవ వైవిధ్యానికి నెలవులుగా జీవావరణ నిల్వలు లేదా బయోస్పియర్ రిజర్వ్స్ సేవలు అందిస్తున్నాయి. పలు రకాల జంతువులు, వృక్షాలకు చిరునామాలుగా జీవావరణ నిల్వలు పని చేస్తున్నాయి. మానవాళికి ఆర్థిక, సామాజిక సుస్థిరాభివృద్ధితో పాటు అరుదైన జీవరాశులను, అంతరించే దశలో ఉన్న జీవులను కాపాడడానికి జీవావరణ నిల్వలు ఉపకరిస్తున్నాయి. బయోస్పి యర్ రిజర్వ్స్‌ద్వారా అన్ని రకాల జీవజాతుల పరిరక్షణ, భూభాగాలను కాపాడడం, మానవుల కదలికలు, జీవవ్యవస్థలు, పర్యవేక్షణ, శిక్షణలు, విద్య లాంటి ప్రయోజనాలు ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా 136 దేశాల్లో 759 జీవా వరణ నిల్వలతో 74.42 లక్షల చదరపు కిమీ విస్తీ ర్ణంలో విస్తరించగా ఆయా ప్రాంతాల్లో 275 మిలి యన్‌ల ప్రజలు నివసిస్తున్నారు. ఇండియాలో 60,000 చదరపు కిమీ విస్తీర్ణంలో 18 బయోస్ఫి యర్ రిజర్వ్స్ ఉన్నాయి. ఈ 18 జీవావరణ నిల్వల్లో 13 మాత్రమే మ్యాన్ అండ్ బయోస్ఫి యర్ ప్రోగ్రామ్ అంతర్జాతీయ గుర్తింపును పొం దాయి. వీటిలో ముఖ్యమైనవి నిలగిరి ప్రాంత రిజర్వ్, గల్ఫ్ ఆఫ్ మున్నార్, సుందర్బన్, నందా దేవి, నొక్రెక్, పచ్మర్హి, సిమిలిపాల్, అతనక్మార్, గ్రేట్ నికోబార్, అగస్త్యమాల, కంచన్ జోంగా, పన్నా అనబడేవి ఉన్నాయి. జీవావరణ నిల్వలతో జీవ వైవిధ్యం/జీవ వ్యవస్థలు కాపాడబడడం, సాంస్కృతిక వారసత్వం కాపాడడం, జీవావరణ నిల్వల్లో కోర్ ఏరియా, బఫర్ జోన్, ట్రాన్సిషన్ ఏరియా అను మూడు భాగాలు ఉన్నాయి.

భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని జీవ వైవిధ్యంతో పాటు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడంలో బిఆర్ల ప్రాధాన్యాన్ని గుర్తించి కున్మింగ్ - మాంట్రియేల్ గ్లోబల్ బిఆర్ ఫ్రేమ్వర్క్ నిర్దేశిత లక్ష్యాల సాధనలో ప్రభుత్వాలు, పౌర సమాజం, ఎన్జిఓలు ముందడుగు వేయాలి. ఈ ప్రాంతాల్లో అక్రమాలకు పాల్పడే వ్యక్తులను కట్టడి చేయడం నిరంతరం జరగాలి. జీవకోటిలో ఓ చిన్న భాగం మానవాళి అని, అన్ని జీవజాతులు ఉంటేనే మానవుడి మనుగడని గమనించి రేపటి ఆరోగ్యకర భవిత కోసం నేటి నుంచే జాగ్రత్త పడదాం, మనల్ని మనమే రక్షించుకుందాం.

డా. బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

జర్నలిస్టులకు ఆదర్శం.. జి ఎస్ వరదాచారి

వయోధిక పాత్రికేయులు, వయోధిక పాత్రికేయ సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు, జి. ఎస్. (గోవర్ధన సుందర) వరదాచారి నిబద్ధత కలిగిన జర్నలిస్టు, ఎందరో గ్రామీణ జర్న లిస్టులకు మార్గ నిర్దేశనం చేశారు. చాలా మంది జర్నలిస్టులకు దిక్కు, దిక్సూచి. వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్, హౌసింగ్ సొసైటీ, ఫిలిం క్రిటిక్స్ అసోసియేషన్‌తో పాటు తెలుగు యూని వర్సిటీలో కూడా తన సేవలను అందించారు. జి.ఎస్. వరదా చారి సీనియర్ తెలుగు భాషా సినీ విమర్శకుడు, పాత్రికే యులు. 1988లో పదవీ విరమణ చేసే వరకు ఆంధ్రభూమి పత్రికకు సహ సంపాదకుడిగా ఉన్నారు.

వరదాచారి 1932, అక్టోబరు 24న నిజామాబాదు జిల్లాలోని ఆర్మూరులో జన్మించారు. నిజాం పాలనలో బాల్య మంతా గడిపిన వరదాచారి, ఉస్మానియా విశ్వవిద్యాలయం లో డిగ్రీ, పి.జి. డిప్లమా ఇన్ జర్నలిజం చదివారు. తరువాత కొంతకాలం 'ది హిందూ' పత్రికలో ఇంటర్న్‌షిప్ చేశారు.

'కృష్ణా పత్రిక'ను తొలిసారిగా చదివిన వరదాచారి ఆ పత్రికకు పాఠకులుగా మారి, 1948లో ఆంధ్ర జనత పత్రికతో తన జర్నలిజం వృత్తిని ప్రారంభించారు. జర్నలిజం డిగ్రీతో ప్రవేశించిన అతికొద్ది మంది జర్నలిస్టులలో వరదా చారి ఒకరు. నాన్ ముల్కీ సంఘటనలు, ఆంధ్రప్రదేశ్ అవత రణ తరువాత జరిగిన చరిత్రకు ప్రత్యక్ష సాక్షిగా ఉన్న వరదాచారి రాసిన సంపాదక లేఖగా పంపిన 'స్వతంత్ర' అనే రచనను పత్రిక వ్యాసం రూపంలో ప్రచురించింది. అదే ఆయన తొలివ్యాసం. ఆంధ్రభూమి, ఈనాడు పత్రికల్లో జర్నలిస్టుగా పని చేశారు. తెలుగు భాషోద్యమ సమాఖ్య ఉపాధ్యక్షుడిగా ప్రభుత్వంలో తెలుగు భాష వినియోగం కోసం పోరాడారు. తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజం విద్యార్థు లకు పాఠాలు బోధించారు. పాత్రికేయ రంగంలో తెలుగు విశ్వ విద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు.

పత్రకార్ శిరోమణి బిరుదు (మొట్ట మొదటి హిందీ పత్రిక ఉదంత మార్తాండ్ 150వ వార్షికోత్సవం సందర్భంగా 1976, నవంబరు 26న కోల్కతాలో జరిగిన సర్వ భాష పత్రకార్ సమ్మేళనంలో), దాసరి గోల్ మెడల్ ఉత్తమ ఫిల్మ్ జర్నలిస్ట్, (1986), పత్రికా రచనాచార్య బిరుదు (అక్టోబర్ 24, 1992న షష్టిపూర్తి కార్యక్రమంలో కిన్నెర సంస్థ), తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజంలో ప్రతిభాపురస్కారం (1999), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉత్తమ జర్నలిస్ట్‌గా విఆర్ నార్ల జీవన సాఫల్య పురస్కారం -2005, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఉగాది పురస్కారం (2006), తెలుగు విశ్వవిద్యాల యంగౌరవపురస్కారం(26 ఫిబ్రవరి 2007) అందుకున్నారు.

1956 జూన్ నుండి - 1961 మార్చి వరకు ఆంధ్ర జనత పత్రికలో అసిస్టెంట్ ఎడిటర్ గా, 1961నుండి 1982 వరకు ఆంధ్రభూమి దినపత్రికలో న్యూస్ ఎడిటర్‌గా విశ్రాం తులు, 1983 నవంబర్ 21నుండి 1988 డిసెంబర్ 26 వరకు ఈనాడు దినపత్రిక ఉప సంపాదకులుగా,1963-64 జర్నలిస్టుల సహకార గృహ నిర్మాణ సంఘం అధ్యక్షుడుగా, 1964-1966 ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూని



యన్ ప్రధాన కార్యదర్శిగా, 1980-1981 అధ్యక్షులుగా, 1980-81 ప్రెస్ క్లబ్ స్థాపక కార్యదర్శిగా, 1975-78 ఎ.పి. సినీగోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, 1977 నుంచి. జర్న లిస్ట్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా, రచన జర్నలిజం కళాశాల నిర్వహణ మండలి సభ్యత్వం కలిగి, 23 డిసెంబర్ 1988 డిసెంబర్ 23 నుండి సుదీర్ఘ కాలం తెలుగు విశ్వ విద్యాలయంలో జర్నలిజంలో విజిటింగ్ ప్రొఫెసర్ గా పని చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ చలనచిత్ర సబ్సిడీ కమిటీ ఉన్నంత కాలం (1976-78) సభ్యత్వం, జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ వారి స్క్రిప్టు కమిటీ సభ్యత్వం, తెలుగు అకాడమీ వారి పరిపాలనా న్యాయ పదకోశం - సలహా సంఘ సభ్యత్వం - 1981 రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన సాంస్కృతిక వ్యవహా రాల రాష్ట్ర సలహా మండలి సభ్యత్వం.. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ సభ్యత్వం - 1999-2001 నంది చలన చిత్రాల అవార్డుల కమిటీ సభ్యత్వం కలిగి ఉన్నారు. ఇలాగేనా రాయ డం, దిద్దుబాటు , నార్ల వెంకటేశ్వరరావు , మన పాత్రికేయ వెలుగులు, జ్ఞాపకాల వరద, నూరేళ్ళ పత్రికా రచన, తెలుగు పత్రికల పుట్టుక తదితర రచనలతో పాటు జర్నలిజం కోర్సు పుస్తకాలు కూడా రాశారు. ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ పి.జి.డిప్లొమా విద్యార్థుల కోసం భారత రాజ్యాంగం- డా. బి.ఆర్. అంబేద్కర్, పాఠ్యాంశం, సార్వత్రిక విశ్వ విద్యాలయం వారికోసం పత్రికా చట్టాలు పాఠ్యాంశం రాశారు. అనేక పుస్తకాలకు సంపాదక మండలి సభ్యులుగా (పత్రికా పదకోశం) ఉన్నారు. రేడియో టీవీలలో అనేక ప్రసంగాలు, చర్చా గోష్ఠులు, తదితర కార్యక్రమాలతో బాటు పొలికేక, ప్రజాతంత్ర, తరుణ, కిరీటి వంటి తెలుగు పత్రికలలో, స్కైలైన్ ఇంగ్లీషు దిన పత్రికలో సినిమా శీర్షిక నిర్వహించారు. ఉస్మా నియా విశ్వవిద్యాలయం, తిరుపతి మహిళా విశ్వ విద్యాల యం, కాకతీయ విశ్వవిద్యాలయం, జర్నలిజం బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యత్వం కలిగి ఉన్నారు.

నిజాన్ని నిర్భయంగా చెప్పటం ఆయన నైజం. తెలుగు దినపత్రికల్లో వస్తున్న భాషా దోషాలను, సంపాదకీయాల్లో దొర్లే గుణదోషాలను ఎత్తి చూపే ఒక శీర్షికను దిద్దుబాటు పేరుతో ఎంవిఆర్ శాస్త్రి సంపాదకత్వంలో నిర్వహించగా, ఆయన నాలుకకు పదును ఎక్కువ కాగా, తమ కలానికీ ఉన్న పదును ఎలాంటిదో చూపారు. 2022 నవంబర్ 3న వరదాచారి ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

వరదాచారికి హర్ష, శ్రీవాత్సవ ఇద్దరు కుమారులు, శుభ, సౌమ్య ఇద్దరు కుమార్తెలు. ధర్మపురి క్షేత్ర వైష్ణవ కుటుం బీకులు సరోజనను వివాహం చేసుకున్న వరదాచారి, తన కుమారునికి మళ్ళీ అదే కుటుంబ సంబంధం అమ్మాయిని కోడలుగా చేసుకోవడం ద్వారా క్షేత్రంతో విడదీయని సంబంధ బాంధవ్యాలు ఏర్పడ్డాయి. అలా సీనియర్ జర్నలిస్ట్ రామచంద్ర మూర్తి ద్వారా వరదాచారిని కలుసుకునే భాగ్యం పురాకృత సుకృతంగా నేను భావిస్తాను.

నవంబర్ 3... వరదాచారి వర్ధంతి

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

టాప్‌వన్ గేర్ మంత్రిగా పొన్నం



రైతు బిడ్డ నుండి రాష్ట్ర మంత్రి వరకు
సొంతగడ్డ రూపు రేఖలు మారుస్తున్న పొన్నం
మంత్రిగా పొన్నం తనదైన ముద్ర

చిగురుమామిడి, నవంబర్ 2 (మనం న్యూస్): అక్షరమే ఆయుధంగా, పోరాటమే ఊపిరిగా ఎదిగి, నేడు రాష్ట్ర మంత్రిగా తెలంగాణలో తనదైన ముద్ర వేస్తున్న నాయకుడు పొన్నం ప్రభాకర్. ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకం. ఉన్నత చదువులతోనే రాజకీయ పునాది వేసుకున్నారు. 1967 మే 8న కరీంనగర్ లో రైతు కుటుంబంలో జన్మించిన పొన్నం, విద్యకే పెద్దపీట వేశారు. ధంగర్ వాడి ప్రభుత్వ పాఠశాలలో ప్రాథమిక విద్య నభ్యసించి కరీంనగర్ ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1987లో బీఏ తర్వాత ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 1996లో ఎంఏ (పొలిటికల్ సైన్స్) మరియు ఎల్ఎల్బీ పూర్తి చేసి న్యాయవాదిగా కూడా సేవలందించారు. 1987లో ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థి సంఘం అధ్యక్షుడిగా గెలుపుతో మొదలైన ఆయన ప్రస్థానం, ఎన్ఎస్యూఐ జిల్లా, రాష్ట్ర అధ్యక్షుడు, ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్, 2009లో కరీంనగర్ ఎంపీగా ఘన విజయం వరకు సాగింది. తెలంగాణ ఉద్యమంలో పార్లమెంట్ లో గళమెత్తిన నాయకుడిగా, 2023లో హుస్నాబాద్ నుండి 19,344 ఓట్ల మెజారిటీతో గెలిచి మంత్రి అయ్యారు.

హుస్నాబాద్ అంటే పొన్నం

మంత్రి అయ్యాక సొంత నియోజకవర్గం హుస్నాబాద్ పై పొన్నం ప్రభాకర్ ప్రత్యేక దృష్టి పెట్టారు. రెండేళ్లలోనే మండల రూపురేఖలు మార్చేశారు. . ఇళ్లు, రోడ్లు, నీరు: గత పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్రూం ఇల్లు రాని హుస్నాబాద్ లో, ఈ ఏడాది ఇందిరమ్మ ఇళ్లు 3,500 మంజూరు. రెండో విడతకు కూడా సన్నాహాలు. గ్రామాల అనుసంధానం కోసం రూ. 50 కోట్లతో 30 పనులు - 13 గ్రామ పంచాయతీ రోడ్లు, 17 బ్రిడ్జిలు మంజూరు. దశాబ్దాల కల గౌరవెల్లి ప్రాజెక్టు కోసం ప్రభుత్వం రూ. 250 కోట్లు మంజూరు చేయించి, కాలువ పనులను వేగవంతం చేశారు. హుస్నాబాద్ ను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు.

విద్యకే పెద్దపీట

శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ను హుస్నాబాద్ కు తీసుకువచ్చారు. ఉమ్మాపూర్ లో రూ. 14.56 కోట్లతో బాలురు, బాలికల హాస్టల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తంగళ్లపల్లి (కోహెడ మండలం)లో రూ. 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ - 30 ఎకరాల్లో రాష్ట్రంలోనే మోడల్ స్కూల్ గా నిర్మాణం జరుగుతోంది. చిగురుమామిడిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్, కబడ్డీ అకాడమీ ఏర్పాటుకు ప్రణాళిక.

వసతులకల్పనలో మేటి...

250 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం హుస్నాబాద్ పట్టణంలో శరవేగంగా జరుగుతోంది. హుస్నాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 20 కోట్లు, ఆధునిక డ్రైవింగ్ ట్రాక్ తో ఆర్టీఏ కార్యాలయానికి రూ. 8 కోట్లు, ఇందిరా మహిళా శక్తి బజార్ కు రూ. 6 కోట్లు మంజూరు చేయించారు. కొత్తపల్లి-హుస్నాబాద్, హుస్నాబాద్-అక్కన్నపేట ఫోర్ లేన్ రోడ్లు, పట్టణంలో అర్బన్ పార్క్, వాకింగ్ ట్రాక్ పనులు.

ఆధ్యాత్మికం శోభతం...

హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు - పెద్దమ్మ ఆలయం: హుస్నాబాద్ పట్టణానికి తలమానికమైన ఎల్లమ్మ చెరువు కట్టను మంత్రి పొన్నం ఆధునికంగా గ్లాస్ మోడల్ కట్టగా మారుస్తున్నారు. చెరువు చుట్టూ గ్లాస్ రెయిలింగ్, ఆకర్షణీయ లైటింగ్, వాకింగ్ ట్రాక్, పార్కు, బోటింగ్ సౌకర్యంతో పర్యాటక హబ్ గా తీర్చిదిద్దుతున్నారు.

చెరువు సుందరీకరణతో పాటు ఎల్లమ్మ చెరువు పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. పొట్లపల్లి శివాలయాన్ని పునరుద్ధరించి భక్తులకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తున్నారు.ప్రసిద్ధ కొత్తకొండల వీరభద్ర స్వామి ఆలయానికి రోడ్డు సౌకర్యం, ఘాట్ రోడ్డు, భక్తుల వసతి సముదాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారు. ఒకవైపు ఉన్నత చదువులతో ఆదర్శంగా నిలుస్తూనే, మరోవైపు హుస్నాబాద్ ను విద్య, వైద్య, సాగునీటి, ఆధ్యాత్మిక పర్యాటక హబ్ గా మారుస్తున్న పొన్నం ప్రభాకర్ కృషిని నియోజకవర్గ ప్రజలు ప్రశంసిస్తున్నారు.

హుస్నాబాద్ నుండి శబరిమలైకి
ప్రత్యేక ఆర్టీసీ బస్సు



చిగురుమామిడి, నవంబర్ 2 (మనం న్యూస్): శబరిమలై వెళ్లే అయ్యప్ప భక్తులకు హుస్నాబాద్ తెలంగాణ ఆర్టీసీ డిపో శుభవార్త చెప్పింది. మండల పూజకు అలాగే మకర జ్యోతి సందర్భంగా హుస్నాబాద్ డిపో నుండి శబరిమలైకి ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు డిపో మేనేజర్ వెంకన్న వెల్లడించారు. 7 రోజుల యాత్రకు ఒక్కరికి కేవలం రూ. 6,500/- మాత్రమే. హుస్నాబాద్ నుండి శబరిమలై వెళ్లి తిరిగి వచ్చే వరకు అన్ని సౌకర్యాలతో కూడిన ప్రయాణం ఇది.

భక్తులకు ప్రత్యేక రాయితీలు:

ఈ ప్రత్యేక బస్సులో 35 సీట్లకు పేమెంట్ చేస్తే గురుస్వామికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నారు. అంతేకాకుండా 10 సంవత్సరాల లోపు ఉన్న ఇద్దరు మణికంఠ కన్నె స్వాములకు ఉచితంగాతీసుకెళ్లే అవకాశం ఉంది. భక్తుల సౌకర్యార్థం ఇద్దరు వంట వారికి మరియు ఒక అటెండర్ కి కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అయ్యప్ప భక్తులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు. ముందస్తు బుకింగ్ కోసం వెంటనే సంప్రదించాలని సూచించారు. మరిన్ని వివరాలకు డీఎం 9959225930, సారయ్య (ట్రాఫిక్ ఎస్ఐ) - 9704833971, సురేష్ - 9951990992లను సంప్రదించాలని కోరారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం



- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
- బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం

జగిత్యాల నవంబర్ 2(మనం న్యూస్): ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

నిర్ణీత గడువులోగా సమస్యలు పరిష్కరించాలి



- కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల, నవంబర్ 2 (మనం ప్రతినిధి): ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ప్రజల నుంచి 165 దరఖాస్తులు స్వీకరించారు. వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓ కార్యాలయాల్లో ఆరు చొప్పున దరఖాస్తులు రాగా, మండలాల పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయాల్లో మొత్తం 37 దరఖాస్తులు స్వీకరించారు. అన్ని దరఖాస్తులను ఆన్లైన్లో నమోదు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్డీఓ, ఎంపీడీఓ కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణిని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మమ్మల్నీ ఆదుకోండి



భర్తను కోల్పోయిన యువతి
ఇద్దరు చిన్నారులతో దిక్కుతోచని స్థితి!.
కుటుంబ పోషణకు ప్రభుత్వమే అండగా నిలవాలి
భార్యకు ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలి
ఇద్దరు ఆడపిల్లల భవిష్యత్తుకు
ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్‌కు విన్నపం
ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు
వినతిపత్రం అందజేసిన బాధితురాలు

సిరిసిల్ల, నవంబర్ 2 (మనం ప్రతినిధి): రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం.. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న భర్త అకాల మరణంతో ఆ కుటుంబం ఒక్కసారిగా చిన్నాభిన్నమైంది. ఇద్దరు చిన్నారులను చదివించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఇప్పుడు తల్లిపై పడింది. భర్తను కోల్పోయి, ఇద్దరు ఆడపిల్లలతో జీవన పోరాటం సాగిస్తున్న బాధితురాలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తోంది. రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన ఆంగోత్ స్వాతి (30) భర్త తిరుపతి ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే అక్టోబర్ 14, 2026న ట్రాక్టర్ ప్రమాదంలో తిరుపతి మృతి చెందడంతో భార్య, ఇద్దరు కుమార్తెలు అనాథలుగా మిగిలిన పరిస్థితి ఏర్పడింది. వీరికి ఏడేళ్ల కీర్తి, నాలుగేళ్ల కీర్తన అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మరోవైపు తిరుపతి తల్లి కమల కూడా ఒంటరి మహిళ కావడంతో కుటుంబానికి అండగా నిలిచే వారు లేకుండా పోయారు. భర్త మరణంతో కుటుంబ పోషణ భారమంతా తనపైనే పడిందని, ఇద్దరు కుమార్తెలకు మంచి విద్యాభ్యాసం అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలంటే ప్రభుత్వ సహకారం ఎంతో అవసరమని స్వాతి ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్కు స్వాతి వినతిపత్రం అందజేశారు. తన కుటుంబ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, కుటుంబ పోషణ నిమిత్తం తనకు ఏదైనా ఔట్సోర్సింగ్ ఉద్యోగం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. తన ఇద్దరు కుమార్తెల చదువులకు అవసరమైన సహాయం అందించి, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలని కోరారు.

దాతలు, ప్రభుత్వం స్పందించాలి

భర్తను కోల్పోయి ఇద్దరు చిన్నారులతో జీవన పోరాటం చేస్తున్న స్వాతి కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే అండగా నిలవాల్సిన అవసరం ఉంది. అర్హతలను పరిశీలించి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడంతో పాటు, ఉపాధి కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే మానవత్వంతో స్పందించే దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి చిన్నారుల విద్యాభ్యాసానికి చేయూత అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారకుండా ప్రభుత్వం, అధికారులు, దాతలు స్పందించి ఆ కుటుంబానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల నవంబర్ 2(మనం న్యూస్): శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (నవంబర్ 1వ తేది నుండి 30 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్ధొగా డి.జే వినియోగించారాదని తెలిపారు. శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు.కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.


చేసిన సేవలే ఎల్లప్పుడు గుర్తుండిపోతాయి

బాధిత హోంగార్డు కుటుంబాలకు అండగా పోలీస్ శాఖ: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



జగిత్యాల, నవంబర్ 2(మనం ప్రతినిధి): పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డుల కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం అందించే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జగిత్యాల జిల్లాలో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డులు సుబ్బరాజు, శంకరయ్య కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా మంజూరైంది.ఈ సందర్భంగా ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవ తీసుకున్న పోలీస్ శాఖకు హోంగార్డుల కుటుంబ సభ్యులు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ఉండగా లేదా ఇతర కారణాలతో మరణించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డుల కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పోలీస్ కుటుంబాల్లో ఎవరికైనా ఆపద వచ్చినప్పుడు వారికి అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తామని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సంక్షేమ పథకాలు, ఆర్థిక ప్రయోజనాలు సకాలంలో అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరి కుటుంబ సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ, మరణించిన హోంగార్డుల కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల, నవంబర్ 2(మనం ప్రతినిధి): ప్రజావాణి ద్వారా ప్రజల నుండి అందుతున్న ఫిర్యాదులు, వినతులపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల నుండి ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమానికి వస్తున్నారని తెలిపారు. ప్రజల నుండి అందుతున్న ప్రతి ఫిర్యాదును అధికారులు బాధ్యతాయుతంగా తీసుకొని, సంబంధిత సమస్యపై సమగ్ర విచారణ జరిపి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన అర్జీలను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 75 ఫిర్యాదులు, వినతులు అందాయని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి తగిన చర్యలు తీసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి దరఖాస్తును అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడంతో పాటు దరఖాస్తుదారులకు తగిన సమాచారం అందించాలని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎన్. ప్రసూనాంబ, డిఆర్ఓ కె. వై ప్రసాద్, ఆర్డీవో లు మధు సూదన్, జీవాకర్ రెడ్డి, నరసింహ రావు, జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్ మల్టీ పర్పస్ వర్కర్ల అభ్యర్థులకు 6న రాత పరీక్ష



- కలెక్టర్ బి సత్యప్రసాద్

జగిత్యాల నవంబర్ 2(మనం ప్రతినిధి): ఆయుష్ విభాగంలో మల్టీ పర్పస్ వర్కర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 6న రాత పరీక్ష నిర్వహించ నున్నట్లు జగిత్యాల కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. ఈ నెల 27 వరకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థార్జిలకు నవంబర్ 6న 11 గం.లకు జగిత్యాల కలెక్టరేట్ సముదాయంతో గల మీటింగ్ హాల్ (సమావేశ మందిరం రూం నెం. 38) లో రాత పరీక్ష ఉంటుంది. అభ్యర్థులు నిర్ణీత సమయానికి 15నిమిషాల ముందుగా హాజరు కావాలని సూచించారు.

చిగురుమామిడిని కరువు మండలంగా ప్రకటించండి

తహసీల్దార్ కార్యాలయం ముందు బీఆర్ఎస్ ఆందోళన
బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి డిమాండ్



చిగురుమామిడి, నవంబర్ 2 (మనం న్యూస్): దశాబ్దాల కాలంగా కరువుతో అల్లాడుతున్న చిగురుమామిడి మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న చిగురుమామిడి మండలంలో ఇంతటి తీవ్రమైన కరువు పరిస్థితులు ఉన్నా, ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. దశాబ్దాలుగా మెట్ట ప్రాంతంగా ఉన్న ఈ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రైతులకు న్యాయం చేయలేని పక్షంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తన పదవికి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే ఈర్ష్యతో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని నాయకులు ఆరోపించారు. ఒకవైపు ప్రాజెక్టులను గాలికొదిలేసి, మరోవైపు వరి వేయవద్దంటూ రైతులను భయభ్రాంతులకు గురి చేయడం దుర్మార్గమన్నారు. ప్రస్తుతం మండలంలో నెలకొన్న పరిస్థితులు ప్రకతి ఇచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనం వల్ల తెచ్చిన కరువు అని వారు స్పష్టం చేశారు. చిగురుమామిడి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలని, మండలానికి కరువు సహాయం కింద పెద్ద ఎత్తున ప్రత్యేక నిధులు మంజూరు చేసి, వెంటనే విడుదల చేయాలన్నారు. 420 అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుంటే వెంటనే దిగిపోవాలన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు, మండల ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధతం చేస్తామని వారు హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కనకయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, సర్పంచ్ బోయిని రమేష్, మాజీ మండల అధ్యక్షుడు రామోజు కష్ణమాచారి, మాజీ సర్పంచ్ లు సన్నీల్ల వెంకటేష్, బెజ్జంకి లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మిట్టపల్లి మల్లేశం, కత్తుల రమేష్ యాదవ్, పెసరి రాజేశం, హనుమండ్ల సత్యనారాయణ, బుర్ర తిరుపతి గౌడ్, ఎస్ కే సిరాజ్, ఉప సర్పంచ్ లు మేడబోయిన రాజు, కాసర్ల హరీష్, కాశబోయిన రాజు యాదవ్, శ్యామకూర సంపత్ రెడ్డి, నాగేల్లి రాజిరెడ్డి, చెప్యాల నారాయణరెడ్డి, తాటికొండ సందీప్ రెడ్డి, కత్తుల ప్రశాంత్, అంజిరెడ్డి, సిద్దెంకి రాయమల్లు, తోట శ్రీనివాస్, చెరుకు సంజీవ్, కిష్టారెడ్డి, వార్డ్ సభ్యుడు లక్ష్మయ్య, పరిపాటి రవీందర్ రెడ్డి, బండారి మల్లేశం, పాండవుల సంపత్, మ్యాదరవేణి ప్రవీణ్ యాదవ్, బిళ్ళ చంద్రరెడ్డి, మహంకాళి కొమురయ్య, కాలువల సంపత్ రెడ్డి, మల్లికార్జున్, షరీఫ్, చెరుకు హరీష్, సతీష్, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

సంగారెడ్డి జిల్లా ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌ను తనిఖీ చేసిన ఐజి

- ఆర్ఐ స్టోర్, మోటార్ వెహికల్, డాగ్ స్క్వాడ్, బీడీ టీమ్ విభాగాల పనితీరు, నిర్వహణపై సమీక్ష
- ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ నిర్వహణ, అధికారులు, సిబ్బంది పనితీరు ప్రశంసనీయం
- ఐజీ షానవాజ్ ఖాసిం



సంగారెడ్డి నవంబర్ 2 మనం న్యూస్ ప్రతినిధి : వార్షిక తనిఖీల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయాన్ని సందర్శించిన మల్టీ జోన్-ఐఐ ఐజీ షానవాజ్ ఖాసిం, ఐపీఎస్. కి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ., అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి, జిల్లా ఎస్పీతో కలిసి ఏఆర్ హెడ్‌క్వార్టర్స్ ఆవరణలో మొక్కలు నాటారు. ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌ని ఆర్ఐ స్టోర్, మోటార్ వెహికల్ సెక్షన్, డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ (బీడీ) టీమ్ విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాటి నిర్వహణ, పనితీరు, సిబ్బంది విధుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధి నిర్వహణ సమయంలో బాడీ ప్రొటెక్టర్లు, లాఠీలు, హెల్మెట్లు తప్పనిసరిగా ఉపయోగించాలని సూచించారు. ఆర్ఐ స్టోర్లోని ప్రతి వస్తువు వినియోగానికి సిద్ధంగా, మంచి స్థితిలో ఉండాలని, సంబంధిత అధికారులు వాటి నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదేశించారు. మోటార్ వెహికల్ సెక్షన్ను తనిఖీ చేస్తూ ప్రతి పోలీసు వాహనం మంచి కండిషన్లో ఉండేలా ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించాలని, వాహనాలు నిరుపయోగంగా ఉండకుండా చూడాలని సూచించారు. వాహనాల పరిస్థితిని క్రమం తప్పకుండా తనిఖీ చేసి, వాహనాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఇన్చార్జ్ సిబ్బందికి రివార్డులు అందించాలని అధికారులకు సూచించారు. డాగ్ స్క్వాడ్ను పరిశీలిస్తూ జాగిలాల ఆరోగ్యం, ఆహారం, సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వాటికి క్రమం తప్పకుండా పరేడ్, డ్రిల్ నిర్వహిస్తూ, వివిధ రకాలను కేసుల ఛేదనలో కీలకంగా వ్యవహరించాలని అన్నారు. డాగ్ హ్యాండ్లర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, జాగిలాల సర్వీస్ బుక్స్, ఆరోగ్య వివరాలు, రోజువారీ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఆర్ఐ స్టోర్ తనిఖీ చేస్తూ. పోలీసు సిబ్బందికి అందించాల్సిన రెయిన్కోట్లు, వూలెన్ జాకెట్లు తదితర అవసరమైన సామగ్రిని సకాలంలో అందేలా చూడాలని, వర్షాకాలంలో వరదలు, చెరువులు, కుంటల వద్ద జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన భద్రత కిట్లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. అనంతరం పోలీసు సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని, తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఏఆర్ హెడ్క్వార్టర్స్ నిర్వహణ, రికార్డుల నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయని ప్రశంసించారు. విధి నిర్వహణలో మంచి పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించి రివార్డులు ప్రకటించారు. అనంతరం డీఎస్పీలతో నిర్వహించిన సమీక్షలో ఐజీ మాట్లాడుతూ ఆస్తి సంబంధిత నేరాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, తరచూ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ., అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై నిఘా పెంచి, అనుమానాస్పద వాహనాలను తనిఖీ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరాల నివారణకు ముందస్తు సమాచార సేకరణ, పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ తనిఖీలలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డిటీసీ అదనపు ఎస్పీ శ్రీనివాస్ రావు, డీఎస్పీలు సత్యయ్య గౌడ్, ప్రభాకర్, వెంకట్ రెడ్డి, సైదా నాయక్, సురేందర్ రెడ్డి, ఏఆర్ డీఎస్పీ నరేందర్, ఆర్ఐలు సురేష్ నాయక్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, శ్రీనివాస రావు, ఇన్స్పెక్టర్లు రమేష్, సదా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై రక్షణ చర్యలు కరువు

ప్రమాదాలకు నిలయంగా రహదారి మూలమలుపు..!

ప్రమాదాలు జరిగితేనే అధికారులు స్పందిస్తారా..?



రామడుగు, నవంబర్ 2 (మనం న్యూస్): రామడుగు మండలం వెదిరే ఎక్స్ రోడ్డు మహాలక్ష్మి వైన్స్ వద్ద నుండి గోపాలరావుపేట, పెగడపల్లి వైపు వెళ్లే వాహనాల రాకపోకలతో నిత్యం రద్దీగా ఉండే రహదారి మూలమలుపు వద్ద కనీస రక్షణ చర్యలు చేపట్టకపోవడం ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతోంది. మూలమలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డులు, హెచ్చరిక సంకేతాలు, రక్షణ కంచెలు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారుతోంది.

మూలమలుపు వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించే చర్యలు లేకపోవడం, ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ఇదే మార్గంలో ప్రయాణించే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి నెలకొంది.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, రక్షణ కంచెలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కాకుండా, ముందస్తు చర్యలతో ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు. దీనిపై మన అధికారులు ఏ మేరకు స్పందిస్తారో వేచి చూద్దాం..!

ప్రభుత్వ విద్యాలయాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



- అదనపు తరగతి గదులు, టాయిలెట్ల నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల, నవంబర్ 02 (మనం ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్తో కలిసి విద్యాశాఖ, సంక్షేమ శాఖలు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హాజరు, మెనూ ప్రకారం భోజనం, మౌలిక వసతులు, అదనపు తరగతి గదులు, టాయిలెట్ల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. జిల్లాలోని కేజీబీవీల్లో 19 అదనపు తరగతి గదుల నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. పెండింగ్ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని విద్యాలయాల్లో నాణ్యమైన భోజనం, ఫ్యాన్లు, లైట్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తోషిబా పరిశ్రమ రూ.12 కోట్ల సీఎస్ఆర్ నిధులతో పారిశుధ్య వాహనాలు



- 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్ల కొనుగోలు
- మైత్రి మైదానంలో తొలి విడత వాహనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎంఆర్, తోషిబా హెచ్ఆర్ డైరెక్టర్ మారు మోటో

పటాన్చెరు, నవంబర్ 2 (మనం న్యూస్): సైబరాబాద్ మున్సిపల్ పరిధిలోని పటాన్చెరు, అమీన్పూర్ సర్కిళ్లలో పెరుగుతున్న జనాభా, విస్తరిస్తున్న కాలనీలకు అనుగుణంగా పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు తోషిబా పరిశ్రమ రూ.12 కోట్ల సీఎస్ఆర్ నిధులను అందించింది. ఈ నిధులతో 10 స్వీపింగ్ మిషన్లు, 10 టిప్పర్లను కొనుగోలు చేశారు. సోమవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్), తోషిబా పరిశ్రమ హెచ్ఆర్ డైరెక్టర్ మారు మోటో కలిసి తొలి విడతలో అందుబాటులోకి తీసుకొచ్చిన ఐదు టిప్పర్లు, ఐదు స్వీపింగ్ మిషన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. తోషిబా పరిశ్రమ అందించిన రూ.12 కోట్ల సీఎస్ఆర్ నిధులతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పారిశుధ్య వాహనాలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. తొలి విడతలో అమీన్పూర్ సర్కిల్కు మూడు స్వీపింగ్ మిషన్లు, మూడు టిప్పర్లు, పటాన్చెరు సర్కిల్కు రెండు స్వీపింగ్ మిషన్లు, రెండు టిప్పర్లను కేటాయించినట్లు వెల్లడించారు.

అదేవిధంగా బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి ఇస్నాపూర్ చౌరస్తా వరకు జాతీయ రహదారిని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేకంగా మరో స్వీపింగ్ మిషన్ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పారిశుధ్య వాహనాల కొనుగోలుకు రూ.12 కోట్ల సీఎస్ఆర్ నిధులు అందించిన తోషిబా పరిశ్రమ యాజమాన్యానికి నియోజకవర్గ ప్రజల తరపున ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ నియోజకవర్గ అభివృద్ధికి పరిశ్రమ యాజమాన్యం సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్, పటాన్చెరు సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కావ్య, అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లలిత శ్రావణి, తోషిబా పరిశ్రమ జనరల్ మేనేజర్ రామకృష్ణ, సీనియర్ మేనేజర్ రాజా, మాజీ కార్పొరేటర్లు అంజయ్య, మెట్టు కుమార్ యాదవ్, సింధు ఆదర్శ్ రెడ్డి, అమీన్పూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మాజీ డీసీ ప్రదీప్ కుమార్, బల్దియా అధికారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యం విక్రయించాలి



- అధిక ధరలకు విక్రయిస్తే చట్టప్రకారం చర్యలు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట నవంబర్ 02 (మనం ప్రతినిధి) జిల్లాలో బియ్యం విక్రయాలు ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే జరగాలని, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మించి బియ్యం విక్రయించే వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సూర్యాపేట, హుజూర్నగర్, కోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మరియు సూర్యాపేట జిల్లా హోల్సేల్ రైస్ డీలర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో బియ్యం ధరలను నియంత్రిస్తూ వినియోగదారులకు సరసమైన ధరలకు బియ్యం అందుబాటులో ఉండేలా రైస్ మిల్లర్లు, హోల్సేల్ డీలర్లు సహకరించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరల కంటే అధిక ధరలకు బియ్యం విక్రయించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యాపారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, ప్రభుత్వం నిర్దేశించిన బియ్యం ధరల పట్టికను అన్ని బియ్యం విక్రయ కేంద్రాలలో ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలని ఆదేశించారు. ధరల విషయంలో పారదర్శకత పాటిస్తూ, వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించే ందుకు వ్యాపారులు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్లు, హోల్సేల్ రైస్ డీలర్లు ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారమే బియ్యం విక్రయిస్తామని, ప్రభుత్వం నిర్దేశించిన ధరల పట్టికను తమ దుకాణాలలో తప్పనిసరిగా ప్రదర్శిస్తామని జిల్లా కలెక్టర్కు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ బి. హరి సింగ్, డీఎస్ఓ మోహన్ బాబు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లైస్ శ్రీధర్ రెడ్డి, సిబ్బంది, జిల్లాలోని రైస్ మిల్లర్లు, హోల్సేల్ రైస్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి

- వంటేరు ప్రతాపరెడ్డి



గజ్వేల్, నవంబర్ 2 మనం న్యూస్: గజ్వేల్ నియోజకవర్గాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి అని, వరి, పత్తి పంటలకు ప్రతి ఎకరానికి 30 వేల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వంటేరు ప్రతాప్ రెడ్డి డిమాండ్ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటుంటే ప్రభుత్వం చూసి చూడనట్టు వ్యవహరిస్తుందని ఇలానే పరిస్థితి కొనసాగితే వేలాది మంది రైతులతో కలిసి రాజీవ్ రహదారిని దిగ్బంధిస్తాం అని అలాగే ఆర్డీవో కలెక్టర్ కార్యాలయాలను ముట్టడిస్తాం అని హెచ్చరించారు. ఎల్ నీ నో తెచ్చిన కరువు కాదు రేవంత్ రెడ్డి తీసుకు వచ్చిన కరువు అని రైతులకు కరెంటు ఇవ్వక, మల్లన్న సాగర్ కొండపోచమ్మ సాగర్ నుండి సాగునీరు ఇవ్వక రైతుల జీవితాలతో రేవంత్ రెడ్డి చెలగాటమాడుతున్నారన్నారు . రాజవల్లు దరఖాస్తు ఇచ్చిన అనంతరం ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గతంలోని కెసిఆర్ ప్రభుత్వం లో మండుటెండల్లో, ఎండాకాలంలో మల్లన్న సాగర్ నుండి కొండపోచమ్మ సాగర్ నుండి సాగునీరును హల్దీ వాగు, కూడావెళ్లి వాగు, సంగారెడ్డి కెనాల్, రామాయంపేట, కెనాల్ జగదేపూర్ కెనాల్ లలో గోదావరి జలాలను విడుదల చేసి చెక్ డ్యామ్లను చెరువులను కుంటలను నిజాంసాగర్, మిడ్ మానేర్ వరకు నింపుకొని ఎండాకాలంలో రైతాంగానికి సాగునీరు అందించిన ఘనత కేసీఆర్ ది అన్నారు. నేడు రేవంత్ రెడ్డి రైతాంగానిపై కక్ష కట్టి కాళేశ్వరం, గోదావరి నదిలో వందల టిఎంసిల నీరు వృధాగా పోయిన వృధాగా పోతున్న నీళ్లను ఎత్తిపోయకుండా ప్రాజెక్టులను ఎండబెట్టి, రైతుల పొలాలను ఎండబెట్టి, రైతుల నోట్లో మట్టి కొట్టి, పచ్చగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని ఎడారిగా కరువు ప్రాంతం గా మార్చి రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్నది రేవంత్ రెడ్డి అని మండిపడ్డారు. ఎలినినో ప్రభావంతో, లోటు వర్షపాతంతో, వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు ఎండిపోయిన నేపథ్యంలో గజ్వేల్ నియోజకవర్గంలోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, రూరల్ మండల్, జగదేపూర్, కుకునూరు పల్లి మరియు కొండపాక మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, రైతులకు భారీగా పంట నష్టపరిహారం అందించాలని గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. సరైన వర్షాలు కురవక తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు సాగు చేసిన పంటలు నీరు లేక ఎండిపోయి, రైతులకు తీవ్రమైన పెట్టుబడి నష్టాలను, కన్నీటిని మిగిల్చాయనిఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ప్రైవేట్ వ్యక్తుల నుండి అప్పులు చేసి పంటలకు పెట్టుబడి పెట్టారని, పంటలు పండక పోవడంతో అప్పుగా తీసుకొచ్చి పెట్టిన పెట్టుబడులను చెల్లించాలేని పరిస్థితులలో రైతులు ఉన్నారని తక్షణమే కరువు మండలాలుగా ప్రకటించి ఎకరానికి 30 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో రైతులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు.. దేశానికి అన్నం పెట్టే అన్నదాతను కాపాడుకోవడం మనందరి బాధ్యత అనే భావనతో, ఆలోచించి మానవతా దృక్పథంతో ప్రస్తుత కరువు పరిస్థితుల్లో రైతులను ఆదుకోవాలన్నారు. కరువు మండలాలుగా ప్రకటించేందుకు సంబంధిత ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాలని, క్షేత్రస్థాయిలో పంట నష్టాలను సమగ్రంగా అంచనా వేయించి, నష్టపోయిన రైతులకు పెద్ద మొత్తంలో వరి పంటకు ఎకరానికి 30 వేల చొప్పున నష్టపరిహారం, మరియు పత్తి ఎకరానికి 30 వేల నష్టపరిహారం రైతులకు అందించాలని ప్రభుత్వాన్ని, డిమాండ్ చేశారు. రైతులను కరువు కోరల నుంచి కాపాడి, వారి కుటుంబాలకు భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులున్నారు.

కరాటేలో కోదాడ విద్యార్థుల పతకాల పంట



కోదాడ, నవంబర్ 02(మనం న్యూస్): ఖమ్మం పట్టణంలోని వర్తక సంఘం భవనం నందు 32వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ టోర్నమెంట్ జల్లెల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగినటువంటి ఈ పోటీలలో నేతాజీ కరాటే అకాడమీ కోదాడకు చెందిన కుందూరు రూపక్, గోలి కార్తిక, మామిడి అశ్విక్, గోలి గుణసింహ, అనిపంగు కాంక్ష, కొన్నే ప్రణవ్, మామిడి ధార్మిక విద్యార్థులు కరాటేలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి బంగారు, వెండి పతకాలను గెలుపొందారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి గ్రాండ్ మాస్టర్, ప్రముఖ సినీ నటుడు సుమన్ మాట్లాడుతూ విద్యార్థినిలకు ఆత్మ రక్షణకై కరాటే నేర్చుకుని ఉండాలని, ముఖ్యంగా నేటి మహిళలపై జరుగుతున్న అగత్యాలకు ధీటుగా ఎదుర్కొనేందుకు వారి ఆత్మ రక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుందని సూచించారు.కరాటే ద్వారా శారీరక దృఢత్వం మానసిక స్థితి ఏకాగ్రత పెంపొందించుకొనుటకై కరాటే ఎంతో పడుతుందని తెలిపారు. తదనంతరం ఆయన నేతాజీ కరాటే అకాడమీ (జేకేఏడబ్ల్యూ ఎఫ్) మాస్టర్ కుందూరు సూర్యను మెమెంటుతో సత్కరించి అభినందించారు.

తెలంగాణ రాష్ట్ర పోలీస్ వాలీబాల్ జట్టు కెప్టెన్గా గౌరారం ఎస్ఐ జె. ఆరోగ్యం



వర్గల్ నవంబర్2(మనం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు,గేమ్స్-2026 పోటీల్లో వాలీబాల్ విభాగంలో రాజన్న సిరిసిల్ల జోన్ (జోన్-3) జట్టుకు కెప్టెన్గా గౌరారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ జె. ఆరోగ్యం ఎంపికయ్యారు.

రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోలీస్ క్రీడా పోటీలు ఈ నెలలో హైదరాబాద్లోని పోలీస్ అకాడమీలో జరగనున్నాయి. ఇందులో రాష్ట్రంలోని అన్ని జోన్ల నుండి పోలీస్ అధికారులు, సిబ్బంది వివిధ క్రీడాంశాల్లో తలపడనున్నారు. వాలీబాల్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గౌరారం ఎస్ఐ ఆరోగ్యంను జోన్-3 జట్టు కెప్టెన్గా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఐ ఆరోగ్యం క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొంటూ యువ పోలీస్ అధికారులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. వాలీబాల్ తో పాటు పలు క్రీడల్లో ఆయనకు మంచి పట్టు ఉంది. విధి నిర్వహణలోనే కాకుండా క్రీడల్లోనూ రాణిస్తుండటం గౌరారం పోలీస్ స్టేషన్ కు గర్వకారణంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా గౌరారం ఎస్ఐ ఆరోగ్యంకు వర్గల్ సర్కిల్ పోలీస్ అధికారులు, గౌరారం, వర్గల్ మండల గ్రామాల ప్రజా ప్రతినిధులు, యువకులు అభినందనలు తెలిపారు. పోటీల్లో తన సత్తా చాటి జోన్-3 జట్టును విజయపథంలో నడిపించాలని ఆకాంక్షించారు.

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పోలీసుల కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ



సిద్దిపేట, నవంబర్ 1 (మనం ప్రతినిధి): విధుల్లో ఉండగా రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని పోలీసు కానిస్టేబుల్స్ కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర పోలీసు సంక్షేమ విభాగం నుండి మంజూరైన గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ పరిహారం చెక్కులను సోమవారం సిద్దిపేట సీపీ రష్మి పెరుమాళ్ అందచేశారు. విధుల్లో మరణించిన కానిస్టేబుళ్లు వి. పరంధాములు, పి. వెంకటేశం, మరియు పి. నవీన్ కుమార్ కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 5.10 లక్షల చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులను కమిషనర్ కార్యాలయంలో సీపీ అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అకాల మరణం చెందిన సిబ్బంది కుటుంబాలను ఆదుకోవడంలో పోలీసు సంక్షేమ విభాగం ఎల్లప్పుడూ ముందుంటుంది న్నారు. మరణించిన సిబ్బంది సేవలు వెలకట్టలేనివని వారి కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని, వారికి రావాల్సిన అన్ని రకాల ప్రభుత్వ సంక్షేమ ఫలాలను త్వరితగతిన అందిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓ రమాదేవి , సూపరిండెంట్ అలీషా నిమ్మల, జూనియర్ అసిస్టెంట్ రవి రాజు పాల్గొన్నారు.

రవీంద్ర భారతిలో ఘనంగా 'పాత్ర' వెబ్ సిరీస్ పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్, నవంబర్ 2(మనంన్యూస్): ప్రఖ్యాత సాంస్కృతిక వేదిక రవీంద్ర భారతిలో 'పాత్ర' వెబ్ సిరీస్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత వైభవంగా మరియు ఉత్సాహంగా జరిగింది. ఈ సాంస్కృతిక వేడుకకు 'ట్రూ హెల్పింగ్ హ్యాండ్స్' జాతీయ అధ్యక్షులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఎన్నికైన ఉపాధ్యక్షుడు మారమోని శ్రీశైలం యాదవ్ గారు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

ఈ సందర్భంగా ఆయన స్వయంగా 'పాత్ర' వెబ్ సిరీస్ పోస్టర్ను ఆవిష్కరించి, చిత్ర యూనిట్కు తమ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. చిత్ర వివరాలు: దర్శకత్వం, వై.వి. రాఘవన్ నిర్మాతలు నాగేంద్ర యాదవ్, సి. వెంకటేశ్వర్లు, సుధాకర్ గౌడ్ స్వచ్ఛమైన కళాభావనతో ఈ వెబ్ సిరీస్ను 'బి.ఎన్.ఆర్. క్రియేషన్స్' పతాకంపై తెరకెక్కిస్తున్నారు.

సమాజానికి చక్కటి సందేశం..

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి మారమోని శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ... 'సమాజంలో ప్రతి మనిషి తాను పోషించే పాత్రకు పూర్తి న్యాయం చేయడమే నిజమైన జీవితం. నేటి యువత కేవలం వినోదం కోసమే కాకుండా, సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇచ్చే కళాఖండాలను ప్రోత్సహించాలి. 'పాత్ర' కేవలం ఒక వెబ్ సిరీస్ మాత్రమే కాదు, మన చుట్టూ జరిగే వాస్తవాలను, మానవ సంబంధాల విలువలను ప్రతిబింబించే అద్దం,' అని కొనియాడారు. ఇలాంటి అర్థవంతమైన ప్రయత్నాలు విజయవంతం కావాలని, నటీనటులకు మరియు సాంకేతిక నిపుణులందరికీ మంచి పేరు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చిత్ర బృందం, పలువురు ప్రముఖ కళాకారులు, విశిష్ట అతిథులు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ప్రజావాణి దరఖాస్తులను గడువులోగా పరిష్కరించాలి

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దు

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 2 (మనంప్రతినిధి): సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించిన అర్జీలు, ఫిర్యాదులను స్వీకరించారు. పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిపై తీసుకుంటున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని కలెక్టర్ సూచించారు. ఒక శాఖకు సంబంధించిన సమస్య పరిష్కారానికి ఇతర శాఖల సహకారం అవసరమైనప్పుడు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. పరిష్కరించిన అర్జీల వివరాలను సంబంధిత పోర్టల్లో నమోదు చేయడంతో పాటు, దరఖాస్తుదారులకు పరిష్కార సమాచారం అందించాలని ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై అర్జీలు సమర్పించేటప్పుడు పూర్తి వివరాలతో పాటు సంబంధిత ఆధార పత్రాలను జతచేయాలని కలెక్టర్ సూచించారు.

ప్రజావాణి దరఖాస్తుల్లో ముఖ్యమైనవి..

పాల్వంచ మండలానికి చెందిన వై. నాగలక్ష్మి తనకు గతంలో ఉన్న రేషన్ కార్డును అధికారులు కారణం లేకుండా రద్దు చేశారని కలెక్టర్కు విన్నవించారు. తన భర్త ఎనిమిదేళ్ల క్రితం మృతి చెందారని, కుటుంబ పోషణకు రేషన్ కార్డు ఎంతో అవసరమని, రద్దు చేసిన రేషన్ కార్డును తిరిగి మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును డీసీఎస్ఓకు కలెక్టర్ ఎండార్స్ చేశారు.

అశ్వారావుపేట మండలం నందిపాడు ప్రాంతానికి చెందిన బత్తుల జానకమ్మ తనకు గతంలో అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) కింద రేషన్ అందేదని, ప్రస్తుతం రేషన్ నిలిపివేశారని తెలిపారు. తాను వితంతువునని, సంతానం కూడా లేదని, తిరిగి ఏఏవై రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. ఈ దరఖాస్తును డీసీఎస్ఓకు ఎండార్స్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం సాటివారిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చాతకొండ ఎస్సీ కాలనీకి చెందిన మేక రజని తన భర్త, ఇద్దరు పిల్లలతో కలిసి అద్దె ఇంట్లో నివసిస్తున్నట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన తాము రోజువారీ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నామని, పనులు సరిగా లభించక అద్దె చెల్లించడం, కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిందని అన్నారు . తమకు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరగా, ఈ దరఖాస్తును తహసీల్దార్కు ఎండార్స్ చేశారు.

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని సఫాయి బస్తీకి చెందిన మహమ్మద్ జరీనా బేగం తాను పోలియో బాధితురాలినని, 2023లో ప్రభుత్వం అమలు చేసిన డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పథకంలో కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన లాటరీ ద్వారా తనకు ప్లాట్ నంబర్ 602 కేటాయించినట్లు తెలిపారు. అద్దె భారం కారణంగా మరో ప్రాంతానికి మారిన సమయంలో అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు సరైన సమాచారం అందకపోవడంతో తనకు కేటాయించిన ఇంటిని రద్దు చేశారని వివరించారు. తనకు గతంలో కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఇంటిని తిరిగి మంజూరు చేయాలని కోరగా, ఈ దరఖాస్తును పీడీ హౌసింగ్కు ఎండార్స్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా సర్‌ను పూర్తి చేయాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఏఎస్డీ జాబితా, డిలీషన్ జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించాలి
- ఫారం-6, 7, 8 దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి
- ప్రతి తొలగింపు, మార్పునకు సరైన ఆధారాలతో స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలి
- రికార్డులు, ఆధారాలను పక్కాగా నిర్వహించాలి
- నవంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రచురణకు సిద్ధం కావాలి



ఖమ్మం, నవంబర్ 02(మనం బ్యూరో): తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్-2026) ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఎస్ఐఆర్-2026 ప్రక్రియ పురోగతి, పెండింగ్లో ఉన్న అంశాలు, తుది ఓటర్ల జాబితా ప్రచురణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించారు. ఖమ్మం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ₹రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఏఎస్డీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్) జాబితాలోని ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. గైర్హాజరు, చిరునామా మార్పు, మరణించిన ఓటర్లు, డూప్లికేట్ ఓటర్ల వివరాలను సంబంధిత ఆధారాలతో ధ్రువీకరించాలని, సరైన విచారణ లేకుండా ఏ ఒక్క అర్హుడైన ఓటరు పేరు తొలగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. డిలీషన్ జాబితాలో ఉన్న ప్రతి ఓటరు వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, పేరు తొలగించడానికి గల కారణాలు, అందుకు సంబంధించిన ఆధారాలను తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. ఓటరు నుంచి వచ్చిన అభ్యంతరాలు, వివరణలు, సమర్పించిన పత్రాలను కూడా పరిగణనలోకి తీసుకొని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఫారం-6 ద్వారా కొత్త ఓటరు నమోదుకు వచ్చిన దరఖాస్తులు, ఫారం-7 ద్వారా వచ్చిన అభ్యంతరాలు, ఓటరు పేరు తొలగింపునకు సంబంధించిన అభ్యర్థనలు, ఫారం-8 ద్వారా వచ్చిన చిరునామా మార్పులు, ఓటరు వివరాల సవరణలు తదితర దరఖాస్తుల పరిష్కార స్థితిని నిరంతరం సమీక్షించాలని ఆదేశించారు. ఎలాంటి దరఖాస్తులు పెండింగ్లో లేకుండా నిర్ణీత గడువులోగా విచారణ పూర్తి చేసి తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో పేరు చేర్పులు, తొలగింపులు, మార్పులకు సంబంధించి అధికారులు తీసుకునే ప్రతి నిర్ణయానికి స్పష్టమైన కారణాలు తెలియజేస్తూ స్పీకింగ్ ఆర్డర్లు జారీ చేయాలని సూచించారు. ప్రతి కేసుకు సంబంధించిన నోటీసులు, నోటీసుల అందజేత వివరాలు, విచారణ నివేదికలు, ఓటర్లు సమర్పించిన ఆధారాలు, సంబంధిత పత్రాలను క్రమపద్ధతిలో భద్రపరచాలని తెలిపారు. భవిష్యత్తులో ఏవైనా అభ్యంతరాలు వచ్చినప్పుడు సంబంధిత రికార్డులు అందుబాటులో ఉండేలా పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. నోటీసులు జారీ చేసిన ప్రతి ఓటరుకు నిబంధనల ప్రకారం స్పందించేందుకు, తమ వాదనలు వినిపించేందుకు తగిన అవకాశం కల్పించాలని తెలిపారు. క్షేత్రస్థాయి విచారణను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి దశలో తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. జిల్లాల వారీగా ఏఎస్డీ జాబితా, డిలీషన్ జాబితా, ఫారం-6, 7, 8 దరఖాస్తుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. తుది ఓటర్ల జాబితా ప్రచురణకు ముందు అన్ని వివరాలను మరోసారి పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఎస్ఐఆర్-2026 ప్రక్రియకు సంబంధించి సవరించిన షెడ్యూల్ను ప్రకటించిన నేపథ్యంలో, నవంబర్ 26, 2026వ తేదీలోగా నోటీసుల జారీ, విచారణలు, క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నవంబర్ 30, 2026వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురించాల్సి ఉన్నందున, ఈ గడువులను దృష్టిలో ఉంచుకొని అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, జిల్లాలో 175841 అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లుండగా, 175163 పరిష్కరించినట్లు తెలిపారు. దరఖాస్తులను నిబంధనల మేరకు సూపర్ చెక్ ప్రక్రియ చేసినట్లు అన్నారు. ఏఎస్ డి జాబితా పరిశీలిస్తామని కలెక్టర్ తెలిపారు. ఫాం- 6, 7 లను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. గత పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరు నమోదుకు 96000 దరఖాస్తులు రాగా, 83879 దరఖాస్తులు ఆమోదించినట్లు, ప్రస్తుత ఎన్నికలకు ఇప్పటికే 81000 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదయ్యేలా అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఎ. రాజు, డీటీ అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపు ప్రతి ఒక్కరి బాధ్యత: కలెక్టర్ దివాకర టిఎస్



- బీఈఈ స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలను వినియోగించాలి
- విద్యుత్ పొదుపుపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ

ఖమ్మం, నవంబర్ 02(మనం బ్యూరో): సూపర్ ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో విద్యుత్ వినియోగాన్ని తగ్గించి, విద్యుత్తు పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.

సోమవారం కలెక్టరేట్లో ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్తో కలిసి విద్యుత్ పొదుపుపై రూపొందించిన అవగాహన పోస్టర్ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర్ టి ఎస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో విద్యుత్తును పొదుపుగా వినియోగించడం ఎంతో అవసరమని తెలిపారు. ఇళ్లలో, కార్యాలయాల్లో అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్లు ఆఫ్ చేయాలని, టీవీలను వినియోగించని సమయంలో పూర్తిగా స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు. పొదుపు చేసిన విద్యుత్తు ఉత్పత్తి చేసిన విద్యుత్తుతో సమానమని, విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడిన వారమవుతామని తెలిపారు. లైఫ్ మిషన్లో భాగంగా పర్యావరణహిత జీవనశైలిని ప్రతిఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు. చిన్న చిన్న మార్పులు, అలవాట్ల ద్వారా పెద్ద మొత్తంలో విద్యుత్తు ఆదా చేయవచ్చని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేందుకు బీఈఈ స్టార్ రేటింగ్ కలిగిన విద్యుత్ ఉపకరణాలు, ఇంధన సామర్థ్యం కలిగిన పరికరాలను వినియోగించాలని సూచించారు. వీటి ద్వారా విద్యుత్ వినియోగం తగ్గడంతో పాటు విద్యుత్ బిల్లులు కూడా తగ్గుతాయని తెలిపారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించడం ద్వారా వాహనాల నుంచి వెలువడే కాలుష్యాన్ని తగ్గించి స్వచ్ఛమైన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం వల్ల ఇంధన ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణానికి మేలు జరుగుతుందని పేర్కొన్నారు. వేసవిలో ఏసీలను 25 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉంచడం ద్వారా విద్యుత్ వినియోగాన్ని తగ్గించవచ్చని, మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో ఎనర్జీ సేవింగ్ మోడ్ను వినియోగించాలని సూచించారు. దీనివల్ల విద్యుత్ ఆదా కావడంతో పాటు పరికరాల బ్యాటరీ సామర్థ్యం, జీవితకాలం పెరుగుతాయని తెలిపారు. విద్యుత్ పొదుపు వల్ల విద్యుత్ బిల్లుల తగ్గింపు, ఇంధన భద్రత, మెరుగైన ఆరోగ్యం, స్వచ్ఛమైన పర్యావరణం, సహజ వనరుల పరిరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు స్థిరమైన పర్యావరణాన్ని అందించవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమం ముగింపులో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ట్రైనీ కలెక్టర్ పారస్ కుమార్తో పాటు అధికారులు, సిబ్బంది విద్యుత్ పొదుపుపై ప్రతిజ్ఞ చేశారు. విద్యుత్తును అవసరమైన మేరకే వినియోగిస్తామని, అనవసర విద్యుత్ వినియోగాన్ని నివారిస్తామని, విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ పొదుపును తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకొని, విద్యుత్ ఆదా చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం విద్యుత్ ఆదాకు సంబంధించిన గోడ ప్రతిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, విద్యుత్ శాఖ ఎస్ఈ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా మౌళిక సదుపాయాలపై ప్రత్యేక కార్యాచరణ: కలెక్టర్ దివాకర టిఎస్

- ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు



ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్): వేసవి కాలం, ఎల్నినో ప్రభావాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు, జిల్లాలోని అన్ని నివాస ప్రాంతాలలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్, డబ్ల్యూఎస్ఎమ్ చైర్మన్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో తాగునీటి సరఫరా మౌళిక సదుపాయాలపై, అడిగిన వారికి పని కల్పన పై కలెక్టర్, జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 21 మండలాల్లో నవంబర్ 09 నుండి నవంబర్ 14 వరకు మండల స్థాయి సమావేశాలను నిర్వహించాలన్నారు. ఇట్టి సమావేశాలలో సర్పంచ్లు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓలు, ఎంపీఓలు మరియు సాంకేతిక సిబ్బంది వంద శాతం భాగస్వామ్యమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిషన్ భగీరథ (ఇంట్రా గ్రిడ్) ఎఈఈ/ఎఈ, ఎంపీఓ, సర్పంచ్లు, కార్యదర్శులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి వీధిలో 24-పాయింట్ల చెక్లిస్ట్ ఆధారంగా క్షేత్రస్థాయి తనిఖీలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలనకు ముందే హ్యాండ్ పంపులు, సింగిల్/త్రీ-ఫేజ్ మోటార్ల మరమ్మతులు, పైప్లైన్ లీకేజీల నివారణ, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల శుభ్రత, క్రిమిసంహారక చర్యలు పూర్తి చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో 3 నెలలకు సరిపడా బ్లీచింగ్ పౌడర్ బఫర్ స్టాక్ నిల్వ ఉంచాలని తెలిపారు. తక్కువ వర్షపాతం, నీటిమట్టం పడిపోవడం లేదా స్థానిక బోరుబావులు ఎండిపోయిన ప్రాంతాలను గుర్తించి, నీటి ఎద్దడి రాకుండా గ్రామ పంచాయతీ నీటి ట్యాంకర్లను అందుబాటులో ఉంచాలన్నారు. అవసరమైన చోట నిబంధనల ప్రకారం ప్రైవేట్ వ్యవసాయ బావులను అద్దెకు తీసుకోవడానికి ముందస్తు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నీటి శుద్ధి కేంద్రాలు, ఇంటేక్ బావులు, పంపింగ్ స్టేషన్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, కనీస నీటి మట్టాలను నిర్వహించాలని తెలిపారు. అలాగే అన్ని వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లలో 3 నెలలకు సరిపడా ఆలమ్/పిఏసి, క్లోరిన్ నిల్వలు ఉండేలా చూడాలని స్పష్టం చేశారు. తాగునీటి సమస్యల పరిష్కారానికి టోల్-ఫ్రీ నంబర్ 1916 పై ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నోటీసు బోర్డులు, డప్పు చాటింపులు, స్థానిక వార్డు గ్రూపుల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని సూచించారు. రోజువారీ నివేదికలను సేకరిస్తూ, వారపు నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి తాగునీటి ఎద్దడి కలగకుండా చూడాలని కలెక్టర్ హెచ్చరించారు. ఎల్నినో దృష్ట్యా అడిగిన వారికి పనిదినాలు కల్పించాలని కలెక్టర్ అన్నారు. అన్ని గ్రామపంచాయతీల్లో పనులు గుర్తించి, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ రెండో విడత ఇండ్ల మంజూరు ప్రక్రియను పూర్తి చేసి, నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ఈ శేఖర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్, ఎంపీడీవో లు, ఎంపీవోలు, మిషన్ భగీరథ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు రూ. 18 వేలు వేతనం అమలు చేయాలి

రిటైర్మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి

కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన



ఖమ్మం, నవంబర్ 2(మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీలకు నెలకు రూ. 18వేల వేతనం అమలు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేసింది. ఏఐటియుసి ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళనను ఉద్దేశించి ఏఐటియుసి జాతీయ -సమితి సభ్యులు శింగు నర్సింహారావు మాట్లాడుతూ అంగన్వాడీలకు రూ. 18 వేల వేతనం, రూ.10వేలు పింఛన్ ను వెంటనే అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయాలని, అంగన్వాడీ కేంద్రాలను నిర్వీర్యం చేసే ప్రీ ప్రైమరీ స్కూల్స్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు ఇబ్బందికరంగా మారిన బిఎల్వో విధులను అదనపు పనులను వెంటనే రద్దు చేయాలన్నారు. సరుకుల టెండర్లను రద్దు చేసి స్థానిక పరిస్థితులకు అనుగుణంగా అంగన్వాడీ ఉపాధ్యాయులే సరుకులు కొనుగోలు చేసి బిల్లులు చెల్లించేవిధానాన్ని అమలు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డులతో పాటు రూ.25 లక్షల ప్రమాద బీమా కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి సిహెచ్ సీతామహాలక్ష్మి, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, నాయకులు గాదె లక్ష్మి నారాయణ, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్ ఝాన్సీ, ఎస్ హస్నాబీ, బాధ్యులు శ్రీదేవి, ఆది లక్ష్మి, కె. లక్ష్మి, తార, అమృత, ఝాన్సీ, జ్యోతి, నిర్మల, మంగమ్మ, రేణుక, జానకి పాల్గొన్నారు.

పొగాకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచాలి: కలెక్టర్ దివాకర టిఎస్

- 60 రోజుల పాటు పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమాలు
- పొగాకు, మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



ఖమ్మం, నవంబర్ 2(మనం బ్యూరో): యువతను పొగాకు, మాదక ద్రవ్యాలు, తదితర వ్యసనాలకు దూరంగా ఉంచి, ఆరోగ్యకరమైన వ్యసన రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ లో నిర్వహించిన నషా ముక్త్ భారత్ అభియాన్ - పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ₹ 60 రోజుల పాటు పొగాకు రహిత యువత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రచారంలో భాగంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో పొగాకు, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యార్థులు, యువత వ్యసనాలకు ఆకర్షితులు కాకుండా వారికి అవగాహన కల్పించాలని, పొగాకు వినియోగం వల్ల క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, శ్వాసకోశ సమస్యలు వంటి అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని వివరించాలని అన్నారు. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం నిబంధనలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టం చేశారు. వ్యసనాల నిర్మూలనలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యా సంస్థల యాజమాన్యాలు, ప్రజలు భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. యువత దేశ భవిష్యత్తు అని, వారిని వ్యసనాల నుంచి కాపాడుకోవడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి - ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపండి, వ్యసనాలకు బానిసలు కావద్దు - జీవితాన్ని ఆనందంగా గడపండి అనే నినాదాలతో యువతలో చైతన్యం తీసుకురావాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బంది పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా పొగాకు, మత్తు పదార్థాల వినియోగం నుంచి దూరంగా ఉండేలా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన

నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక కార్యాచరణ



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 2 (మనంప్రతినిధి): జిల్లాలో ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా జిల్లాలోని అన్ని ఆవాసాలకు నిరంతరాయంగా సురక్షిత తాగునీటిని సరఫరా చేసేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ప్రత్యేక డ్రైవ్ నిర్వహణ, వేసవి తాగునీటి సరఫరా కార్యాచరణపై సోమవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన అధ్యక్షతన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31, 2026 వరకు చేపట్టాల్సిన ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ మోటార్ల పనితీరును పరిశీలించి మరమ్మతులు అవసరమైన వాటిని వెంటనే బాగు చేయాలని సూచించారు. తాగునీటి పైప్లైన్లు, వాల్వుల వద్ద లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, ఓవర్హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, గ్రౌండ్ లెవల్ సర్వీస్ రిజర్వాయర్లు, సంపులను నిర్ణీత కాలపట్టిక ప్రకారం శుభ్రపరచాలని ఆదేశించారు. నీటి నిల్వ ట్యాంకుల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, దెబ్బతిన్న మ్యాన్హోల్ మూతలు, ఫ్లై ప్రూఫ్ వెంటిలేటర్లను వెంటనే మార్చాలని తెలిపారు. తాగునీటి నాణ్యతను నిర్ధారించేందుకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ నిర్వహించాలని, ముఖ్యంగా చివరి ఆవాసాలకు సరఫరా అయ్యే నీటిలో క్లోరిన్ అవశేష స్థాయిలను తనిఖీ చేయాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలో తగినంత బ్లీచింగ్ పౌడర్ నిల్వలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ ఈఈ నళిని మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని ఆవాసాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను క్షేత్రస్థాయిలో పరిశీలించి, గుర్తించిన సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని అన్నారు . ప్రతి గ్రామంలో గృహ నల్లా కనెక్షన్లు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని, నీటి ట్యాంకులను నిర్ణీత షెడ్యూల్ ప్రకారం శుభ్రపరచడంతో పాటు క్లోరినేషన్, నీటి నాణ్యత పరీక్షలు నిరంతరం నిర్వహిస్తామని వివరించారు. ప్రతి మండల కేంద్రంలో బ్లీచింగ్ పౌడర్ నిల్వలు సిద్ధంగా ఉంచడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ప్రజలు తమ తాగునీటి సమస్యలను వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చేందుకు మిషన్ భగీరథ టోల్ ఫ్రీ నంబర్ 1916 పై గ్రామాలు, మండలాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించడం, వృథాను అరికట్టడం, నీటి వనరుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రత్యేక డ్రైవ్లో భాగంగా చేపట్టాల్సిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎల్నినో ప్రభావం నేపథ్యంలో వేసవి కాలంలో జిల్లాలోని ఏ ఒక్క ఆవాసంలోనూ తాగునీటి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ విద్యా చందన స్పష్టం చేశారు.సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వ్యవసాయ రుణాలు అందజేయాలి

- అనుబంధ రంగాలకూ రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలి
- కరువు పరిస్థితుల్లో బ్యాంకుల సహకారం ఎంతో అవసరం
- బీమా పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలి
- జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



ఉమ్మడి మహబూబ్ నగర్ నవంబర్ 2 (మనం బ్యూరో): ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఈ ఏడాది క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారని, బ్యాంకులు విరివిగా వారికి రుణాలు ఇచ్చి సహకరించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో ప్రత్యేక జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 13 మండలాలను తీవ్ర కరువు ప్రభావిత మండలాలుగా ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కరువు ప్రభావిత రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించడం, వ్యవసాయ రుణాల పునర్వ్యవస్థీకరణ, నూతన పంట రుణాల మంజూరు తదితర అంశాలపై బ్యాంకు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కరువు పరిస్థితుల కారణంగా పంట దిగుబడులు తగ్గి, సాగునీటి కొరతతో కొందరు రైతులు తమ పంటలను కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో అర్హులైన రైతులకు భారతీయ రిజర్వ్ బ్యాంక్, రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల కమిటీ మార్గదర్శకాల ప్రకారం రుణ పునర్వ్యవస్థీకరణ ద్వారా ఉపశమనం కల్పించాలని బ్యాంకు అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని బ్యాంకు శాఖల పరిధిలో మొత్తం 59,968 మంది రైతులు రూ.1,099.43 కోట్ల విలువైన పంట రుణాలు పొందగా, మరో 15,383 మంది రైతులు రూ.517.64 కోట్ల విలువైన వ్యవసాయ కాలపరిమితి రుణాలు పొంది ఉన్నారన్నారు. వీరందరికీ నిబంధనల ప్రకారం పునర్వ్యవస్థీకరణ ప్రయోజనాలు అందేలా చూడాలని స్పష్టం చేశారు. అర్హత కలిగిన రైతుల వ్యవసాయ రుణాలకు 12 నెలల మారటోరియం కల్పించి, తిరిగి చెల్లింపు వ్యవధిని గరిష్టంగా 60 నెలల వరకు పొడిగించే విధంగా మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన స్వల్పకాలిక పంట రుణాలను వడ్డీతో సహా మధ్యకాలిక రుణాలుగా మార్చే ప్రక్రియను చేపట్టాలన్నారు. మారటోరియం అనంతరం నిర్ణీత షెడ్యూల్ ప్రకారం రుణాల చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. రుణాల పునర్వ్యవస్థీకరణతో పాటు రైతులకు తదుపరి పంటల సాగు కోసం నూతన పంట రుణాలు, వర్కింగ్ క్యాపిటల్ రుణాలు సకాలంలో మంజూరు చేయాలని సూచించారు. రుణాల రికవరీ విషయంలో రైతులపై ఎలాంటి ఒత్తిడి, బెదిరింపులు లేకుండా మానవతా దృక్పథంతో వ్యవహరించాలన్నారు. కరువు ప్రభావిత ప్రాంతాల్లోని అర్హులైన రైతుల విషయంలో బలవంతపు రుణ వసూళ్లకు పాల్పడరాదని బ్యాంకు అధికారులకు కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు బ్యాంకులతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన రైతులను, రుణ ఖాతాలను గ్రామాలు, మండలాల వారీగా గుర్తించాలన్నారు. రైతు వేదికలు, గ్రామసభలు, ఆర్థిక అక్షరాస్యత శిబిరాల ద్వారా రుణ పునర్వ్యవస్థీకరణపై అన్నదాతలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. వచ్చే వారం రోజుల్లో మండల స్థాయిలో ఎంపీడీవోలు, డిఆర్డిఏ, తదితర శాఖల సిబ్బందితో కలిసి బ్యాంకు శాఖల వారీగా సమన్వయ సమావేశాలు నిర్వహించి రుణాల మంజూరు, ఇతరత్రా అంశాలపై చర్చించి నివేదికలు సమర్పించాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు కూడా బ్యాంకు రుణాలు పెద్ద ఎత్తున మంజూరు చేయాలన్నారు. అలాగే ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కస్టమ్ హైరింగ్ సెంటర్ల ఏర్పాటుకు రుణ సదుపాయాలు కల్పించాలని తెలిపారు.

రైతులకు అదనపు ఆదాయం కల్పించే ఉద్దేశంతో పాడి పరిశ్రమ, గొర్రెలు, మేకల పెంపకం, కోళ్ల పెంపకం తదితర పశుసంవర్ధక అనుబంధ రంగాలకు, మత్స్య శాఖకు రుణాలు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పశువులకు బీమా సదుపాయం కల్పించాలని, సబ్సిడీ రుణాల విషయంలోనూ నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో రుణ సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు.

జిల్లాలోని ప్రభుత్వ, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు బ్యాంకుల ద్వారా అందుబాటులో ఉన్న జీతపు ఖాతా ఆధారిత బీమా పథకాలపై విస్తృత అవగాహన కల్పించాలని, జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని బ్యాంకు అధికారులకు సూచించారు. ఉద్యోగులకు అందుబాటులో ఉన్న జీవిత, ప్రమాద, ఆరోగ్య బీమా ప్రయోజనాలను వివరించి, అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకునేలా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలోని రైతులకు కరువు పరిస్థితుల్లో ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధికి బ్యాంకులు ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగా రుణ పునర్వ్యవస్థీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిసిబి అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అబ్దుల్ నబీ, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, ఉద్యాన శాఖ అధికారి రాజ్ కుమార్, నాబార్డ్ డీడీఎం మనోహర్ రెడ్డి, వివిధ బ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

పాశమైలారం హరితహారం పార్క్ భూమిని పరిరక్షించాలి

- 10 ఎకరాల పార్క్ స్థలంపై సమగ్ర విచారణ జరపాలి
- ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుడు నిజాముద్దీన్ బాబా
- సంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో ఫిర్యాదు

పటాన్ చెరు, నవంబర్ 2 (మనం న్యూస్): పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని 10 ఎకరాల టీజీఐఐసీ హరితహారం పార్క్ భూమిని పరిరక్షించాలని కోరుతూ ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుడు మొహమ్మద్ నిజాముద్దీన్ బాబా సంగారెడ్డి జిల్లా స్థాయి ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.



2015లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలో పార్క్ ఏర్పాటు కోసం 10 ఎకరాల భూమిని కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదే ప్రదేశంలో అప్పటి ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు మొక్క నాటి హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తుచేశారు.

అయితే ప్రస్తుతం సదరు పార్క్ భూమిలో కొంత భాగం ఆక్రమణకు గురైనట్లు, పార్క్ స్థలం మీదుగా రహదారి నిర్మాణం జరిగినట్లు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పార్క్ భూమికి సంబంధించిన వాస్తవ పరిస్థితులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. పార్క్ స్థలానికి సంబంధించిన సర్వే నంబర్లు, మొత్తం విస్తీర్ణం, భూమి హద్దులు, టీజీఐఐసీ ఆమోదించిన లేఅవుట్ తదితర రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైతే రెవెన్యూ, టీజీఐఐసీ అధికారులతో సంయుక్త సర్వే నిర్వహించి భూమి స్థితిగతులను నిర్ధారించాలని కోరారు.

అనధికార ఆక్రమణలు లేదా నిబంధనలకు విరుద్ధంగా రహదారి నిర్మాణం జరిగినట్లు విచారణలో తేలితే సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని నిజాముద్దీన్ బాబా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో పార్క్ స్థలం ఆక్రమణలకు గురికాకుండా స్పష్టమైన హద్దులు ఏర్పాటు చేసి, సర్వే రాళ్లు పాతడంతో పాటు ఫెన్సింగ్ నిర్మించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 10 ఎకరాల హరితహారం పార్క్ భూమిని కాపాడాలని నిజాముద్దీన్ బాబా అధికారులను కోరారు.

సిద్దిపేటలో బియ్యం దుకాణాలపై కేసులు



సిద్దిపేట, నవంబర్ 2 (మనం ప్రతినిధి): సిద్దిపేట పట్టణంలోని రైస్ ట్రేడర్స్ షాపులను జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రాహ్మరావు, జిల్లా తూనికలు మరియు కొలతల శాఖ అధికారి శివరంజని, జిల్లా జిఎస్టి అధికారి వేణుగోపాలరెడ్డి మరియు డిప్యూటీ తాసిల్దార్ సివిల్ సప్లైస్ల రాజిరెడ్డి, ఆసిఫ్ లతో సహా తనిఖీలు నిర్వహించడం జరిగినది. ఈ తనిఖీలలో సిద్ధి వినాయక , విజయదుర్గ ట్రేడర్స్ బియ్యం దుకాణాలలో తూనికలలో తేడాలను గుర్తించి జిల్లా తూనికల మరియు కొలతల శాఖ అధికారి కేసును రిజిస్టర్ చేయడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన ధరల మేరకు సన్న బియ్యం ప్రజలకు అందుబాటులో ఉంచాలని లేనియెడల అట్టి వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

చదువుపై మక్కువ చూపుతూ... మత్తుకు దూరం చేద్దాం



- ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకెళ్లాలి
- షీ టీం జిల్లా ఇన్ చార్జీ ఎస్సై ఇందిర

ఉమ్మడి మహబూబ్ నగర్ నవంబర్ 2 (మనం బ్యూరో): విద్యార్థులు చదువుపై మక్కువ చూపుతూ, మత్తును చిత్తు చేసే విధంగా ప్రతి ఒక్కరూ ముందుకు నడవాలని నాగర్ కర్నూల్ జిల్లా షీ టీం ఇన్చార్జి ఎస్ఐ ఇందిర అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఇందిరా మాట్లాడుతూ... విద్యార్థులు బాల్య దశ నుండి చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవడం వల్ల మీ విలువైన జీవితాలను నాశనం అవుతాయని విద్యార్థులకు సంపూర్ణంగా వివరించారు. మైనర్లు వాహనాలు నడపవద్దని గుర్తు చేశారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురవుతారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల దినచర్య పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు సంపూర్ణంగా అవగాహన కల్పించారు. విద్యార్థినిలకు ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అట్టివారిని గుర్తించి కఠినంగా శిక్షిస్తుందన్నారు. విద్యార్థులు సమాజంలో జరుగుతున్న నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని విద్యార్థిని విద్యార్థులకు ఎస్సై ఇందిరా సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకు సాగాలని తెలిపారు. దుర అలవాట్లకు, వ్యసనాలకు పాల్పడకుండా మంచి భవిష్యత్తు మార్గాన్ని ఎంచుకొని నిజ జీవితంలో గొప్ప ప్రయోజకులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీం డివిజన్ ఇంచార్జ్ హెడ్ కానిస్టేబుల్ పద్మ, మల్లేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రకు నీళ్లు తరలించిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి

- ఇది కాలం తెచ్చిన కరువు కాదు..రేవంత్ తెచ్చిన కరువు!
- పెద్దమందడి మండలం అల్వాలలో ఎండిన వరి పంటలను పరిశీలించిన హరీష్ రావు



పెద్దమందడి నవంబర్ 3 (మనం ప్రతినిధి) ఆంధ్రకు నీళ్లు తరలించిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదు.. ముమ్మాటికీ రేవంత్ రెడ్డి చేతగానితనం తెచ్చిన కరువేనని ఆరోపించారు. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నేతృత్వంలో ఎండిన వరి పొలాలను సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నిర్వహించిన రైతు బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. శ్రీశైలంలో 221 టీఎంసీలు, జూరాలలో 252 టీఎంసీల నీళ్లు వచ్చినా మోటార్లు నొక్కక పంటలు ఎండబెట్టారని అన్నారు. 700 కి.మీ దూరంలోని చంద్రబాబు కుప్పంలో కృష్ణా నీళ్లు పారుతుంటే, కేవలం 70 కి.మీ దూరంలోని వనపర్తిలో ఎందుకు పారవని ప్రశ్నించారు. కల్వకుర్తి కింద 50 టీఎంసీలు ఎత్తే అవకాశం ఉన్నా కేవలం 18 టీఎంసీలే ఎత్తి, మిగతా నీళ్లను తన గురువు చంద్రబాబుకు పోతిరెడ్డిపాడు, రాయలసీమ లిఫ్ట్ ద్వారా వదిలేశారని హరీష్ రావు ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో 41 శాతం నీళ్లు వాడుకుంటే, రేవంత్ పాలనలో అది 25 శాతానికే పడిపోయిందని, కళ్లముందు పారుతున్న నీళ్లను కూడా ఎత్తలేని చేతగాని దద్దమ్మ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని హరీష్ రావు విమర్శించారు. ఒక్క అల్వాల గ్రామంలోనే 250 ఎకరాలు, రాష్ట్రవ్యాప్తంగా 25 లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, రైతులను ఆదుకునే సోయి లేకుండా ఢిల్లీలో కూర్చొని మియాపూర్ లో 500 ఎకరాలు అమ్మి కమిషన్లు కొట్టే ఆరాటంలో ఉన్నారని హరీష్ రావు మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డిలో వారం రోజుల్లో తీసే మట్టి తండు కూడా తీయలేని చేతగాని ప్రభుత్వమిదని, నాడు జూరాలకు వరద తాకకముందే మంత్రులకు ఫోన్లు చేసి మోటార్లు నడిపించి చెరువులు నింపిన ఘనత కేసీఆర్ దేనని హరీష్ రావు స్పష్టం చేశారు. కల్వకుర్తిలో 5 మోటార్లు 24 గంటలు నడపాలని, పాలమూరు-రంగారెడ్డిలో తండు తొలగించి కరివేన, వట్టెం వరకు నీళ్లు నింపాలని, జూరాల నుంచి మరో 15 రోజులు నీళ్లిచ్చి పంటలను కాపాడాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఆంధ్రాకు వరదలొస్తే పరిగెత్తుకొచ్చిన కేంద్ర బృందాలు తెలంగాణలో కరువు వస్తే ఎందుకు రావని, రైతన్నలూ ధైర్యం కోల్పోకండి, అసెంబ్లీలో ప్రభుత్వ గల్లా పట్టి మీ పక్షాన నిలదీస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర రెడ్డి, అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్, రామ్మోహన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అభిలాష్ రావు, రజిని సాయి చంద్, పెద్దమందడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వేణు యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, అల్వాల సర్పంచ్ రాజా మహేందర్ రెడ్డి, అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కుటుంబ సమేతంగా రాజన్న, భీమేశ్వర స్వాములను దర్శించుకున్న జిల్లా ఎస్పీ



- ఎస్పీ దంపతులకు వేద పండితుల ఆశీర్వచనాలు.. ఆలయ అధికారుల సత్కారం

సిరిసిల్ల నవంబర్ 02 (మనం ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సోమవారం కుటుంబ సమేతంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని, ఆలయ అనుబంధ దేవాలయమైన భీమేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎస్పీ దంపతులకు అర్చకులు, వేద పండితులు మంత్రోచ్ఛారణలు, స్వస్తి వచనాలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివార్లను దర్శించుకుని పూజలు నిర్వహించగా, వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఎల్. రమాదేవి లడ్డూ ప్రసాదం అందజేయగా, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ శేషవస్త్రంతో ఎస్పీని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సీఐ వీరప్రసాద్, పీఆర్ఓ పెరిక శ్రీనివాస్, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తును పొదుపు చేయండి



- కలెక్టర్ బి.చంద్రశేఖర్

నల్గొండ, నవంబర్ 2 (మన ప్రతినిధి): ఎల్ నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు విద్యుత్తును ఆదా చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా రెడ్క్రాస్ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 7 వరకు వారం రోజులపాటు నిర్వహించనున్న 'సేవ్ ఎనర్జీ' కార్యక్రమంలో భాగంగా చేపట్టనున్న చర్యలను కలెక్టర్ వివరించారు. సేవ్ ఎనర్జీ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేయాలని, ముఖ్యంగా చిన్న చిన్న చిట్కాల ద్వారా విద్యుత్ ను ఎలా ఆదా చేసుకోవాలో చెప్పాలని, సోలార్ ఎనర్జీని వాడడం, ఈ-వేస్టేజ్ తదితర అంశాలపై అధికారులకు సూచించారు. జిల్లా, మండల, గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది ఇకపై ప్రతిరోజు ఉదయం 10:30 గంటల నుండి 11:30 వరకు అన్ని కార్యాలయాలలో సూర్యరశ్మి ఎక్కువగా ఉన్నచోట లైట్లు, ఫ్యాన్లు వేసుకోవద్దని, ఎయిర్ కండిషన్ ను 25 డిగ్రీలకు మించి పెట్టుకోకూడదని, విద్యుత్ ఆదా పద్ధతులను కింది స్థాయి వరకు తెలియజేయాలన్నారు. జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు, పాఠశాలలు, హాస్టళ్ల విద్యార్థులను ఒకచోట సమావేశపరిచి విద్యుత్ ను ఎలా ఆదా చేయాలనే దానిపై చిన్న చిన్న చిట్కాలను తెలియజేయాలని, అవసరమైతే పిల్లల వర్క్ డైరీలో వీటన్నిటిని నమోదు చేయాలని, తద్వారా తల్లిదండ్రులు అదే పాటిస్తారన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం, జన సమ్మర్థం ఎక్కువగా ఉన్నచోట విద్యుత్తు పొదుపుపై ఫ్లెక్సీలు, స్టాండీలు ఏర్పాటు చేయాలని చెప్పారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన జిల్లా అధికారులచేత 'విద్యుత్తును పొదుపు చేస్తానని' ప్రతిజ్ఞ చేయించారు.

నవంబర్ 1 నుండి 15 వరకు బిర్సా ముండా 151వ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనజాతీయ గౌరవ్ దివస్ ఉత్సవాల పేరిట 15 వరకు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా గిరిజనులకు సంబంధించిన పథకాలు, చరిత్ర, చిత్రలేఖన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, వర్క్ షాప్ ల నిర్వహణ, ఎగ్జిబిషన్లు, క్విజ్ కాంపిటీషన్స్ తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్షిస్తూ 30 రోజులకు మించి పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులన్నీ ఈ వారంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో 391, మండల స్థాయిలో 359 ప్రజావాణి ఫిర్యాదులు పెండింగ్ లో ఉన్నాయని, ఫిర్యాదులు ఎక్కువగా ఉన్న శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ప్రజావాణిపై ఈ నెల మధ్యలో ప్రత్యేకంగా సమీక్షించనున్నట్లు వెల్లడించారు. అర్నబ్ తుఫాన్ వల్ల జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసిందని, అలాగే రానున్న మాంథా తుఫాన్ వల్ల మూడు, నాలుగు రోజుల్లో కురిసే వర్షపు నీటిని తప్పనిసరిగా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా ఈ వారం మొత్తం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో సోక్ పిట్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు.

ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ రీ-సర్వేలో భాగంగా అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వారికి సంబంధించిన ఆస్తులను తప్పనిసరిగా ఎన్యుమరేషన్ చేయించుకొని ప్రభుత్వ ఆస్తులను సంరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. పెన్షన్ పొందే పెన్షన్ దారుడు చనిపోతే వెంటనే భార్యకు పెన్షన్ వచ్చే విధంగా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, ఇందుకు సంబంధించి ఎవరైనా అర్హులు ఉంటే డీఆర్డీఓతో సంప్రదించి దరఖాస్తు చేసుకునేలా చూడాలని తెలిపారు.

రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జనజాతీయ గౌరవ్ దివస్ సెలబ్రేషన్స్ పై రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీడీఓ కమలాకర్ రెడ్డి, రెడ్క్రాస్ ప్రతినిధి అశోక్, తదితరులు హాజరయ్యారు.

పటాన్చెరు ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు



- ఎంపీడీవో ఎంపీడీవో యాదగిరి

పటాన్చెరు, నవంబర్ 2 (మనం న్యూస్): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి నాలుగు దరఖాస్తులు అందినట్లు ఎంపీడీవో యాదగిరి తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు అందజేసినట్లు పేర్కొన్నారు.

స్వీకరించిన నాలుగు దరఖాస్తుల్లో ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్కు సంబంధించి ఒకటి, రెవెన్యూ శాఖకు సంబంధించి రెండు, ఇరిగేషన్ శాఖ ఏఈకి సంబంధించి ఒక దరఖాస్తు ఉన్నట్లు ఎంపీడీవో వివరించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ హరిశంకర్ గౌడ్, ఇస్నాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట కిషన్, ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

లంపకలోవలో 62 మందికి ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ

ప్రత్తిపాడు,నవంబర్ 2(మనం న్యూస్) : ప్రత్తిపాడు మండలం లంపకలోవ గ్రామంలో స్వర్గీయ గంటా సత్యనారాయణ 7వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో కంటి సమస్యలను గుర్తించిన 62 మందికి ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. గంటా సత్యనారాయణ కుటుంబ సభ్యుల సహకారంతో ఈ నెల 26న కాకినాడ అంజు కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్య బృందం గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించి, కంటి సమస్యలను గుర్తించింది. కళ్లజోళ్లు అవసరమైన 62 మందికి లంపకలోవ సొసైటీ మాజీ అధ్యక్షుడు గొంతిన సురేష్ కళ్లజోళ్లను అందజేశారు. అలాగే అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కంటి సమస్యలతో బాధపడుతూ శస్త్రచికిత్సలు అవసరమైన వారిని గుర్తించి, వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించేందుకు కూడా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. స్వర్గీయ గంటా సత్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకుని ప్రజలకు ఉపయోగపడేలా ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

జనజాతీయ గౌరవ దివస్ ఘనంగా నిర్వహించాలి

- పాఠశాలలు, కళాశాలల్లో వివిధ పోటీలు నిర్వహించాలి
- అధికారులకు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశం



కామారెడ్డి, నవంబర్ 2 (మనం బ్యూరో): గిరిజనుల చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలు, స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్రను భావితరాలకు తెలియజేసే లక్ష్యంతో జనజాతీయ గౌరవ దివస్ వేడుకలను జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లో వేడుకలకు సంబంధించిన పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ., నవంబరు 1 నుంచి 15వ తేదీ వరకు జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గిరిజన గ్రామాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా చేసిన పోరాటం, త్యాగాలు, గిరిజన సమాజ అభ్యున్నతికి ఆయన అందించిన సేవలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.

గిరిజన కళాకారులను సన్మానించాలి...

విద్యార్థులకు గిరిజన చరిత్ర, స్వాతంత్ర్య పోరాటంపై వ్యాసరచన, చిత్రలేఖనం, నినాదాలు, కథలు, కవితలు, క్విజ్ పోటీలు నిర్వహించాలన్నారు. గిరిజన కళలు, చేతివృత్తులు, సంగీతం, నృత్యాల ప్రదర్శనలకు అవకాశం కల్పించాలని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన గిరిజన ప్రముఖులు, కళాకారులను సన్మానించాలన్నారు.

జన జాతీయ గౌరవ దివస్ను ఘనంగా నిర్వహించాలి....

నవంబరు 15న భగవాన్ బిర్సా ముండా జయంతిని పురస్కరించుకుని జనజాతీయ గౌరవ దివస్ను ఘనంగా నిర్వహించి ఆయనకు నివాళులర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్డీఓ దామోదర్ రెడ్డి, సీఈవో చందర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుందరెడ్డి, డీఆర్వో పాండు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత చిన్నారులను పరామర్శించిన పోచారం

- చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలి
- నిలోఫర్ ఆసుపత్రి వైద్యులకు సూచన
- బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే



హైదరాబాద్, నవంబర్ 2 (మనం బ్యూరో): కామారెడ్డి జిల్లా బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామ శివారులోని ఎర్రమన్ను కుచ్చ ప్రాంతంలో ఆదివారం పందుల వేట కోసం ఉపయోగించే పేలుడు పదార్థాలు ప్రమాదవశాత్తు పేలిన ఘటనలో ఏడుగురు గాయపడిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడిన వారిలో ఒకరిని నిజామాబాద్కు, ఇద్దరు చిన్నారులను మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్లోని నిలోఫర్ ఆసుపత్రికి, మరొకరిని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

చిన్నారులను పరామర్శించిన పోచారం...

ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సోమవారం హైదరాబాద్లోని నిలోఫర్ ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న తాడ్కోల్ గ్రామానికి చెందిన దండ్ల అంజలి (3), దండ్ల శ్రీదేవి (5) అనే చిన్నారులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

మెరుగైన వైద్యం అందించాలని సూచన...

అనంతరం చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. చిన్నారులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, అవసరమైన అన్ని వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యులకు సూచించారు. చికిత్స విషయంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని కోరారు.

కుటుంబ సభ్యులకు భరోసా....

బాధిత చిన్నారుల కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు. చిన్నారులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నిలోఫర్ ఆసుపత్రి ఆర్ఎంఓ, ఆసుపత్రి సూపరింటెండెంట్, తాడ్కోల్ సర్పంచ్ రమేష్, మాజీ జడ్పీటీసీ గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



'చౌరీ చౌరా'లో శిక్ష పడినవారిని కాపాడని నెహ్రూ

యూపీ సీఎం ఆదిత్యనాథ్ విమర్శ

గోరఖ్పూర్, నవంబర్ 2 : స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా జరిగిన చౌరీ చౌరా ఉద్యమంలో మరణ శిక్షలు పడిన వారిని కాపాడటంలో దేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ విఫలమయ్యారని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. చౌరీ చౌరా నియోజకవర్గంలో ఒక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నిరసనకారులు ఓ పోలీసు స్టేషన్కు నిప్పుపెట్టి పలువురు పోలీసుల మృతికి కారకులు కావడంతో 172 మందికి బ్రిటష్ సర్కారు మరణ దండన విధించిందని గుర్తు చేశారు. ''నెహ్రూ ఎంతో గొప్ప లాయర్ అని కాంగ్రెస్ నేతలు గొప్పలు చెబుతుంటారు. వాస్తవం ఏమిటంటే వీరిని కాపాడేందుకు ఆయన ముందుకు రాలేదు. మదన్ మోహన్ మాలవీయ మాత్రం చట్టపరమైన వాదనలతో 151 మందిని ఉరికంబం నుంచి కాపాడారు. అందుకే ఆయనకు ప్రధాని నరేంద్ర మోడీ భారతరత్న పురస్కారమిచ్చి గౌరవం చాటుకున్నారు. చౌరీ చౌరాలో ప్రాణత్యాగం చేసిన వీరులు దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో కీలక అధ్యాయంగా నిలిచారు. ఆనాటి కాంగ్రెస్ నాయకత్వంపైనా అది ప్రభావం చూపింది'' అని తెలిపారు.

అమెరికా సైనికులను ఆకలి మంటల్లోకి నెట్టేందుకు కుట్ర

- ఫ్రీజర్లపై సైబర్ దాడి..?

వాషింగ్టన్, నవంబర్ 2: అమెరికాలోని పలు సైనిక స్థావరాలపై సైబర్ దాడి జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టులో ఒక్కసారిగా అగ్రరాజ్యానికి చెందిన అనేక సైనిక స్థావరాలలోని ఫ్రీజర్లలో పలు సమస్యలు తలెత్తాయి. అవి చల్లబడటానికి బదులు.. వేడెక్కడం ప్రారంభించాయి. కొన్ని సందర్భాలలో రాత్రికి రాత్రే కూలింగ్ యూనిట్ల ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో.. లోపల నిల్వ ఉంచిన ఆహారం ఉదయానికల్లా పాడైపోయింది. దీని వల్ల దేశవ్యాప్తంగా దాదాపు 12కుపైగా సైనిక స్థావరాలు ప్రభావితమయ్యాయి. ఆయా బేస్లలోని సైనికులు ఆహార కొరత ఎదుర్కోవాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఒకేసారి అన్ని స్థావరాలలో ఫ్రీజర్లు పనిచేయకపోవడం వెనుక సైబర్ నేరగాళ్ల హస్తం ఉండి ఉంటుందని అధికారులు అనుమానిస్తున్నారు.



అక్టోబర్లో ఇదే విధంగా ఫ్రాన్స్ సూపర్ మార్కెట్లలోని రిఫ్రిజిరేటర్ సిస్టమ్ లోకి సైబర్ హ్యాకర్లు చొరబడి, వాటిలో అధిక వేడిని పెంచి ఆహార పదార్థాలను పాడు చేశారు. ఈ సైబర్ దాడిని అక్కడి ప్రభుత్వం కూడా ధ్రువీకరించింది. అలాంటి దాడే ఇప్పుడు సైనిక స్థావరాల ఫ్రీజర్లపైనా జరిగి ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. వెంటనే ఈ విషయంపై 'పెంటగాన్' దర్యాప్తు చేపట్టింది. ఫ్రెంచ్ అధికారులతోనూ సంప్రదింపులు జరుపుతోంది. ఈ దర్యాప్తులో యూఎస్ సైబర్ కమాండ్కు చెందిన ఒక యూనిట్, ఆర్మీ క్రిమినల్ ఇన్వెస్టిగేషన్ డివిజన్కు చెందిన సైబర్ ఫీల్డ్ ఆఫీస్తో సహా పలు ఏజెన్సీలు పాల్గొన్నాయి.

అయితే.. యూఎస్, ఫ్రెంచ్ సైబర్ దాడులకు మధ్య సంబంధం ఉందని నిరూపించడానికి ప్రస్తుతానికి ఎటువంటి ఆధారాలు లేవు. కానీ రెండు నెలల వ్యవధిలోనే ఒకే రకమైన సౌకర్యాలు.. ఒకే విధమైన సమస్యను ఎదుర్కోవడం అనుమానించదగ్గ విషయమేనని అధికారులు పేర్కొన్నారు. దీని వెనుక శత్రు దేశాల కుట్ర, ఇతర రాజకీయ కోణాలు కూడా ఉండే అవకాశముందన్నారు.

సునేత్ర పవార్ను పక్కనపెట్టారా?



- అవన్నీ అవాస్తవాలేనన్న ఎన్సీపీ

ముంబయి, నవంబర్ 2 : ఎన్సీపీ సీనియర్ నేతలు ఢిల్లీలో కేంద్రమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సమావేశం కావడంతో.. పార్టీలో అంతర్గత విభేదాలు నెలకొన్నాయంటూ వార్తలు చక్కర్లు కొట్టాయి. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షురాలు సునేత్ర పవార్ , రాజ్యసభ ఎంపీ పార్థ్ పవార్లు ఈ భేటీలో కనిపించకపోవడంతో.. వారిని పక్కన పెట్టారన్న ఊహాగానాలు మొదలయ్యాయి. అయితే, అవన్నీ అవాస్తవాలేనని ఎన్సీపీ అధికార ప్రతినిధి ఉమేశ్ పాటిల్ స్పష్టం చేశారు. అమిత్ షాతో భేటీ ముందస్తు ప్రణాళికలో భాగమేనని తెలిపారు.

ఎన్సీపీ సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే, దిలీప్ వాల్సే పాటిల్, హసన్ ముషిఫ్, ధనంజయ్ ముండే, ఛగన్ భుజ్బల్లు సోమవారం అమిత్ షాతో భేటీ అయ్యారు. ఈ క్రమంలోనే ఉమేశ్ పాటిల్ తాజా ప్రకటన చేశారు. ''అజిత్ పవార్ మరణానంతరం పార్టీ ఎదుర్కొంటున్న సమస్యలపై సునేత్ర పవార్, పార్థ్ పవార్లు గతంలోనే అమిత్ షాను కలిసి చర్చించారు. తమ సీనియర్ నేతల బృందం కలిసేందుకూ సమయం ఇవ్వాలని అప్పుడే కేంద్రమంత్రిని వారు కోరారు'' అని చెప్పారు. ''అజిత్ పవార్ హయాంలోని ముఖ్యమైన అంశాలు, రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన విషయాలు, పార్టీ సమస్యలపై ఆ సీనియర్ నేతలకు పూర్తి అవగాహన ఉంది. ఈ నేపథ్యంలోనే వారు అమిత్ షాతో సమావేశమయ్యారు. దీనికి అనవసరమైన రాజకీయ రంగు పులిమి.. పార్టీలో అంతర్గత విభేదాలు, సమన్వయ లోపాలు ఉన్నాయనే తప్పుడు కథనాలు సృష్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. మహాయుతిలో ఎన్సీపీ కీలక భాగస్వామి. సునేత్ర పవార్ నాయకత్వంలో పార్టీ ఐక్యంగా ఉంది'' అని ఉమేశ్ పాటిల్ పేర్కొన్నారు.

ఢిల్లీలో గ్రీన్ క్రాకర్స్కు 'సుప్రీం' అనుమతి

ఢిల్లీ, నవంబర్ 2: దీపావళి పండగ నేపథ్యంలో ఢిల్లీ- ఎన్సీఆర్ పరిధిలో గ్రీన్ క్రాకర్స్ కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. నవంబర్ 7, 8వ తేదీల్లో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు, రాత్రి 8 నుంచి 10 గంటల వరకు మాత్రమే బాణసంచా కాల్చేందుకు అనుమతించాలని అధికారులను ఆదేశించింది. ఆసుపత్రులు, నర్సింగ్ హోంలు, వృద్ధాశ్రమాలు, నోటిఫైడ్ సైలెన్స్ జోన్లకు 300 మీటర్ల పరిధిలో టపాసులు కాల్చొద్దని స్పష్టం చేసింది. బాణసంచా పరిశ్రమలకు గ్రీన్ క్రాకర్ల తయారీకి మాత్రమే అనుమతి ఉందని పేర్కొంది.



బేరియం కలిగిన బాణసంచా వాడకం, ఆమోదించని గ్రీన్ క్రాకర్లకు అనుమతి లేదని జస్టిస్ ఎం.ఎం.సుందరేశ్, జస్టిస్ పి.బి.వరాలే ధర్మాసనం పునరుద్ఘాటించింది. అదేవిధంగా ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో అక్రమ, కాలుష్యకారక టపాసుల దిగుమతులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. గతంలో విధించినట్లుగానే.. ఢిల్లీ-ఎన్సీఆర్ పరిధిలో టపాసులపై పూర్తి నిషేధాన్ని నవంబర్ 9 నుంచి తిరిగి అమలు చేయాలని అక్టోబర్ 29 నాటి తమ ఉత్తర్వుల్లో పేర్కొంది. సోమవారం ఈ ఉత్తర్వులు అందుబాటులోకి వచ్చాయి.

బిల్బోర్డ్స్ హ్యాక్.. నీలి చిత్రాల ప్రదర్శన..!

కైరో, నవంబర్ 2: బహిరంగ ప్రదేశాల్లో ప్రకటనలను ప్రదర్శించే బిల్బోర్డ్స్పై ఒక్కసారిగా నీలి చిత్రాలు దర్శనమిచ్చాయి..! దాంతో నడిరోడ్డుపై వెళ్లున్న ప్రజలంతా ఒక్కసారిగా షాక్కు గురయ్యారు. యాడ్ ఏజెన్సీ సంస్థలు కంగుతిన్నాయి. ఐదు దేశాల్లో ఈ పరిస్థితి కనిపించడం సంచలనంగా మారింది.



ఈజిప్ట్, మలేషియా, బ్రెజిల్, చైనా, ఇరాక్ దేశాల్లోని బిల్బోర్డ్స్ను గతవారం హ్యాకర్లు హైజాక్ చేశారు. బహిరంగ ప్రదేశాల్లో స్క్రీన్లపై ప్రకటనల స్థానంలో అశ్లీల చిత్రాలు దర్శనమిచ్చాయని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈజిప్ట్ రాజధాని కైరోలో అత్యంత రద్దీగా ఉండే రహదారిపై ఉన్న బిల్బోర్డ్స్పై కనిపించిన దృశ్యాలు వాహనదారులను ఒక్కసారిగా షాక్కు గురిచేశాయి. కొందరు ఆ దృశ్యాలను రికార్డు చేసి, సోషల్ మీడియాలో షేర్ చేయడంతో హ్యాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. బిల్బోర్డ్స్కు సంబంధించిన కంపెనీ వెబ్సైట్పై సైబర్ దాడి జరిగిందని, అనధికారిక ఫుటేజీ ఒకే సమయంలో పలు దేశాల్లో ప్రసారమైందని ఈజిప్ట్ ప్రభుత్వం వెల్లడించింది. దీనిపై దర్యాప్తు జరుగుతోందని చెప్పింది. అయితే కంపెనీ పేరు, ఆ దేశాల పేర్లను మాత్రం బయటపెట్టలేదు.

లోపాలున్న వ్యవస్థలను గుర్తించి, డిజిటల్ బిల్బోర్డ్స్లోకి చొరబడేందుకు కొన్ని గంటల సమయం మాత్రమే పట్టిందని టెలిగ్రామ్లో లీకర్స్పేరిట హ్యాకర్ల బృందం ప్రకటించుకుంది. ఎల్ఈడీ స్క్రీన్లకు కంటెంట్ను ప్రసారం చేయడానికి ఉపయోగించే సాఫ్ట్వేర్లోని లోపాలను వాడుకున్నట్లు చెప్పింది. మలేషియా, బ్రెజిల్లోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో యాడ్ సంస్థలు వెంటనే బిల్బోర్డ్లను స్విచ్ఛాఫ్ చేశాయి. తాము బిల్ బోర్డులను లక్ష్యంగా చేసుకున్నది డబ్బు కోసమో, బెదిరించడం కోసమో కాదని హ్యాకర్లు చెప్పడం గమనార్హం. వారు ప్రకటనల కంపెనీల భద్రతా చర్యలను ఎగతాళి చేశారు. మౌలిక సదుపాయాలపై లక్షల డాలర్లు ఖర్చు చేస్తున్నాయి కానీ.. ఇంటర్నెట్తో అనుసంధానించిన స్క్రీన్లను మాత్రం రక్షించుకోలేకపోతున్నాయని ఎద్దేవా చేశారు. తగిన భద్రత లేని స్క్రీన్లను హ్యాక్ చేయగలమని చూపించడమే తమ ఉద్దేశమని, చైనా, ఇరాక్లోని బిల్ బోర్డులను టార్గెట్ చేశామని చెప్పారు.

అమెరికాలో నిరసన చేస్తే ఊరుకుంటారా?

- ఇమ్రాన్ ఖాన్కు కోర్టు మందలింపు

ముంబయి, నవంబర్ 2: ప్రముఖ నటుడు ఆమిర్ ఖాన్ మేనల్లుడు, ఎన్నికల సంఘానికి (ఈసీ) వ్యతిరేకంగా నిరసనల్లో పాల్గొన్న నటుడు ఇమ్రాన్ ఖాన్పై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అమెరికా పౌరసత్వం కలిగిన ఆయన.. నవంబర్ 14లోగా భారత్ విడిచి వెళ్లాలని ఇటీవల ఫారిన్ రీజనల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, వీటిని సవాలు చేస్తూ ఇమ్రాన్ దాఖలు చేసిన పిటిషన్ను విచారించిన న్యాయస్థానం ఈసీకి వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నందుకు ఇమ్రాన్ ఖాన్ బాంబే హైకోర్టుకు బేషరతుగా క్షమాపణలు చెప్పారు. తాను అమెరికాలో జన్మించి, పుట్టుకతోనే అమెరికన్ పౌరసత్వం పొందినప్పటికీ.. తన జీవితమంతా భారత్లోనే గడిపానని పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న ఏ నిరసన సంస్థతో గానీ, వ్యక్తులతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనబోనని హామీ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనడానికి క్షమాపణను అనుమతిగా భావించవద్దని స్పష్టం చేసింది. సెలబ్రిటీ హోదాలో ఉన్న వారి మాటలకు అభిమానులు, ప్రజలు ఆకర్షితులవుతారని పేర్కొంది. విదేశీయుల పట్ల భారత దేశ వైఖరి గురించి ప్రస్తావిస్తూ.. ఇక్కడి ప్రజలు 'వసుధైవ కుటుంబకం' సూత్రాన్ని విశ్వసిస్తారని తెలిపింది. అయినప్పటికీ ఓసీఐ కార్డుదారులు భారత పౌరులకు కేటాయించిన రాజకీయ హక్కులను వినియోగించుకోలేరని పునరుద్ఘాటించింది. తదుపరి విచారణను డిసెంబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు 'లీవ్ ఇండియా' నోటీసు గడువును పొడిగిస్తున్నట్లు తెలిపింది.



అమెరికాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓ భారత పౌరుడు నిరసన తెలిపితే ఊరుకుంటారా అని ప్రశ్నించింది. అలా చేసిన భారతీయులను వెంటనే ఫ్లైట్ ఎక్కించి మరీ వెనక్కి పంపించేసేవారని కోర్టు వ్యాఖ్యానించింది. ర్యాలీలో పాల్గొన్న విషయంపై మీరు కోర్టుకు స్పష్టమైన హామీ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొంది. 'చాలా ఏళ్లుగా భారత్లో ఉండడం వల్ల మీరు భారతీయుడు కాదనే విషయాన్ని మరిచిపోయి ఉంటారు. కానీ నిజమేమింటే మీరు ఓసీఐ కార్డుదారులు. కాబట్టి భారత పౌరుడిలా వ్యవహరించలేరు. సర్ ప్రక్రియ గురించి మాట్లాడటానికి.. దానికి వ్యతిరేకంగా జరిగే ఆందోళనల్లో పాల్గొనడానికి మీకు ఎటువంటి హక్కు లేదు. మీ జీవితంలో ఎక్కువ భాగం భారత్లోనే గడిపానని చెబుతున్నారు. బాలీవుడ్లో నటుడిగా స్థిరపడ్డారు. అయినా కూడా ఎందుకు ఇంకా భారత పౌరసత్వాన్ని స్వీకరించట్లేదు?'' అని ధర్మాసనం ఇమ్రాన్ను ప్రశ్నించింది.

సీఈసీకి వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో పాల్గొన్నందుకు ఇమ్రాన్ ఖాన్ బాంబే హైకోర్టుకు బేషరతుగా క్షమాపణలు చెప్పారు. తాను అమెరికాలో జన్మించి, పుట్టుకతోనే అమెరికన్ పౌరసత్వం పొందినప్పటికీ.. తన జీవితమంతా భారత్లోనే గడిపానని పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న ఏ నిరసన సంస్థతో గానీ, వ్యక్తులతో గానీ తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొనబోనని హామీ ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేశారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. భవిష్యత్తులో ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొనడానికి క్షమాపణను అనుమతిగా భావించవద్దని స్పష్టం చేసింది. సెలబ్రిటీ హోదాలో ఉన్న వారి మాటలకు అభిమానులు, ప్రజలు ఆకర్షితులవుతారని పేర్కొంది. విదేశీయుల పట్ల భారత దేశ వైఖరి గురించి ప్రస్తావిస్తూ.. ఇక్కడి ప్రజలు 'వసుధైవ కుటుంబకం' సూత్రాన్ని విశ్వసిస్తారని తెలిపింది. అయినప్పటికీ ఓసీఐ కార్డుదారులు భారత పౌరులకు కేటాయించిన రాజకీయ హక్కులను వినియోగించుకోలేరని పునరుద్ఘాటించింది. తదుపరి విచారణను డిసెంబర్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటి వరకు 'లీవ్ ఇండియా' నోటీసు గడువును పొడిగిస్తున్నట్లు తెలిపింది.

మా షరతులు నెరవేరితే

రెండు రోజుల్లోనే హర్మూజ్ తెరుస్తాం


ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ



టెహ్రాన్, నవంబర్ 2: అమెరికా తమ షరతులను అమలు చేస్తే రెండు రోజుల్లోగా హర్మూజ్ జల సంధిని తిరిగి తెరవాలనే ప్రతిపాదనపై ఖతార్ మధ్యవర్తులతో చర్చలు కొనసాగుతున్నాయని ఇరాన్ ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ చెప్పినట్లు అల్ జజీరా పేర్కొంది. ఈ వ్యూహాత్మక జలమార్గాన్ని తిరిగి తెరవడానికి ప్రతిపాదించిన అమలు కాలాన్ని 5 రోజుల నుంచి 2 రోజులకు తగ్గించడానికి ఖతార్తో చర్చలు ఫలిస్తున్నాయని అరాగ్చీ చెప్పారు.

ఒక్కసారిగా అణుభయం.. రష్యాలో రేడియేషన్ అలర్ట్

మాస్కో, నవంబర్ 2: రష్యాను ఒక్కసారిగా అణుభయాలు ముసిరాయి. రేడియేషన్ అలర్ట్లు రావడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. దాంతో అప్రమత్తమై ప్రభుత్వం దర్యాప్తు చేపట్టగా.. అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఉక్రెయిన్-రష్యా మధ్య ఖేర్సన్ ప్రాంతంలో కాల్పుల విరమణ ముగిసిన తర్వాత కొన్ని గంటల వ్యవధిలోనే తమ దేశంలోని అలర్ట్ సిస్టమ్స్ సైబర్ దాడికి గురయ్యాయని రష్యా, ఉక్రెయిన్ ప్రకటించాయి. తమ ఎమర్జెన్సీ మంత్రిత్వ శాఖకు చెందిన మొబైల్ యాప్ ఈ దాడికి గురైందని రష్యా వెల్లడించింది. బయటి దేశాల నుంచి వచ్చే డ్రోన్ దాడుల ముప్పు నుంచి ప్రజలను ఎప్పటికప్పుడు ఈ యాప్ అప్రమత్తం చేస్తుంటుంది. ఈ యాప్లోకి సైబర్ నేరగాళ్లు చొరబడి.. ప్రజలకు అణు దాడి హెచ్చరికలు పంపడం తీవ్ర ఆందోళనకు దారితీసింది. ''రష్యా అత్యవసర మంత్రిత్వ శాఖకు చెందిన మొబైల్ అప్లికేషన్పై భారీ సైబర్ దాడి జరిగింది. ఈ దాడికి పాల్పడినవారు ప్రజలకు తప్పుడు సమాచారం పంపుతున్నారు'' అని ఆ శాఖ అధికారులు సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఈ యాప్లోకి సైబర్ నేరగాళ్లు చొరబడి.. రేడియేషన్, రసాయన, అణు ముప్పు గురించి తప్పుడు హెచ్చరికలు పంపారు. దీనికి ఉక్రెయిన్ కారణమని రష్యా అధికారులు అనుమానిస్తున్నారు.



ఉక్రెయిన్ ఎయిర్ అలర్ట్ యాప్ కూడా హ్యాక్కు గురైంది. లౌడ్ స్పీకర్ల వ్యవస్థను హ్యాకర్లు లక్ష్యంగా చేసుకున్నారు. దాంతో తప్పుడు హెచ్చరికలు వెలువడ్డాయి. ప్రజలు ఆందోళన చెందొద్దని, ఎలాంటి ముప్పు లేదని ఆ దేశ ఎయిర్ఫోర్స్ అప్రమత్తం చేయడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం జాతీయ హెచ్చరిక వ్యవస్థ సాధారణ స్థితిలోనే పనిచేస్తోందని ఉక్రెయిన్ ప్రభుత్వం తెలిపింది.

1983లో అమెరికా-సోవియట్ యూనియన్ మధ్య ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోన్న సమయంలో కూడా ఇలా ఒక తప్పుడు అలర్ట్ వచ్చింది. అమెరికా ఒక ఖండాంతర క్షిపణి, ఆ వెంటనే మరో నాలుగు క్షిపణులను ప్రయోగించిందని ఆ అలర్ట్ సారాంశం. సోవియట్ యూనియన్లో ముందస్తు అణు హెచ్చరికలు పంపే కమాండ్ సెంటర్లో డ్యూటీ ఆఫీసర్ స్టానిస్లావ్ పెట్రోవ్ ఈ హెచ్చరికలను అనుమానించారు. సిస్టమ్లో లోపం ఉందని గుర్తించారు. అలా కాకుండా ఆయన ఉన్నతస్థాయి అధికారులకు చెప్పి ఉంటే.. పరిస్థితి అదుపుతప్పి పూర్తిస్థాయి అణుయుద్ధానికి దారితీసి ఉండేదని అప్పట్లో పలువురు పేర్కొన్నారు. అయితే.. వాతావరణంలో మార్పుల కారణంగా సాంకేతిక లోపంతో ఆ ఆలర్ట్ వచ్చినట్లు తర్వాత నిర్ధరణ అయింది. అంతకు కొన్నేళ్ల ముందు కూడా అమెరికా కమాండ్ సెంటర్ కంప్యూటర్లలో పొరపాటు వల్ల ఇదే తరహా వార్నింగ్ వచ్చింది. సోవియట్ యూనియన్ అణుదాడికి దిగుతున్నట్లు హెచ్చరికలు రావడంతో అమెరికా యుద్ధ విమానాలను రంగంలోకి దింపింది కూడా. కానీ అలర్ట్ సిస్టమ్లోని తప్పిదాన్ని గుర్తించి వెనక్కి తగ్గింది.

మున్సిపల్ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి



హుజూర్‌నగర్, నవంబర్ 2(మనం న్యూస్): అక్రమ రిజిస్ట్రేషన్ల కొరకు రెండు ఎన్ ఓ సి లు ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ నాయకులు ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, హుజూర్ నగర్ పట్టణం లో ఉన్న సర్వే నంబర్ 281 నందు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం కోసం ఉద్దేశ్య పూర్వకంగా రెండు ఎన్ ఓ సి లు ఇచ్చారని,281 సర్వే నంబర్ నందు ఎ. 12.33 కుంటలు ఆర్ ఎస్ ఆర్ ఉందని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వారికి, రికార్డులో ఉన్న భూమి కాకుండా ఆర్ ఎస్ ఆర్ సరిపోయిందని , వీరి భూమి కలిపితే ఆర్ ఎస్ ఆర్ ఎక్కువ అవుతున్నది మున్సిపల్ కమిషనర్ ఎన్ ఓ సి ద్వారా ఒకరి భూమిని ప్రొహిబిటెడ్ లో ఉంచి వీరు అక్రమ రిజిస్ట్రేషన్ చేయడం కొరకు సహకరించారని పేర్కొన్నారు. ఒకే దరఖాస్తుకు 2 ఎన్ ఓ సి లు ఇవ్వడానికి కారణం తెలుసుకోవాలని, ఉద్దేశ్య పూర్వకంగా అక్రమ రిజిస్ట్రేషన్ కి సహకరించి దేవాదాయ భూముల ఆక్రమణ చర్యలకు కారణమైన మున్సిపల్ కమిషనర్ మీద చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా ప్రజావాణిలో వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. వెంటనే శాఖ పరమైన చర్యలు కమిషనర్ పై తీసుకోకుంటే పార్టీ తరపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ బిజెపి జిల్లా నాయకులు బెల్లంకొండ నరేష్, కంటు నాగరాజు, కొప్పెర సాయిరాం, విజయ్, చిలకరాజు సైదులు, ములకలపల్లి నరేష్, సీనియర్ రిపోర్టర్ గొట్టే వెంకట్ యాదవ్, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

తుపాను ఎఫెక్ట్ పేట జిల్లాకు హై అలర్ట్

గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం
అధికారులతో కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం
ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన





సూర్యాపేట, నవంబర్ 03 (మనం ప్రతినిధి): బంగాళాఖాతంలో ఏర్పడుతున్న తుపాను ప్రభావం సూర్యాపేట జిల్లాపై ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. జిల్లాలో బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసినట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో పాటు క్షేత్రస్థాయి సిబ్బందితో కలెక్టర్ అత్యవసర వెబెక్స్ సమావేశం నిర్వహించారు. తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

గంటకు 80 కిలోమీటర్ల వేగంతో గాలులు

తుపాను ప్రభావంతో జిల్లాలో గాలుల వేగం క్రమంగా పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్లు, అర్ధరాత్రి 55 నుంచి 65 కిలోమీటర్లు, మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని సమావేశంలో వివరించారు. తుపాను తీరం దాటే ప్రభావం జిల్లాపై పడే అవకాశం ఉన్నందున ముఖ్యంగా దక్షిణ, నైరుతి ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. కోదాడ, హుజూర్‌నగర్ ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు.

లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా..

లోతట్టు ప్రాంతాలు, వరద ముంపు గ్రామాలు, బలహీనమైన భవనాలను గుర్తించి అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. గుడిసెలు, తాత్కాలిక షెడ్లలో నివసించే వారిని పక్కా భవనాలకు తరలించాలన్నారు. ప్రతి గ్రామంలో ఎత్తైన ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ భవనాన్ని సురక్షిత ఆశ్రయ కేంద్రంగా గుర్తించాలని సూచించారు. వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. వాగులు, వంకలు, బ్రిడ్జిలు, కాజ్‌వేలపై వరద ప్రవాహం ఉంటే రాకపోకలను నిలిపివేయాలని చెప్పారు.

స్కూళ్లకు ముందస్తు ఆదేశాలు...

విద్యార్థుల భద్రత దృష్ట్యా మధ్యాహ్న భోజనం తర్వాత స్కూళ్లకు సెలవు ప్రకటించి పిల్లలను ఇళ్లకు పంపించాలని విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు టీచర్లు కూడా ఇంటికి వెళ్లాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలను సురక్షితంగా ఇళ్లకు చేర్చాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు చెప్పారు. హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లలో విద్యార్థులకు ఆహారం, తాగునీరు, రక్షణ కల్పించాలని ఆదేశించారు.

24 గంటలు అందుబాటులో అధికారులు

రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీరాజ్, వైద్య, వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్లు, చెరువులు, కట్టలు, కాల్వల నీటిమట్టాలను ఇరిగేషన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాల న్నారు. విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే వెంటనే పునరుద్ధరించేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాలని సూచించారు. రోడ్లపై చెట్లు కూలినా, వరదలతో రాకపోకలకు అంతరాయం కలిగినా వెంటనే స్పందించేందుకు జేసీబీలు, ఇసుక బస్తాలు, ఇతర సామగ్రిని సిద్ధంగా ఉంచాలన్నారు. ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.

గంటగంటకు పరిస్థితిపై అప్రమత్తం నివేదిక

జిల్లాలో పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి కీలక శాఖ నుంచి ఒక అధికారిని కంట్రోల్ రూమ్లో 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని సూచించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రతి గంటకు పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఫోన్ నెట్వర్క్, ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడితే పోలీస్ కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా సమాచారాన్ని జిల్లా కేంద్రానికి చేరవేయాలని సూచించారు. తుపాను వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ నరసింహా, అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, వెంకటరమణ, డీఈఓ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ డిడి శ్రీనివాసరావు, డిఎస్ఓ మోహన్ బాబు, ఆర్టీవో పురుషోత్తం రెడ్డి, డిఐఈఓ సులోచన రాణి, ఆడిట్ ఆఫీసర్ శ్యామ్, డిటిడిఓ ఇరిగేషన్ ఫైర్ ఇతర సంబంధిత శాఖలు తదితరులు పాల్గొన్నారు.

నీలా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని బోధన్ డిపో మేనేజర్‌కు వినతి



- విద్యార్థులు, గ్రామ ప్రజల ప్రయోజనాలే లక్ష్యంగా సర్పంచ్ క్యాతం యోగేష్ చొరవ
- పాలకవర్గ సభ్యులతో కలిసి డిపో మేనేజర్‌ను కలిసిన సర్పంచ్

రెంజల్, నవంబర్ 2(మనం న్యూస్): రెంజల్ మండలంలోని నీలా గ్రామంలోకి ఆర్టీసీ బస్సులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ సర్పంచ్ క్యాతం యోగేష్తో పాటు పాలకవర్గ సభ్యులు బోధన్ ఆర్టీసీ డిపో మేనేజర్ను కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ఉద్యోగులు, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు సమయానికి చేరుకోవడంతో పాటు వివిధ పనుల నిమిత్తం బోధన్, ఇతర ప్రాంతాలకు వెళ్లే గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులో ఉండేలా నీలా గ్రామంలోకి ఆర్టీసీ బస్సులను నడపాలని కోరారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా తమ పాలకవర్గం కృషి చేస్తుందని సర్పంచ్ క్యాతం యోగేష్ తెలిపారు. విద్యార్థులు, గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని బస్సు సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్ను కోరినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తమ పాలకవర్గం ప్రాధాన్యత ఇస్తుందని, నీలా గ్రామంలోకి బస్సులు నడిచేలా సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతామని పేర్కొన్నారు.

వర్షాకాల అత్యవసర చర్యలకు మున్సిపాలిటీ సిద్ధం

భారీ వర్షాల నేపథ్యంలో ప్రత్యేక ఎమర్జెన్సీ బృందాల ఏర్పాటు
పగలు రాత్రి రెండు షిఫ్టుల్లో అధికారులకు విధుల కేటాయింపు
జేసీబీలు ట్రాక్టర్లు పారిశుధ్య సిబ్బందితో ముందస్తు ప్రణాళిక



హుజూర్ నగర్, నవంబర్ 2 (మనం న్యూస్): వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు హుజూర్నగర్ మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ కె. సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక అత్యవసర విభాగాన్ని ఏర్పాటు చేస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు.తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన సంచాలకులు, సూర్యాపేట జిల్లా కలెక్టర్, జిల్లా అదనపు కలెక్టర్ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. వర్షాల సమయంలో పారిశుధ్య సమస్యలు, రహదారులపై నీరు నిలిచిపోవడం, డ్రైనేజీలలో అడ్డంకులు, ఇతర అత్యవసర పరిస్థితులను తక్షణమే పరిష్కరించేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు.

రెండు షిఫ్టుల్లో అత్యవసర బృందాలు...

అత్యవసర సేవల కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మొదటి బృందం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు, రెండో బృందం సాయంత్రం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు విధులు నిర్వహిస్తుంది. ఈ బృందాల్లో శానిటరీ జవాన్లు, పారిశుధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్లను నియమించారు.

జేసీబీ ట్రాక్టర్లతో సిద్ధం...

భారీ వర్షాల సమయంలో సహాయక చర్యలు వేగవంతం చేసేందుకు జేసీబీ, ట్రాక్టర్లు, అవసరమైన యంత్రాలు, ఇతర అత్యవసర సామగ్రిని అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అసిస్టెంట్ ఇంజనీర్ డి. వినోద్ కుమార్‌కు పగలు, రాత్రి వేళల్లో అత్యవసర బృందాలకు అవసరమైన వాహనాలు, యంత్రాలను సమకూర్చే బాధ్యతలు సోమవారం మున్సిపల్ కమిషనర్ సతీష్ కుమార్ అప్పగించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే స్వీకరించి పరిష్కరించేందుకు టౌన్ హాల్లో పునరావాస కేంద్రంతో పాటు కంట్రోల్ రూమ్/కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్లో పగలు, రాత్రి రెండు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం. అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎ. రాజశేఖర్ కంట్రోల్ రూమ్ పర్యవేక్షణ బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సంబంధిత అధికారులకు తెలియజేసి, సమస్యల పరిష్కారానికి సమన్వయం చేయడంతో పాటు చేపట్టిన చర్యలపై ఉన్నతాధికారులకు నివేదిక అందించనున్నారు. అలాగే అత్యవసర విధుల నిర్వహణ కోసం ప్రతిరోజూ ఆరుగురు కార్మికులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.వర్షాల సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ఎలాంటి అత్యవసర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ కె. సతీష్ కుమార్ ఆదేశించారు.



ప్రజా ఫిర్యాదులపై వేగంగా పోలీస్ సేవలు

సూర్యాపేట, నవంబర్ 2 (మనం ప్రతినిధి): ప్రజావాణి ఫిర్యాదులపై సత్వరమే పరిష్కరించే విధంగా చూడాలని జిల్లా ఎస్పీ కే నరసింహ అధికారులు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ నరసింహ స్వయంగా సమస్యలను తెలుసుకుని, వినతులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అందించే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను స్పష్టం చేశారు. ప్రజలకు అవసరమైన సేవలు, తక్షణ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు.ప్రజా రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, సమస్యలు వచ్చినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

జర్నలిస్ట్ ఎదుల శేఖర్‌ను పరామర్శించిన జర్నలిస్టులు



కల్వకుర్తి నవంబర్ 2(మనం న్యూస్): కల్వకుర్తి పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన జర్నలిస్టు,డాన్స్ మాస్టర్ ఏదుల శేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికావడంతో కాలుకు గాయమై శస్త్రచికిత్స చేయించుకుని ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జాతీయ కౌన్సిల్ సభ్యులు గోలి సుదర్శన్ రెడ్డి సోమవారం సీనియర్ జర్నలిస్టులు కృష్ణయ్య, దుబ్బ నాగేష్, కస్తూరి శ్రీనివాస్,రాంచందర్, జహీర్,లతో కలిసి ఎదుల శేఖర్ నివాసానికి వెళ్లి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎదుల శేఖర్ వైద్య ఖర్చుల నిమిత్తం ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి సుదర్శన్ రెడ్డి తన వ్యక్తిగతంగా రూ.5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎదుల శేఖర్ ను ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకుని తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆకాంక్షించారు.కష్టకాలంలో జర్నలిస్టులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా గోలి సుదర్శన్ రెడ్డి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజన్న,నరేష్ గౌడ్,సాజిద్,హబీబ్, ఉన్నారు.

హోటళ్లలో రంగుల కల్తీ.. అపరిశుభ్రత తాండవం!

అపరిశుభ్రతపై ఆహార భద్రత శాఖ తనిఖీలు,15 కిలోల నిల్వ ఆహారం ధ్వంసం
అనుమతిలేని రంగులు వినియోగిస్తే కఠిన చర్యలు: ఆహార భద్రత అధికారి విక్రమ్
అల్ సుభాన్ రెస్టారెంట్లో నిబంధనలకు విరుద్ధంగా కృత్రిమ రంగుల వినియోగం గుర్తింపు
వంటశాలలో అపరిశుభ్రత.. సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతలోనూ లోపాలు





కామారెడ్డి, నవంబర్ 2 (మనం బ్యూరో): ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలనే లక్ష్యంతో ఆహార భద్రత శాఖ అధికారులు రెస్టారెంట్లు, ఆహార విక్రయ కేంద్రాలపై తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పలు హోటళ్లలో ఆహార తయారీ విధానం, వంటశాలల పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా కృత్రిమ ఆహార రంగులు వినియోగిస్తున్నట్లు గుర్తించడంతో పాటు అపరిశుభ్రతకు సంబంధించిన లోపాలను గుర్తించారు. కామారెడ్డి పట్టణంలోని అల్ సుభాన్ రెస్టారెంట్ను ఆహార భద్రత అధికారి విక్రమ్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చికెన్ కూరలు, వేయించిన అన్నం తదితర వంటకాల తయారీలో అనుమతిలేని కృత్రిమ ఆహార రంగులు వినియోగిస్తున్నట్లు గుర్తించారు. వంటశాల అపరిశుభ్రంగా ఉండటం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించకపోవడం, వంట సిబ్బంది తలకు కవర్లు, చేతులకు గ్లౌజులు, ఏప్రాన్లు ధరించకపోవడం వంటి లోపాలు బయటపడ్డాయి.

వినియోగానికి పనికిరాని ఆహార పదార్థాల ధ్వంసం

మానవ వినియోగానికి పనికిరాని సుమారు 15 కిలోల నిల్వ ఆహార పదార్థాలను అధికారులు అక్కడికక్కడే ధ్వంసం చేశారు. అనుమానిత ఆహార పదార్థాల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం ప్రయోగశాలకు పంపించారు. సంబంధిత సంస్థకు ఆహార భద్రత, ప్రమాణాల చట్టం-2006లోని సెక్షన్ 32 ప్రకారం నోటీసు జారీ చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఎస్ఎస్ఎస్ టిఫిన్ సెంటర్లోనూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అక్కడ వంటశాల అపరిశుభ్రంగా ఉండటంతో పాటు వ్యర్థాల నిర్వహణ సక్రమంగా లేదని గుర్తించారు. ఈ లోపాలను సరిదిద్దుకోవాలని ఆదేశిస్తూ సంస్థ నిర్వాహకులకు మెరుగుదల నోటీసు జారీ చేశారు. అనుమానిత ఆహార నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ఈ సందర్భంగా ఆహార భద్రత అధికారి విక్రమ్ మాట్లాడుతూ., హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులు ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. వంటశాలలను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన ముడి పదార్థాలతోనే ఆహారాన్ని తయారు చేయాలని సూచించారు. వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ తల కవర్లు, చేతి తొడుగులు, ఏప్రాన్లు ధరించాలని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఆహార పదార్థాల్లో కృత్రిమ రంగులు కలిపితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రయోగశాల నివేదికల ఆధారంగా తదుపరి చర్యలు చేపడతామని వెల్లడించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

హోటళ్లు, రెస్టారెంట్లలో ఆహార పదార్థాలు కొనుగోలు చేసేటప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విక్రమ్ సూచించారు. అధికంగా కృత్రిమ రంగులు కలిపి ఆకర్షణీయంగా కనిపించే ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. ఆహార నాణ్యత, పరిశుభ్రతపై అనుమానాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి రైతు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోవాలి

మొబైల్ యాప్ ద్వారా రైతులకు స్వీయ నమోదు సౌకర్యం
ఫార్మర్ రిజిస్ట్రీ నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలి
జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి



ములుగు, నవంబర్ 2,మనం ప్రతినిధి: జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకొని ఫార్మర్ ఐడీ పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సూచించారు. ఇంకా నమోదు చేసుకోని రైతులను గుర్తించి, నమోదు ప్రక్రియను పూర్తి చేసుకునేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అగ్రిస్టాక్-ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు, జిల్లా టాస్క్ఫోర్స్ కమిటీ ఏర్పాటుపై జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావుతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఫార్మర్ రిజిస్ట్రీ, జిల్లా టాస్క్ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ చైర్మన్గా, జిల్లా వ్యవసాయ అధికారి కన్వీనర్గా, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సభ్యులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి రైతు ఫార్మర్ ఐడీ పొందేలా కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఫార్మర్ ఐడీ వివిధ శాఖల సేవలను పొందేందుకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే అంశంపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి లేదా మీసేవ కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్కు వెళ్లి ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకోవచ్చని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ ద్వారా రైతులు స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మొబైల్ యాప్ ద్వారా స్వీయ నమోదు చేసుకునే విధానాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వివరించారు. స్వీయ నమోదు విధానానికి సంబంధించిన వీడియోను వివిధ శాఖల అధికారులు, రైతుల వాట్సాప్ గ్రూపుల్లో విస్తృతంగా పంచుకోవాలని సూచించారు. ఇంకా నమోదు చేసుకోని ప్రతి రైతుకు సమాచారం చేరవేసి, ఫార్మర్ రిజిస్ట్రీ నమోదులు పెరిగేలా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ముక్తిశ్వరుని సన్నిధిలో మహా సిఎస్ పూజలు



భూపాలపల్లి నవంబర్ 2 మనం ప్రతినిధి: మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) రాజేష్ అగర్వాల్, గడ్చిరోలి జిల్లా కలెక్టర్ అవిశాంత్ లు సోమవారం కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న వారికి అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం బాలాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు. అభిషేక మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందించి, స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించారు. సరస్వతీ పుష్కర ఘాట్ను సందర్శించారు. ఈ సందర్భంగా రాబోయే గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ప్రాధాన్యత గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వారికి వివరించారు. అనంతరం పునర్నిర్మాణంలో ఉన్న శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి, పనులు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

సింగరేణిలోని ఐదు గనులకు జాతీయస్థాయిలో

ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులు

కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి చేతుల మీదుగా అవార్డుల ప్రధానం

చక్కని పనితీరుతో మరిన్ని అవార్డులు సాధించాలి..

కార్మికులకు పిలుపునిచ్చిన సీఎండీ బుద్ధ ప్రకాష్ జ్యోతి

అభినందనలు తెలిపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క



మంచిర్యాల, నవంబర్ 02 (మనం ప్రతినిధి): ఉత్తమ మైనింగ్ పద్ధతుల అమలు, పర్యావరణ హిత చర్యలు, కార్మికుల సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ఉత్తమ కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థ.. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జాతీయస్థాయిలో 5 బొగ్గు గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ను సాధించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. సోమవారం ఛత్తీస్గఢ్ రాష్ట్రం రాయ్పూర్లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే చేతుల మీదుగా.. సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి ఈ అవార్డులను అందుకున్నారు.

ప్రతిష్టాత్మక ఫైవ్ స్టార్ రేటింగ్ అవార్డులను అందుకున్న గనులలో.. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కేఎన్టీ, ఆర్కే-6 ఇంక్లైన్, సత్తుపల్లి ఏరియాకు చెందిన జేవీఆర్ ఓసీ-2, బెల్లంపల్లి ఏరియాకు చెందిన ఖైరీగూడ ఓసీ, రామగుండం-3కి చెందిన ఆర్జీఓసీ-1 గనులు ఉన్నాయి.

కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రతీ ఏడాది దేశంలో అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ను ఇస్తుంది. అత్యుత్తమ స్టార్ రేటింగ్ సాధించిన గనుల యాజమాన్యాలను అభినందిస్తూ అవార్డులను.. అందిస్తూ ఉంటారు. ఇలా స్టార్ రేటింగ్ ఇవ్వడం కోసం బొగ్గు గని పనితీరు, రక్షణ చర్యలు, నిర్వహణ, సౌకర్యాలు, పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం వంటి 84 అంశాలను పరిగణనలోకి తీసుకుని మార్కులను కేటాయిస్తారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రమాణాలు నెలకొల్పి ఉన్న గనులలో పై 84 అంశాలను కేంద్ర బొగ్గు శాఖ నుంచి వచ్చిన పరిశీలక బృందం ప్రత్యక్షంగా పరిశీలించి మూల్యాంకనం జరుపుతుంది. ప్రాథమిక మూల్యాంకనం తర్వాత వీటి నుంచి అత్యుత్తమ గనులను ఎంపిక చేస్తారు. ఇలా ఎంపిక చేసిన వాటిలో ఇంకా అత్యుత్తమమైన వాటిని మరో కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. మొత్తం 100 మార్కుల్లో 91 కన్నా ఎక్కువ మార్కులు సాధించిన గనులకు ఫైవ్ స్టార్ రేటింగ్ ఇస్తారు. ఈ విధంగా సింగరేణి సంస్థలో ఈసారి ఐదు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడం అభినందనీయం.

ఈ గనుల నిర్వహణ, పర్యావరణ చర్యలు, సంక్షేమ కార్యక్రమాలు, ఉత్పత్తి సాంకేతికత వంటి అంశాలలో ఉత్తమ ప్రమాణాలు పాటిస్తున్నందు వల్లే ఈ అవార్డులు సాధించుకోవడం జరిగింది. దీనిపై సీఎండీ బుద్ధప్రకాష్ జ్యోతి హర్షం వ్యక్తం చేశారు. గనుల యాజమాన్యాలకు, కార్మికులకు తన అభినందనలు తెలిపారు. సింగరేణిలో ఐదు గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించడంపై సింగరేణి అధికారులు, ఉద్యోగులు, సిబ్బందిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అభినందించారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరిన్ని గనులు ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించి రాష్ట్ర ప్రతిష్టను పెంచాలన్నారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో బొగ్గు మంత్రిత్వ శాఖ అడిషనల్ సెక్రెటరి కుమార్ ఝా, కోల్ కంట్రోలర్ సతీష్ కుమార్, కోల్ ఇండియా సీఎండీ సాయిరాం, సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కే. వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ (కోఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) బి.శ్రీనివాస్, రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ ఎస్.మధుసూదన్, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ ఎం.శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా ఏజీఎం నరేందర్, సత్తుపల్లి జేవీఆర్ ఓసీ2 మేనేజర్ రాజేశ్వర్, ఆర్కే న్యూటెక్ మేనేజర్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు హెల్ప్డెస్క్ సేవలు వినియోగించుకోవాలి



- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి

ములుగు, నవంబర్ 2,మనం ప్రతినిధి: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేర్ల నమోదుకు అవసరమైన సమాచారం, మార్గదర్శకత్వం కోసం హెల్ప్డెస్క్ సేవలను వినియోగించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సి.హెచ్. మహేందర్ జి సూచించారు. సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్లో ఖమ్మం-వరంగల్-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్ల జాబితా తయారీకి సంబంధించి ఏర్పాటు చేసిన హెల్ప్డెస్క్ను జిల్లా కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు పట్టభద్రులకు ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు హెల్ప్డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దరఖాస్తు విధానం, ఓటర్ల జాబితాకు సంబంధించిన వివరాలను తెలుసుకోవడంతో పాటు నమోదు ప్రక్రియపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని పేర్కొన్నారు. అర్హులైన పట్టభద్రులు అవసరమైన వివరాలను తెలుసుకొని, నిర్ణీత నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రాజ్కుమార్, సూపరింటెండెంట్ సలీం, డిప్యూటీ తహసీల్దార్ నీతీష్, సీనియర్ అసిస్టెంట్ నాగేశ్, జూనియర్ అసిస్టెంట్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంక్షేమ పథకాలు మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యం



- స్థానిక తహసిల్దార్ తోట రవీందర్

మంగపేట, నవంబర్ 2,మనం ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం, జిల్లా పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు, మండల పార్టీ అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఉపదేశంతో సోమవారంరోజు మంగపేట మండల కేంద్రంలోని డీఆర్ సేల్స్ డిపో వద్ద ఈరోజు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో,ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక తహసీల్దార్ (ఎమ్మార్వో) తోట రవీందర్ అధికారుల సమక్షంలో రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందని తెలిపారు.ప్రజా సంక్షేమం,ప్రజల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే ఉద్దేశంతో వాటిని ప్రజల గడపగడపకు చేర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే సన్న బియ్యం పంపిణీతో పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు చాద మల్లయ్య, డాక్టర్ శ్రీనివాస్, ప్రసాద్,చాద శేఖర్ కార్యకర్తలు, సంబంధిత అధికారులు, రేషన్ కార్డుదారులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యం



- ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

భూపాలపల్లి, నవంబర్ 2 మనం ప్రతినిధి: భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును ఆయన శ్రద్ధగా విని, సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేదా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత చేరువగా ఉండి శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆయన తెలిపారు.

ప్రజా నాయకుడు త్వరగా కోలుకోవాలి



- బీఆర్ఎస్ శ్రేణుల ఆకాంక్ష
- లక్ష్మణ్ బాబు ను పరామర్శించిన మంగపేట బీఆర్ఎస్ నాయకులు

ఏటూరునాగారం: నవంబర్ 2 మనం ప్రతినిధి: ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబుకి ప్రమాదవశాత్తు కాలు బెణకడం జరిగింది. హైదరాబాద్ లోని ఆసుపత్రిలో మెరుగైన వైద్య చికిత్స తీసుకుని ప్రస్తుతం ఏటూరునాగారంలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఈ విషయం తెలుసుకున్న మంగపేట మండల బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చెంది, జిల్లా నాయకులు తాటి కృష్ణ ఆధ్వర్యంలో వెంటనే ఆయన నివాసానికి తరలి వెళ్లి పరామర్శించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లక్ష్మణ్ బాబు నిత్యం ప్రజా సేవలో ఉండే వ్యక్తి అని, ఆయన ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని, మళ్ళీ యధావిధిగా ప్రజల్లోకి వచ్చి ప్రజా సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఆయన పార్టీ శ్రేణులు ఆయన త్వరగా కోలుకుని తిరిగి మళ్లీ ప్రజాక్షేత్రంలో కి రావాలని ఆకాంక్షించారు.

అనంతరం తెలుగు సంప్రదాయం ప్రకారం ఆయనకు ఎలాంటి దుష్ట శక్తులు, అనారోగ్య సమస్యలు దరిచేరకూడదని బూడిద గుమ్మడికాయతో దిష్టి తీసిన తమ అభిమానాన్ని, ఆత్మీయతను చాటుకున్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజలందరికీ అందుబాటులో ఉండాలని వేడుకున్నారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:

జిల్లా నాయకులు తాటి కృష్ణ,తాడ్వాయి మాజీ ఎంపీపీ కొండూరి నరేష్, ఎలవర్తి శ్రీనివాస్, నూనె లింగయ్య,ఎండి యునిస్,ఎండి అయుబ్, దంతనపల్లి నరేందర్, చిట్టి మల్ల సమ్మయ్య, గాదె శ్రీనివాసాచారి, మల్ రెడ్డి సుధాకర్ రెడ్డి,ఎండీ రాజా సాహెబ్,మూగల రమేష్, తుక్కని శ్రీనివాస్,మూగల రాము,సుంకోజు ప్రశాంత్,కొలుకుల దేవా, నిమ్మగడ్డ ప్రవీణ్,గోగు లమూడి తంబి,గొడుగు నరేష్,దూలగొండ సాంబశివరావు,ఎర్ర వెంకటేష్,మంచాల నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రామన్న నాయ్ప హత్యాయత్నం చేసిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలి



పెద్ద గూడూరు, నవంబర్ 2(మనంన్యూస్): తెలంగాణ ఉద్యమకారుడు, జర్నలిస్ట్ బానోత్ రామన్న నాయ్ప హత్యాయత్నానికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఎల్హెచ్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద గూడూరు మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ ఉద్యమకారుడు, జర్నలిస్ట్ రామన్న నాయ్ప హత్యాయత్నం జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా నిందితులను పోలీసులు ఎందుకు అరెస్ట్ చేయడం లేదని ప్రశ్నించారు.ఒక జర్నలిస్ట్పై, తెలంగాణ ఉద్యమకారుడిపై హత్యాయత్నం జరిగితేనే పోలీసులు స్పందించకపోవడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులను తక్షణమే గుర్తించి అరెస్ట్ చేయాలని, బాధితుడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతులను భయభ్రాంతులకు గురిచేసే దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేయకపోతే ఎల్హెచ్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని గుగులోతు భీమా నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎల్హెచ్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు చందులాల్ నాయక్, ఎల్హెచ్పీఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ రాందాస్ నాయక్, ఎన్టీపీఎస్ జిల్లా అధ్యక్షులు వీరేష్ నాయక్, డీఎస్ ఎఫ్ఐ జిల్లా నాయకులు దేవేందర్, చందా,ఈశ్వర్, మల్లు, చంగ్లాల్, శీను నాయక్,శివవర్మ నాయక్,రాము,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి



- జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు

ములుగు,నవంబర్ 2,మనం ప్రతినిధి: ప్రజావాణిలో అందిన అర్జీలను పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. సోమవారం ములుగు జిల్లా సమీకృత కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులు తెలిపిన సమస్యలను విని, వారి దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అర్జీలను సంబంధిత శాఖలవారీగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కార చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ప్రజావాణిలో మొత్తం 20 అర్జీలు అందాయి. వీటిలో భూ సమస్యలకు సంబంధించి 8, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 11 అర్జీలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజన డిక్లరేషన్ అమలుపై సేవాలాల్ సేన సమరశంఖం



హైదరాబాద్, నవంబర్ 2(మనంన్యూస్): చేవెళ్ల వేదికగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గిరిజన డిక్లరేషన్ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సేవాలాల్ సేన ఉద్యమ బాట పట్టింది. గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు భూక్య సంజీవ్ నాయక్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గిరిజనుల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, అభివృద్ధి కోసం చేపట్టిన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు గత ఐదు రోజులుగా సేవాలాల్ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘గిరిజన గళం తండాలలో నిద్ర’ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో భారీ గిరిజన ర్యాలీ నిర్వహించారు. కల్వకుర్తి మున్సిపల్ పరిధిలోని భగత్సింగ్ తండా నుంచి బస్టాండ్ చౌరస్తా వరకు చేపట్టిన రోడ్షోలో భూక్య సంజీవ్ నాయక్ పాల్గొని గిరిజనులకు మద్దతుగా గళమెత్తారు. పెద్ద సంఖ్యలో గిరిజనులు ర్యాలీలో పాల్గొని తమ హక్కుల సాధనకు సంఘీభావం ప్రకటించారు.

ఈ సందర్భంగా భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలును విస్మరించిందని విమర్శించారు. చేవెళ్ల గిరిజన డిక్లరేషన్ కేవలం ఎన్నికల హామీగానే మిగిలిపోకూడదని అందులో పేర్కొన్న అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తూ వారి ఆశలను నీరుగార్చడం సరికాదన్నారు.

నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలి

ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలి

నియమ నిబంధనలకు విరుద్ధంగా బియ్యం విక్రయిస్తే చర్యలు

వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లులు అందించాలి

జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేని



ములుగు, నవంబర్ 2,మనం ప్రతినిధి: జిల్లాలో వ్యాపారులు నిర్ణీత ధరలకే బియ్యం విక్రయించాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేని ఒక ప్రకటనలో తెలిపారు. రైస్మిల్లర్లు, హోల్సేల్, రిటైల్ వ్యాపారులు బియ్యం ధరల పట్టికను వినియోగదారులకు స్పష్టంగా కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 26 కిలోల బస్తా విక్రయించే బియ్యానికి కిలోకు గరిష్ఠ రిటైల్ ధరలు బీపీటీ/కేఎన్ఎం రకానికి రూ.66, ఆర్ఎన్ఆర్/తెలంగాణ సోనాకు రూ.74, హెచ్ఎంటీ/జేఎస్ఆర్ రకానికి రూ.79గా పేర్కొన్నారు. ఆయా రకాల బియ్యాన్ని నిర్ణయించిన ధరలకు మించి విక్రయించరాదని స్పష్టం చేశారు.వినియోగదారుల నుంచి అధికంగా వసూలు చేయడం, తూకంలో తేడాలు చూపడం, నాణ్యతకు విరుద్ధంగా బియ్యం విక్రయించడం వంటి ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కొనుగోలుకు వినియోగదారులకు తప్పనిసరిగా బిల్లు అందించాలని వ్యాపారులకు సూచించారు.వినియోగదారులు బియ్యం కొనుగోలు సమయంలో ధర, తూకం, నాణ్యతను పరిశీలించి బిల్లు తీసుకోవాలని కోరారు. అధిక ధరలకు విక్రయించినా, ఇతర అక్రమాలను గుర్తించినా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడులు, మార్కెట్ అవకాశాలు



ములుగు, నవంబర్ 2,మనం ప్రతినిధి: మహిళా పారిశ్రామికవేత్తలకు పెట్టుబడులు, మార్కెట్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా పారిశ్రామికవేత్తల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (గిఉఉఇ)ను ఏర్పాటు చేసింది. డిసెంబరు 7 నుంచి 9 వరకు హైదరాబాద్లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు ముందుగా ఈ కౌన్సిల్ను ఏర్పాటు చేశారు. సోమవారం సచివాలయంలో తొలి సమావేశం నిర్వహించారు. మంత్రి సీతక్క అధ్యక్షతన, గిఉ ఏఖసీఈఓ సీత పల్లచోళ్ల కన్వీనర్గా కౌన్సిల్ పనిచేయనుంది. ఇందులో విధాన నిర్ణేతలు, మహిళా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

మహిళలు పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ వ్యాపారాలు నిర్వహిస్తున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వారికి పెట్టుబడులు, మార్కెట్లు, ప్రభుత్వ సహకారం అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా పారిశ్రామికతను సంక్షేమ కార్యక్రమంగా కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడే రంగంగా గుర్తించాలని పేర్కొన్నారు. మహిళా వ్యాపారవేత్తలకు ఎదురవుతున్న అడ్డంకుల తొలగింపునకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. మహిళా వ్యాపారవేత్తలకు పెట్టుబడులు, వినియోగదారులు, మార్కెట్లు, వ్యాపార నెట్వర్క్ను చేరువ చేయడంపై కౌన్సిల్ ప్రత్యేక దృష్టి సారించనుంది. కౌన్సిల్ సిఫారసులతో మహిళా పారిశ్రామిక రంగంపై ప్రత్యేక శ్వేతపత్రాన్ని గ్లోబల్ సమ్మిట్లో విడుదల చేయనున్నారు. గిఉ ఏఖ నోడల్ సంస్థగా వ్యవహరిస్తూ సిఫారసుల అమలుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేయనుంది



నమన్ ధిర్‌కు 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' మెడల్

క్రివీస్ తో ఐదు టీ20ల సిరీస్ లో దూకుడుగా ఆడిన నమన్ ధిర్ కు బీసీసీఐ 'ఇంపాక్ట్ ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' మెడల్ వరించింది. లోయర్ ఆర్డర్ లో దూకుడుగా ఆడి పరుగులు రాబట్టిన సంగతి తెలిసిందే. ఐదు మ్యాచుల్లో 200 స్ట్రైక్ రేట్ తో 138 పరుగులు చేశాడు. ఇందులో 13 ఫోర్లు, 8 సిక్స్ లు ఉన్నాయి. ఇక ఫీల్డర్ గానూ అద్భుతంగా క్యాచ్ లను అందుకొన్నాడు. ఈ మెడల్ ను అందజేసిన వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసింది.

షెడ్యూల్, లైవ్ స్ట్రీమింగ్ వివరాలు

న్యూజిలాండ్ తో టీ20 సిరీస్ ను 3-2తో గెలిచిన టీమిండియా కివీస్ గడ్డ మీద వన్డే సిరీస్ కు సిద్ధమైంది. ఇరుజట్ల మధ్య నవంబరు 4 నుంచి ఈ సిరీస్ మొదలుకానుంది. మరి ఇందుకు సంబంధించి పూర్తి షెడ్యూల్, వేదికలు, మ్యాచ్ టైమింగ్స్, జట్టు, లైవ్ స్ట్రీమింగ్ తదితర వివరాలు తెలుసుకుందాం!!

టీమిండియా వర్సెస్ న్యూజిలాండ్ వన్డే సిరీస్ షెడ్యూల్, వేదికలు

- ఐతొలి వన్డే.. నవంబరు 4 (బుధవారం)- ఆక్లాండ్, ఈడెన్ పార్క్
- ఐరెండో వన్డే.. నవంబరు 7 (శనివారం)- వెల్లింగ్ టన్, హెన్రీ స్టేడియం
- ఐమూడో వన్డే.. నవంబరు 10 (మంగళవారం)- హామిల్టన్, సెడాన్ పార్క్
- ఐనాలుగో వన్డే.. నవంబరు 13 (శుక్రవారం)- మౌంట్ మౌంగనూయ్, బే ఓవల్
- ఐఐదో వన్డే.. నవంబరు 15 (ఆదివారం)- మౌంట్ మౌంగనూయ్, బే ఓవల్.

మ్యాచ్ టైమింగ్స్

- ఐభారత కాలమానం ప్రకారం న్యూజిలాండ్-భారత్ వన్డే మ్యాచ్ లు ఉదయం 7.30 గంటలకు ఆరంభం.

లైవ్ స్ట్రీమింగ్ ఎక్కడంటే

- ఐసోనీ స్పోర్ట్స్ నెట్ వర్క్ (టీవీ), సోనీ లివ్ (డిజిటల్)



వన్డే సిరీస్ కు భారత్, న్యూజిలాండ్ జట్లు

టీమిండియా

మొదటి మూడు వన్డేలకు భారత జట్టు (అప్ డేట్)

శుబ్ మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), అక్షర్ పటేల్, నమన్ ధీర్, అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, రుతురాజ్ గైక్వాడ్, అర్ష్‌దీప్ సింగ్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, నితీశ్ రెడ్డి (మొదటి వన్డేకు మాత్రమే), అకిబ్ నబీ.

నాలుగు, ఐదో వన్డేలకు భారత జట్టు (అప్ డేట్)


శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, తిలక్ వర్మ, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్, వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, నమన్ ధీర్, అకిబ్ నబీ, గుర్నూర్ బ్రార్, రుతురాజ్ గైక్వాడ్, అర్ష్‌దీప్ సింగ్, కుమార్ కుషాగ్రా (వికెట్ కీపర్), మహ్మద్ సిరాజ్, యశ్ ఠాకూర్, కుల్దీప్ యాదవ్.

తొలి మూడు వన్డేలకు న్యూజిలాండ్ జట్టు

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), మైకేల్ బ్రేస్ వెల్, డెవాన్ కాన్వే, జేకబ్ డఫీ, మ్యాట్ ఫిషర్, మ్యాట్ హెన్రీ, కైలీ జెమీషన్, టామ్ లాథమ్ (వికెట్ కీపర్), డారిల్ మిచెల్, హెన్రీ నికోలస్, గ్లెన్ ఫిలిప్స్, టిమ్ సీఫర్ట్, నాథన్ స్మిత్, విల్ యంగ్, బ్లెయిర్ టిక్నర్.

మిగిలిన రెండు వన్డేలకు న్యూజిలాండ్ జట్టు

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైకేల్ బ్రేస్వెల్, క్రిస్టియన్ క్లార్క్, జేకబ్ డఫీ, మ్యాట్ ఫిషర్, డీన్ ఫాక్స్‌క్రాఫ్ట్, లాకీ ఫెర్గూసన్, మిచెల్ హే (వికెట్ కీపర్), నిక్ కెల్లీ, టిమ్ సీఫర్ట్ (వికెట్ కీపర్), బ్లెయిర్ టిక్నర్, విల్ యంగ్.



ఐపీఎల్ వేలంలో పేరు నమోదు చేసుకోనున్న పాక్ మాజీ క్రికెటర్?

పాకిస్థాన్ మాజీ పేసర్ మహ్మద్ ఆమిర్ ఐపీఎల్ లో ఆడేందుకు తనకు ఆసక్తి ఉందని ఎప్పట్నుంచో చెబుతున్నాడు. అయితే, అతడు పాక్ కు చెందినవాడు కావడంతో ఐపీఎల్ లో ఆడేందుకు అవకాశం లేదు. కానీ, 2027 వేలంలో తన పేరును నమోదు చేసుకొనేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. డిసెంబర్ రెండు లేదా మూడో వారంలో వేలం జరగనుంది. నవంబర్ 15లోగా పది ఫ్రాంచైజీలు తమ రిటైన్ జాబితాను వెల్లడించాల్సి ఉంది.

పూజా కార్యక్రమాలతో మొదలైన 'డేర్ డెవిల్'..



కోలీవుడ్ అజిత్ కుమార్, మాస్ డైరెక్టర్ అధిక్ రవిచంద్రన్ కాంబినేషన్ లో రాబోతున్న పవర్ ఫుల్ ప్రాజెక్ట్ 'డేర్ డెవిల్' . 'గుడ్ బ్యాడ్ అగ్లీ' తర్వాత వీరిద్దరి కాంబోలో వస్తున్న రెండో సినిమా కావడం వల్ల ఈ ప్రాజెక్ట్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈనేపథ్యంలో.. తాజాగా, ఈ మూవీ పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా ప్రారంభమైంది. ఈ వేడుకల్లో దర్శకుడు అధిక్ రవిచంద్రన్ ముహూర్తపు షాట్కు క్లాప్ కొట్టి షూటింగ్ ను అధికారికంగా షురూ చేశారు. ఇక ఇందులో రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ పాల్గొన్నారు. ఈ చిత్రంలో ఉన్నిముకుందన్, పార్తిబన్, రెడిన్ కింగ్స్లీ, ప్రభు, సునీల్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నట్లు మేకర్స్ స్పష్టం చేశారు. ఇక గత కొద్ది కాలంగా అజిత్ కుమార్ సరసన హీరోయిన్ ఎవరు నటిస్తున్నారనేదానిపై రకరకాల వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ నుంచి శ్రీలీల తప్పుకోగా, కొత్త భామ కోసం మేకర్స్ వెతుకుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. తాజాగా జరిగిన 'డేర్ డెవిల్' పూజా కార్యక్రమాల్లో శ్రీలీల పాల్గొనడంతో ఆ పుకార్లన్నింటికీ చెక్ పడినట్లయింది. ఇక ఈ సినిమాతో అజిత్ భార్య, అందాల నటి షాలిని 'బ్రేవ్ హార్ట్ ప్రొడక్షన్' బ్యానర్ ను స్థాపించి నిర్మాతగా ప్రయాణం స్టార్ట్ చేస్తుండటం విశేషం.

మెగా ఇంట్లో మోగనున్న పెళ్లి భాజాలు..



మెగా అభిమానులు ఎగిరి గంతేసే వార్త నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. మెగా మేనల్లుడు, యంగ్ హీరో సాయి దుర్గా తేజ్ త్వరలోనే ఒక ఇంటివాడు కాబోతున్నట్లు సోషల్ మీడియాలో పలు పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం.. నవంబర్ 5న అతికొద్ది మంది కుటుంబ సభ్యులు, అత్యంత ఆత్మీయుల సమక్షంలో సాయి దుర్గా తేజ్ ఎంగేజ్ మెంట్ వేడుక చాలా సింపుల్ గా జరగబోతున్నట్లు తెలుస్తోంది.

ఇక పెళ్లికి సంబంధించి ఆల్రెడీ ముహూర్తం కూడా ఫిక్స్ చేసినట్లు టాక్. ఈ వేడుకను మెగా ఫ్యామిలీ మెంబర్స్ అందరూ కలిసి ఒక ప్రైవేట్ ఈవెంట్ గా నిర్వహించబోతున్నారట. డిసెంబర్ 10న హైదరాబాద్ వేదికగా ఈ వివాహ వేడుక అత్యంత వైభవంగా జరగనుందని సమాచారం. తేజ్ పెళ్లి వార్త బయటకు రావడంతో మెగా అభిమానుల్లో తీవ్ర ఆసక్తి నెలకొంది. తమ అభిమాన హీరో పెళ్లి చేసుకోబోయే అమ్మాయి ఎవరు, ఆమె వివరాలు ఏంటనే దానిపై వెతుకులాట మొదలు పెట్టారు. ఆమె ఎవరో తెలుసుకునేందుకు ఫ్యాన్స్ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరికొందరు మాత్రం తేజ్ ఊహించని ట్విస్ట్ ఇచ్చాడని అంటున్నారు.

సింధు, లక్ష్యకు టైటిళ్లు

- హైలో ఓపెన్ బ్యాడ్మింటన్
- సార్ బ్రూకెన్

భారత స్టార్ షట్లర్లు పీవీ సింధు, లక్ష్యసేన్ హైలో ఓపెన్ సూపర్ 500 బ్యాడ్మింటన్ టోర్నీలో విజేతలుగా నిలిచారు. ఆదివారం జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో సింధు 21-12, 21-14తో ప్రపంచ 25వ ర్యాంకు క్రీడాకారిణి లీనె కైర్స్ ఫెల్ట్ (డెన్మార్క్)పై విజయం సాధించింది. ఇటీవల వరుస వైఫల్యాలు చవిచూస్తున్న సింధు.. హైలో ఓపెన్ లో మాత్రం నిలకడగా ఆడి టైటిల్ గెలిచింది. 39 నిమిషాల్లో ముగిసిన ఫైనల్లో ఆమె పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. సింధు ఓ క్రాస్కోర్ట్ విన్నర్ తో పోరును ఆరంభించింది. 3-3తో స్కోరు సమమయ్యాక ఆమె పుంజుకుంది. చక్కని నెట్ ప్లేతో 8-5తో ఆధిక్యంలోకి వెళ్లింది. విరామానికి 11-8తో నిలిచింది. ఆధిపత్యాన్ని కొనసాగించిన సింధు.. ఓ బ్యాక్ హ్యాండ్ విన్నర్తో 17-12 ఆధిక్యంలోకి వెళ్లింది. ప్రత్యర్థికి పుంజుకునే అవకాశమివ్వకుండా అలవోకగా తొలి గేమ్ ను గెలుచుకుంది.

అదే జోరుతో సింధు.. రెండో గేమ్లో 10-6తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఆ తర్వాత 17-11తో నిలిచింది. లీనె నెట్ ప్లేలో ఇబ్బందిపడింది. ఓ ఎటాకింగ్ రిటర్న్తో ఆరు ఛాంపియన్ షిప్ పాయింట్లపై నిలిచిన సింధు.. లీనె తప్పుతో మ్యాచ్ను ముగించింది. 31 ఏళ్ల సింధుకు ఈ సీజన్లో ఇది రెండో టైటిల్. జులైలో



ఆమె జపాన్ ఓపెన్ గెలిచింది. మరోవైపు లక్ష్యసేన్ పురుషుల సింగిల్స్ టైటిల్ గెలుచుకున్నాడు. ఫైనల్లో అతడు 21-17, 21-10తో జోనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)పై విజయం సాధించాడు. హోరాహోరీగా సాగిన తొలి గేమ్ను కష్టపడి గెలుచుకున్న లక్ష్య.. రెండో గేమ్ లో విజృంభించి మ్యాచ్ ను ఏకపక్షం చేశాడు. ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక ఆల్ఇంగ్లాండ్ టైటిల్ను త్రుటిలో చేజార్చుకున్న లక్ష్య.. హైలోలో పట్టువదలకుండా టైటిల్ గెలుచుకున్నాడు.

శ్రీకృష్ణుడిగా రామ్ చరణ్?

తెలుగు చిత్రసీమలో మరో భారీ సంచలనానికి తెరలేవబోతోందా? 'రంగస్థలం' లాంటి ఆల్ టైమ్ ఇండస్ట్రీ హిట్ను అందించిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, లెక్కల మాస్టారు సుకుమార్ కాంబినేషన్ మళ్లీ కలవడంతో టాలీవుడ్లో సరికొత్త ఊహాగానాలు ఊపందుకున్నాయి. అయితే, ఈ ప్రాజెక్ట్కు సంబంధించి సుకుమార్ పాటిస్తున్న విపరీతమైన సస్పెన్స్ ఇప్పుడు ఇండస్ట్రీ వర్గాల్లో హాట్ టాపిక్గా మారింది. సాధారణంగా ప్రతి సినిమాకు సంబంధించి ఏదో ఒక హింట్ వదులుతుంటారు. కానీ, ఈ సినిమా విషయంలో సుకుమార్ పూర్తి సస్పెన్స్ పాటిస్తున్నారు. సినిమాలో రామ్ చరణ్ పక్కన నటించే కథానాయిక ఎవరు? ఇతర కీలక పాత్రల్లో ఎవరు కనిపించనున్నారు? అనే



అంశాలపై ఎలాంటి ఆధారాలూ బయటకు రాకుండా 'నో క్లూ' అన్నట్టుగా మ్యాటర్ దాచేస్తున్నారు.

శ్రీకృష్ణుడి అవతారంలో చరణ్?

ఒకవైపు సుకుమార్ గుట్టు కాపాడుతుంటే.. మరోవైపు ఫిల్మ్ నగర్లో మాత్రం క్రేజీ గుసగుసలు షికారు చేస్తున్నాయి. ఈ సినిమా ఏకంగా రెండు భాగాలుగా రాబోతోందని బలంగా వినిపిస్తోంది. అంతేకాదు, వారణాసి సినిమాను మించిన రేంజ్లో ఈ కథ సాగుతుందని, రామ్ చరణ్ను దర్శకుడు సుకుమార్ సరికొత్తగా 'శ్రీకృష్ణుడి' అవతారంలో/షేడ్స్ ఆవిష్కరించబోతున్నారనే ప్రచారం సినీ వర్గాల్లో హల్చల్ చేస్తోంది. 'రంగస్థలం'తో రికార్డులను తిరగరాసిన ఈ డ్రీమ్ కాంబో, ఈసారి ఎలాంటి విశ్వరూపం చూపించబోతోందో అని మెగా అభిమానులతో పాటు సగటు సినిమా ప్రేమికులు కూడా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

మళ్లీ వివాదం..

కెరీర్ ను నాశనం చేశారంటూ కౌర్ సంచలన పోస్ట్..



నటి పూనమ్ కౌర్ చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నప్పటికీ, నిత్యం ఏదో ఒక వివాదంతో వార్తల్లో నిలుస్తూనే ఉన్నారు. సోషల్ మీడియాలో ఆమె పెట్టే సంచలన పోస్టులు తీవ్ర దుమారం రేపుతుంటాయి. ముఖ్యంగా స్టార్ డైరెక్టర్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్కు, పూనమ్ కౌర్ కు మధ్య గత కొద్దికాలంగా పరోక్ష యుద్ధం నడుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె పెట్టిన ఒక పోస్ట్ నెట్టింట తీవ్ర చర్చనీయాంశంగా మారింది. త్రివిక్రమ్ పేరును నేరుగా ప్రస్తావించకుండా ఆయనను ఫేక్ గురూజీ అని సంబోధిస్తూ పూనమ్ కౌర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తన కెరీర్ ను ఆయనే ముగించారని, ఆయన చేసిన దుర్వినియోగాన్ని, ప్రవర్తనను తను ప్రశ్నించాననే కారణంతోనే ఇలా చేశారా అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇప్పుడు దేవుడు ఆయనకు ఏం చేశాడో చూడాలంటూ, ఇప్పటికైనా కనీసం కొంతైనా సిగ్గుపడాలని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్టేజీలు ఎక్కి వేదికలపై నీతులు చెప్పవచ్చు కానీ, తను మాత్రం నిజ జీవితంలో వాటిని ఆచరిస్తానని ఘాటుగా రాసుకొచ్చారు. ఈ వ్యాఖ్యలు నేరుగా త్రివిక్రమ్ను ఉద్దేశించే పెట్టారంటూ సోషల్ మీడియాలోనూ పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. ఇక ఈ పోస్ట్పై సోషల్ మీడియా వేదికగా నెటిజన్ల నుంచి భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొంతమంది నెటిజన్లు పూనమ్ ధైర్యాన్ని మెచ్చుకుంటూ ఆమెకు మద్దతుగా నిలుస్తుంటే, మరికొందరు మాత్రం ఆమె తీరును తీవ్రంగా విమర్శిస్తున్నారు.

విమర్శలపై రెహమాన్ కౌంటర్

నితీష్ తివారి దర్శకత్వంలో అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న 'రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' సినిమా సంగీతంపై వస్తున్న విమర్శలపై ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఎట్టకేలకు స్పందించారు. ఇటీవల విడుదలైన 'మంగళ్ రంగ్' పాటలో ఖవ్వాలి పోలికలు ఉన్నాయని, అలాగే రావణ తాండవం సాంగ్ లో ఎలక్ట్రానిక్ మ్యూజిక్ ప్రభావం ఎక్కువైందంటూ సోషల్ మీడియాలో వస్తున్న కామెంట్స్ కు ఆయన కౌంటర్ ఇచ్చారు. ప్రముఖ దిగ్గజం స్టీవ్ జాబ్స్ చెప్పిన 'ప్రతి ఒక్కరినీ మెప్పించాలనుకుంటే ఐస్ క్రీమ్ లు అమ్ముకోవాలి' అనే వ్యాఖ్యను రెహమాన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. పాటల మేకింగ్ ప్రాసెస్ గురించి వివరిస్తూ.. తను చేసే ప్రతీ స్వరానికి మొదటి విమర్శకుడిని తనేనని రెహమాన్ తెలిపారు. ఒక ఈగల్ ఐ వ్యూతో సమయం ఇచ్చి పాటను అర్థం చేసుకోవాలని కోరారు. కొన్ని స్వరాలు ఊరగాయ లాంటివని.. కాలం గడిచేకొద్దీ వాటి రుచి, అద్భుతమైన అనుభూతి బయటపడతాయని అన్నారు.



ప్రజలు ఒక్క వైపు మాత్రమే చూసి జడ్జ్ చేస్తారు, కానీ కొన్నింటికి సమయం ఇస్తే ఆ తర్వాత అసలు అర్థం తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఇక హాలీవుడ్ లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ హ్యాన్స్ జిమ్మర్ తో కలసి వర్క్ చేయడంపై స్పందిస్తూ.. ఆయన పేరు ఈ ప్రాజెక్ట్ తో జోడించబడటం వల్ల అంతర్జాతీయ స్థాయిలో సరికొత్త ఆడియన్స్ క్యూరియాసిటీ పెరుగుతుందని చెప్పారు. ఈ సినిమా కోసం పని చేయడం దాదాపు 10 సినిమాలకు పనిచేసినంత శ్రమతో కూడుకున్నదని, ఐదు భాషలతో పాటు హాలీవుడ్, ఇండియన్ వెర్షన్లలో రాబోతున్న ఈ విజువల్ వండర్ స్థాయి చాలా పెద్దదని పేర్కొన్నారు. రణ్బీర్ కపూర్, సాయి పల్లవి, యష్, సన్నీ డియోల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ను నమిత్ మల్హోత్రా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. దీపావళి కానుకగా నవంబర్ 6న థియేటర్స్ లోకి రాబోతుంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.